www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
18- 3 - 2025
సంపుటి : 21 సంచిక : 181

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పేజీలు : 12 + 8
వెల: రూ. 7/-

## సీఐడీ కస్టడీకి పోసాని

### అనుమతించిన కోర్టు



**గుంటూరు, (నినాదం):** వైకాపా నేత, సినీ నటుడు పోసాని కృష్ణమురళికి కోర్టు ఒక రోజు కస్టడీకి అనుమతించింది. కోర్టు ఉత్తర్వుల మేరకు పోసానిని మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీఐడీ కస్టడీకి తీసుకొని ప్రశ్నించనుంది. మీడియా సమావేశంలో అసభ్య పదజాలంతో దూషించినందుకు పోసానిపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. సీఐడీ నమోదు చేసిన ఈ కేసులో ప్రస్తుతం పోసాని గుంటూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు మంగళవారం పోసాని బెయిల్ పిటిషన్‌పై గుంటూరు కోర్టులో విచారణ జరగనుంది.

## కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం



డిఎంఅండ్‌హెచ్‌ఓకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదు

**ఇలియారాణిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

విశ్వనాథ్ రెడ్డికి పోలీసులు, అధికారులు కౌన్సిలింగ్

02

ఆమె స్మగ్లింగ్ వ్యవహారంలో


## మంత్రుల ప్రమేయం

### రన్యారావుపై బీజేపీ వివాదాస్పద వ్యాఖ్యలు

అన్ని విషయాలన్నీ శాసనసభసమావేశాల్లో బహిర్గతం చేస్తాను.

తనిఖీల్లో రూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు

బీజాపూర్ సిటీ ఎమ్మెల్యే బసంగౌడ పాటిల్ యత్నాల్



02

### నెలకే విడివిడిగా..

కోర్టులో నటి రన్యారావు భర్త వెల్లడి

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్..

### సెలబ్రిటీలపై కేసులు నమోదు



**అమరావతి, (నినాదం):** బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తోన్న పలువురు సోషల్‌మీడియా, టీవీ నటులపై కేసులు నమోదయ్యాయి. ఇమ్రాన్ ఖాన్, హర్ష సాయి, టెస్టీ తేజ, కిరణ్ గౌడ్, విష్ణుప్రియ, యాంకర్ శ్యామల, రీతూ చౌదరి, బండారు షేషయాని సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్, సందీప్ తదితరులపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. వారిపై 318(4) BNS, 3, 3(ఏ), 4 TSGA, 66D ITA Act-2008 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

02

అసెంబ్లీలో సెల్‌ఫోన్

## మాట్లాడరాదు

### సభ్యులకు డిప్యూటి స్పీకర్ రఘురామ సూచన

పిహెచ్‌సిలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్

2వ పేజిలో..



# రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టాం


### ఏపీ సీఎం చంద్రబాబు

### 2047నాటికి దేశం 30ట్రిలియన్ డాలర్ల జీడీపీకి చేరాలి

### 2047కల్లా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్

### చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్.. ఏపీ కేబినెట్ ఆమోదం

**2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీకి చేరాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. శాసనసభలో స్వర్ణాంధ్ర విజన్ -2047 డాక్యుమెంట్‌పై లఘు చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్ అమలుపరిచే బాధ్యత ఎమ్మెల్యేలదే. దాని అమలుకు ఎమ్మెల్యేలకు పూర్తిగా సహకరిస్తాం. 2047 కల్లా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. అప్పటికల్లా 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థకు ఏపీ చేరాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధిరేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నాం. వికసిత్ భారత్-2047ను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు.** -అమరావతి, (నినాదం)



ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగాం. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించు కోవాలి. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌కు విజన్ 2020 తీసుకొ చ్చాం. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగింది. పేదరిక నిర్మూలన వంటి పది సూత్రా లను లక్ష్యంగా పెట్టుకున్నాం. రంగాల వారీగా ఎప్పటికప్పుడు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. జిల్లాల వారీగా ఆర్థిక పరిస్థి తులను అధ్యయనం చేస్తాం. మారిన ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు చేస్తున్నాం. రాళ్లసీమ ఎడారిగా మారిపోతుందని అనుకున్నారు. రాయలసీ మను రతనాల సీమగా మార్చడం ఖాయం" అని చంద్రబాబు అన్నారు.

### చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్..



రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ జరిగింది.

### ఓటమికి నేనే కారణం!..

ఏపీ అసెంబ్లీలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో తనను ఎవరూ ఓడించలేదని.. తాను తీసు కున్న వివిధ నిర్ణయాల వల్ల ఓటమికి తానే కారణమన్నారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నా.. సంపద సృష్టే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. ప్రజలు సైతం రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు.

### వీలైనన్ని భాషలు నేర్చుకోవడం మంచిది

ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ విషయంపై అనవసర రాజకీయాలు మంచిది కాదని అసెంబ్లీ వేదికగా ఆయన హితవు పలికారు. ఆంగ్లం వస్తేనే రాణి స్తామనే భావన సరికాదన్నారు. మాతృభాషలో చదువుకున్నవారే ప్రపంచంలో రాణించారని చెప్పారు. హిందీ జాతీయ భాష, ఆంగ్లం అంతర్జాతీమ భాష అని సీఎం ఉద్ఘాటించారు.

- సీఎం

ఇరు దేశాల సంబంధాలపై

## చైనా ప్రశంసలు

### ప్రధాని మోడీ వ్యాఖ్యలు సంతోషకరం..



**చైనా :** భారత్ చైనా సంబంధాలపై ప్రధాని మోడీ చేసిన సానుకూల వ్యాఖ్యలను చైనా ప్రశంసించింది. ఇరు దేశాల మధ్య సహకారం పరస్పర విజయానికి దోహదపడుతుందని పేర్కొంది. 'భారత్-చైనా సంబంధాలపై మోడీ చేసిన ప్రకటనను చైనా గమనించింది. దీనిని చైనా అభినందిస్తోంది' అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. సోమవారం ఆమె బీజింగ్‌లో మీడియాతో మాట్లాడారు. గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్ నగరంలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మధ్య విజయవంతమైన సమావేశం జరిగిందని, ఇది ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, అభివృద్ధికి వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందించిందన్నారు. రెండు దేశాలు ఉమ్మడి ఒప్పందాలకు కట్టుబడి పని చేస్తున్నాయని, తద్వారా సానుకూల ఫలితాలు వస్తున్నాయని వివరించారు. రెండు దేశాల మధ్య 2,000 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన స్నేహపూర్వక సంబంధాలున్నాయని నొక్కి చెప్పారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వేలైన్ ఆమోదం

### దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దక్కింది

### రైల్వే బడ్జెట్ చర్చలు ఎంపి కేశినేని చిన్ని



**న్యూఢిల్లీ, (నినాదం):** ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2019-20లో రూ.68,000 కోట్ల నుంచి 2025-26 నాటికి రూ.2 లక్షల కోట్లకు పెరిగిందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. సోమవారం లోక్‌సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

2వ పేజిలో..

సహకార బ్యాంకుల్లో

## భారీ అవినీతి

### హౌస్ కమిటీ వేయాలని పలువురు సభ్యుల డిమాండ్

### విచారణలో నిగ్గు తేలుస్తామన్న మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, (నినాదం):** సహకార బ్యాంకుల్లో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు సభకు హామీ ఇచ్చారు. ఇక్కడి బ్యాంకుల్లో కుంభకోణాలపై విచారణ జరుగుతోందని అన్నారు. 2019నుంచి 24వరకు డీసీసీబీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. హౌజ్ కమిటీ వేయాలని పలు వురు సభ్యులు మంత్రిని డిమాండ్ చేశారు. అయితే విచారణ పారదర్శకంగా సాగుతోందన్నారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీ లను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని. స్టేవెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెల ల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రోసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎంక్వైరీ వేస్తున్నామని తెలి పారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగ లేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని

2వ పేజిలో..



**వాషింగ్టన్, (నినాదం):** డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు.

2వ పేజిలో..

## గ్రీన్‌కార్డ్ హోల్డర్లకు వేధింపులు

### ఎయిర్‌పోర్టుల్లో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

కోర్టుకెళ్లే హక్కు గ్రీన్‌కార్డు హోల్డర్స్‌కి ఉంది: ఎంబసీ

### తెలంగాణ ప్రజాప్రతినిధుల

## సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం..

### తితిదే అనుమతి

### సీఎం చంద్రబాబు ఆదేశం మేరకు నిర్ణయం

2వ పేజిలో..



## ఉపాధి హామీలో రూ.250కోట్ల మేర అవినీతి

### 74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం

### పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు

### జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు

### ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్

**జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు.**

- అమరావతి, (నినాదం)



04

జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు.

అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్‌లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంత మందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్నిఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము.

# సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి



విషయాలను ఇంక్వయిర్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైరీ రిపోర్టు వచ్చిందని.. దాని ఆధారంగా మరో విచారణ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్లను 6,7 ని నాబార్డు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ టైంబౌండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అవసరం అయితే ముఖ్యమంత్రితో మాట్లాడి మరిన్ని చర్యలు తీసు కుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజి టలైజ్ చేయాలని నిర్ణయించామ న్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచే శారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్బీకేడీగా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళు ఒత్తిడి, పర్య వేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీ సీబీ స్థాయిలో త్రీమ్యాన్ కమిటీ- నియమించు కొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకు న్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించినవారిని సెంట్రల్ బ్యాంకులో ఉద్యోగాలు వేసి రివెన్యూ అధికారులతో కుమ్మక్కై బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్లగొట్టారు. వందల కోట్లు- దోచేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాల పేరు మీద 3 మ్యాన్ కమిటీ- మేనేజ్మెం ట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు- బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు- ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నార న్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు- బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల మీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీలపై ఒత్తిడి చేసి స్వకాలాలలో కడుతున్నారని మండిపడ్డారు. లేఅవుట్ సైట్లలో, ట్యాంకు పోరంబోకులపైనే గోడౌన్లు కడుతున్నార న్నారు. జబలా పీఏసీఎస్ సొసైటీ- నుంచి తీసు కొని గోడౌన్లను ఎక్కడ బడితే అక్కడ కట్టారన్నారు. సొసైటీ స్థలం కాని దానిలో ఎలా గోడౌన్ కడతా రని ప్రశ్నించారు. గతంలో స్కూళ్ళ స్థలాల్లో సచివా లయాలు ఎలా కడతారని కూల్చమని హైకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఆప్కాబ్ ఎండీలు, డీసీసీబీ ఛైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్రీ మ్యాన్ కమిటీ- వస్తే అడ్డగోలుగా దోచుకోమని చెప్పడం లేదు అనే విషయం గుర్తించాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రిపోర్టు ప్రకారం అమూల్ కోసం జగనన్న పాలవెల్లువ పేరు మీద రూ.11కోట్లు బుణాలు, జగనన్న తోడుకు రూ.20 కోట్లు, ఫిష్ ఆంధ్రాకు ,వ్యవ సాయ పర్మిట్‌లకు ఎలా బుణాలు ఇచ్చారని న్నారు. ప్రభుత్వం మారాక రెండు నెలల వరకూ ఎంక్వైరీ వేయలేదన్నారు. రైతులు సొమ్మును దోచుకొని దిగజారే పరిస్థితికి గత ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టుకోవాలి

**అమరావతి, (నినాదం):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశువైద్య శిబిరాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుం డడంను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు గమనించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్లను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకో వాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగిశ్న జోగేశ్వరరావు అన్నారు.. మన బలహీనత జామర్లపై పెట్టిదని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్వాహణపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునీ కరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్న సభ్యులు తెలిపారు. వ్యవసాయంలో ఎలాంటి ఆధునిక చర్యలు తీసుకుంటారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.

## అనకాపల్లిలో క్వారీ లారీ బీభత్సం

**పలు రైళ్ల రాకపోకలు తీవ్ర అంతరాయం**

**అనకాపల్లి, (నినాదం):** ఆదివారం రాత్రి అనకాపల్లిలో క్వారీ లారీ సృష్టించిన బీభత్సం పలు రైళ్ల రాకపోకలను తీవ్ర ప్రభావితం చేసింది. విజయరామరాజు పేట అం డర్ పాస్ దగ్గర లారీ అదుపు తప్పి ఐరన్ గడ్డర్‌ను ఢీ కొట్టింది. ప్రమాద ధాటికి రైల్వే ట్రాక్ అలైన్మెంట్ మారిపోయింది. దీంతో అదే సమయంలో బ్రిడ్జి దాటుతున్న గూడ్స్ రైలును చాకచక్యంగా లోకో పైలెట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాక్ దెబ్బతినడం, గూడ్స్ రైలు నిలిపివేయడంతో విశాఖ-విజయవాడ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి విశా ఖకు వెళ్లాల్సిన ప్యాసింజర్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిపివేశారు. మరమ్మతులు పూర్తయి క్లియరెన్స్ వస్తే తప్ప ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో రైళ్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊహించని ఘటన రైల్వే వర్గాలను టెన్షన్ పెట్టాయి. హుటాహుటిన మరమ్మత్తు పనులు ప్రారంభం చేశారు. ఇటీవల కాలంలో అనకాపల్లి చుట్టూ పక్కల నుంచి పెద్ద ఎత్తున మైనింగ్ జరుగుతోంది. వివిధ ప్రాజెక్టుల కోసం వందల సంఖ్యలో క్వారీ లారీలు పని చేస్తున్నాయి. తరచూ వీటి వల్ల ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

## కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు

**అత్యాచార బాధితుల తల్లిదండ్రులకు సుప్రీంకోర్టు అనుమతి**

**న్యూఢిల్లీ, (నినాదం):** కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీబీఐని ఆదేశించాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. దీనిపై దర్యాప్తు చేయించాలని కోల్‌కతా హైకో ర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్లకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సీజేఐ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ధర్మా సనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ దశలో తిరిగి దర్యాప్తు జరపా ల్సిందిగా సీబీఐని ఆదేశించలేమని పేర్కొంది. బాధితురాలి కుటుంబ సభ్యుల తరఫున సీనియర్ అడ్వకేట్ కరుణ నుండి హాజరుకాగా, సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. మెడికో హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు జనవరి 20న సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే మరికొందరి పాత్రను నిర్ధారించేందుకు సీబీఐ మరింత లోతైన దర్యాప్తు జరపాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈమేరకు సీబీఐను ఆదేశించాల్సిందిగా వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సీబీఐ తరఫు న్యాయవాది వాదన విన్న అనంతరం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించడం సముచితమని సుప్రీం ధర్మాసనం భావించింది. కాగా, హత్యాచార బాధితురాలి న్యాయం జరగాలని కోరుతూ ఈనెల మొదట్లో రెండు ర్యాలీలు కోల్‌కతాలో జరిగాయి. హత్యాచార ఘటన జరిగిన ఏడు నెలలైన సందర్భంగా ఈ ఘటనను ఖండిస్తూ పౌర సమాజాలు ర్యాలీలు చేపట్టారు. మార్చి 1న విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు వాహనం ఢీకొనడంతో జాదవ్‌పూర్ క్యాంపస్ స్టూడెంట్ గాయప డిన ఘటనపై కూడా వీరు నిరసన తెలిపారు. ఆర్జీ కర్ మెడికో హత్యాచార ఘటనలో నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంజీవ్ రాయ్‌కు జీవితాంతం జైలులోనే ఉండాలని సీల్దా కోర్టు శిక్ష విధించగా, ఈ నేరంలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మరో ముగ్గురి ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్టు చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఈ కేసుపై కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆ తర్వాత కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు.

## పోలవరం ఎత్తును తగ్గించింది జగన్ ప్రభుత్వమే: మంత్రి నిమ్మల

**అమరావతి, (నినాదం):** పోలవరం కోసం 2014 నుంచి ఇప్పటివరకు రూ.19,396 కోట్లు ఖర్చు చేసినట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. "పోలవరం కోసం కేంద్రం రూ.17,860 కోట్లు చెల్లించింది. ప్రాజెక్టు వల్ల 96,660 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయి. నిర్వాసితులకు తొలి దశలో రూ.1,203 కోట్లు అందించాం. ఇంకా 18,266 కుటుంబాలకు రూ.1340 కోట్లు చెల్లించాలి. ఇప్పటివరకు 12,797 నిర్వాసితుల కుటుం



బాలను తరలించాం. ఇంకా 27,263 కుటుంబాలను తరలించాలి. 75 నిర్వాసితుల కాలనీల్లో 49 నిర్మాణంలో ఉన్నాయి. ఆగస్టు లోపు భూసేకరణ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తొలిదశ ఆర్అండ్ఆర్‌ను 2026 జూన్ లోపుపూర్తి చేస్తాం. పోలవరం ఎత్తును జగన్ హయాంలోనే రెండుగా విభజించారు. పోలవరానికి 41.15మీటర్లఎత్తు ప్రతిపాదన పెట్టింది వైకాపా ప్రభుత్వమే. పోలవరం ఎత్తు ఎందుకు తగ్గించారో జగన్‌నే అడగాలి. నిర్వాసితుల కాలనీల్లో ఒక్క ఇంటికీ ఆయన హయాంలో పునాది వేయలేదు" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

## తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఉద్రిక్తత.. హిందువుల అరెస్ట్



**తిరుమల, (నినాదం):** తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఉద్రిక్తత చోటు చేసుకుంది. అలిపిరిలో నిర్మాణం అవుతోన్న ముంతాజ్ హోటల్‌ను వ్యతిరేకిస్తూ హిందూ సంఘాలనేతలు, సాధువులు అఖిలాండం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. దీంతో నిరసనకారుల ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. పలువురు సాధువులు, హిందూ సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసులతీరును వ్యతిరేకించారు. అయితే నిరసనకారులను పోలీసులు లాక్కెళ్లి వ్యాన్లలో వేశారు. ఈఘటనలో పలువురు సాధువులు గాయాలయ్యాయి. తమ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారని మండిపడ్డారు. మరోవైపు తిరుమల లోధర్నాచేయడంతో సాధువులు, హిందూ సంఘాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ ఆమోదం

**అమరావతి, (నినాదం):** ఈ రైల్వే బడ్జెట్ దేశా రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని అన్నారు. విజయవాడ సమీపంలోని పరిటాలలో మల్టీ-మోడల్ కమర్షియల్ కార్గో -టెర్మినల్ ఏర్పాటు- చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. అమరావతి రాజధానిని ప్రధాన నగరాలు, ఓడరేవులతో అనుసంధానిచడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అమరావతి రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

కోచ్ ఉత్పత్తి లక్ష్యం 2023-24 నుంచి 2024-25 వరకు 11శాతం పెరిగిందని, దేశీయ తయారీలో పురోగతిని పరిగణనలోకి తీసుకుంటూ కోచ్‌లను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం అన్వేషించాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికిఎంపీ కేశినేని శివనాథ్ తీసుకెళ్లారు. విజయవాడ గుణదల-బెజవాడ క్రాసింగ్ వద్ద ఆర్ఓబీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ సర్వే పూర్తి కాగా, ఈ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ఎంపీ శివనాథ్ ప్రస్తావించారు.

అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్ఓబీ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఎంపీ శివనాథ్ కోరారు. కేంద్రప్రభుత్వం రైల్వే వేగవంతమైన, మెరుగైన సమర్థత, స్థిరత్వాన్ని నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమని అన్నారు. రైల్వే రూట్లలో 97శాతం విద్యుద్దీకరణలో సుస్థిరత పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరణ కోసం 1,337 స్టేషన్లనుఎంపిక చేసినట్లు- తెలిపారు. 136 వందే భారత్ రైళ్ల ఏర్పాటు-తో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన అనుసంధానం గణనీయంగా మెరుగుపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## నటి రన్యారావుపై బీజేపీ వివాదాస్పద వ్యాఖ్యలు

**ఆమె స్మగ్లింగ్ వ్యవహారంలో మంత్రుల ప్రమేయం ఉంది**

**న్యూఢిల్లీ, (నినాదం):** బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యారావుపై బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె ప్రైవేట్ భాగాల్లో బంగారం దాచి స్మగ్లింగ్ చేసిందంటూ హాట్ కామెంట్స్ చేశారు. అంతేకాకుండా బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో రాష్ట్ర మంత్రుల ప్రమేయం కూడా ఉందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బీజాపూర్ సిటీ ఎమ్మెల్యే బసంగౌడ పాటిల్ యత్నాల్ మాట్లాడుతూ.. 'ఆమె (రన్యారావు) తన శరీరమంతా బంగారంతో కప్పేసింది. తన ప్రైవేట్ భాగాల్లో బంగారం దాచి స్మగ్లింగ్ చేసింది. ఈ కేసులో రాష్ట్రానికి చెందిన కొందరు మంత్రుల ప్రమేయం ఉంది. అందుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించాను. రన్యారావుకు ఎయిర్‌పోర్ట్‌లో ఎవరు సహకరించారు, బంగారం ఎలా తీసుకొచ్చారు వంటి విషయాలన్నీ శాసనసభ సమావేశాల్లో బహిర్గతం చేస్తాను. ఈ వ్యవహారంతో ప్రమేయం ఉన్న మంత్రుల బండారం కూడా బయటపెడతాను' అంటూ హాట్ కామెంట్స్ చేశారు. రన్యా రావు దుబాయ్ నుంచి రూ.14 కోట్లకు పైగా విలువైన బంగారం స్మగ్లింగ్ చేస్తూ బెంగళూరు విమానాశ్రయంలో పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెను అరెస్ట్ చేసిన అనంతరం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఎస్) అధికారులు లావెల్లె రోడ్‌లోని ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించగారూ.2.06 కోట్ల విలువైన బంగారు నగలు, రూ.2.67 కోట్ల నగదు పట్టుబడ్డాయి. దీంతో పట్టుబడిన మొత్తం నగదు, బంగారం విలువ 17.29 కోట్లుగా అధికారులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆమె బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఉన్నారు. అయితే, తాను ఏతప్పూ చేయలేదని.. తప్పుడు కేసులో ఇరికించారంటూ పేర్కొన్నారు. తనను విమానంలోనే అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వివరణ ఇవ్వడానికి కూడా అధికారులు అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.

## వల్లభనేని బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**గన్నవరం, (నినాదం):** గన్నవరం టీడీపీ ఆఫీసు పై దాడి కేసుకు సంబంధించిన కిడ్నాప్ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ(ని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్య వర్ధన్ అనే దళిత యువకుడిని కిడ్నాప్ చేసినట్లు వంశీ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో వల్లభనేని వంశీ ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ తరుణంలో



మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై ఇవాళ(సోమవారం) విచారణ జరిగింది. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానంలో వంశీ బెయిల్ పిటిషన్ పై నేడు విచారణ చేపట్టగా.. బెయిల్ పిటిషన్‌పై విచారణ మరో సారి వాయిదా వేశారు. ఈనెల 20న తుది విచారణ చేపడతామని SC,ST కేసుల కోర్టు తెలిపింది. దర్యాప్తు దశలో బెయిల్ మంజూరు చేయవద్దని పీపీ కోరారు. కేసులో కీలక ఆధారాలున్నాయని ప్రభుత్వ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

## చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్..

ఉపాధ్యాయుల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు ఆమోదముద్ర వేశారు. రాజధాని అమరావతిలో భూకేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం లభించింది. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఈ అంశంపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ నివేదికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**మరిన్ని కేబినెట్ నిర్ణయాలు..**

- నంబూరులో వీవీఐటీయూకు ప్రైవేటు యూనివర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం
- అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం పచ్చజెండా
- వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు ఇకపై తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం.
- ముఖ్యమంత్రి కార్యాలయంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

## గిర్డర్‌ను లారీ ఢీకొట్టడంతో కుంగిన వంతెన..

**రైళ్ల రాకపోకలకు అంతరాయం**

**అనకాపల్లి, (నినాదం):** అనకాపల్లి జిల్లా విజయరామ రాజు పేటలో రైల్వే వంతెన కుంగింది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని లారీ వంతెన కింది నుంచి వెళ్తూ గిర్డర్‌ను ఢీకొట్టింది. దీంతో అండర్ బ్రిడ్జి వద్ద రైల్వేట్రాక్



దెబ్బతింది. ఈ ఘటనతో విశాఖ- విజయవాడ మార్గంలో పలు రైళ్ల రాకపోకలకు కాసేపు అంతరాయం ఏర్పడింది. కశింకోట వద్ద గోదావరి, విశాఖ ఎక్స్‌ప్రెస్‌లను నిలిపేశారు. ఎలమంచిలిలో మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపేశారు. కొంత సమయం తర్వాత మరో ట్రాక్ పైకి నుంచి రాకపోకలను పునరుద్ధరించారు. దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌కు సిబ్బంది మరమ్మతులు చేపట్టారు.

## గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపు

**వాషింగ్టన్, (నినాదం):** డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్ పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను ఎయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం. ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం. అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్‌ని నిర్బంధించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని..ఈఅంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్‌కార్డు హోల్డర్స్‌కి ఉందని..ఇండియన్ ఎంబసీఅధికారులుఅంటున్నారు. అమెరికా అధికారుల బెదిరింపులకు భయపడొద్దని.. గ్రీన్‌కార్డులు ఎయిర్‌పోర్టులో సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు.

## ప్రస్తుతం వాలంటీర్లు ఎవరు లేరు..

**అసెంబ్లీ సాక్షిగా కుండబద్దలు కొట్టిన మంత్రి**

**అమరావతి, (నినాదం):** ఏపీలోని వాలంటీర్లకు బిగ్ షాక్ తగిలింది. గ్రామ, వార్డు వాలంటీర్లపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అసెంబ్లీ వేదికగా క్లారిటీ ఇచ్చారు. ఈ సోమవారం వాలంటీర్ల తొలగింపు పై మండలిలో తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో మంత్రి డోలా మాట్లాడుతూ.. ప్రస్తుతం వాలంటీర్లు ఎవరూ పనిచేయట్లేదని స్పష్టం చేశారు. వారిని 2023 ఆగస్టు వరకే కొనసాగిస్తూ గత వైసీపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు.ఆగస్టు తర్వాత వాలంటీర్ల పదవి పొడిగింపునకు జగన్ ప్రభుత్వం జీవో ఇవ్వలేదని మంత్రి తేల్చి చెప్పారు.ఈతరుణంలో తమ ప్రభుత్వం వచ్చాక వాలంటీర్లు విధుల్లో ఉండి ఉంటే రెగ్యులరైజ్ చేసే వాళ్లమని వివరించారు. ఈ క్రమంలో ప్రెజెంట్ వాలంటీర్లు ఎవరు లేరని.. రెన్యువల్ చేయలేదని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మండలిలో కుండబద్దలు కొట్టేశారు. ఇదిలా ఉంటే.. భారీ ధర్నాకు వాలంటీర్లు సిద్ధమయ్యారు. CITU ఆధ్వర్యంలో వాలంటీర్లు పెద్ద ఎత్తున విజయవాడకు చేరుకున్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించి.. ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ వాలంటీర్లు డిమాండ్ చేశారు.

## పోసాని అరెస్ట్‌పై శివాజీ కీలక వ్యాఖ్యలు

**అమరావతి, (నినాదం):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రముఖ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళిని పోలీసులు అరెస్ట్ చేసిన



విషయం తెలిసిందే. ఇటీవల గుంటూరులో జడ్జి ఎదుట పోసానిని పోలీసులు పర్చగా.. జడ్జి ఎదుటే ఆయన కన్నీరు పెట్టారు. రెండు, మూడు రోజుల్లో తనకు బెయిల్ రాకపోతే ఇక ఆత్మహత్యే దిక్కంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఇదిలా ఉండగా.. తాజాగా.. పోసాని అరెస్ట్‌పై ప్రముఖ తెలుగు నటుడు శివాజీ స్పందించారు. తాజాగా ఆయన ఓ సినిమా ప్రమోషన్ కోసం ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల వ్యక్తిగత జీవితాల జోలికి ఎవరూ వెళ్లకూడదు. అవసరం అయితే.. ఎవరినైతే టార్గెట్ చేసి విమర్శించాలని ఆయా పార్టీల అధిష్టానాలు ఆదేశిస్తాయో.. ఆ ఆదేశాలకు అనుగుణంగా వ్యక్తినే విమర్శించాలి కానీ.. వారి కుటుంబసభ్యుల జోలికి వెళ్లకూడదు. నేనూ కొన్నాళ్లు రాజకీయాల్లో ఉన్నాను.. రాజకీయాల గురించి మాట్లాడాను.. కానీ ఏనాడూ, ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించలేదు. అది సరైన పద్ధతి కూడా కాదు అని అని శివాజీ అన్నారు. అంతేకాదు.. ఇక పోసానిని కూడా వేధించింది చాలు. ఆయన రియలైజ్ అవ్వడానికి ఒక అవకాశం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు పోసానికి మార్చి 26 వరకూ కోర్టు రిమాండ్ విధించింది.

## కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**కడప, (నినాదం):** కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్‌లో జాయింట్ కలెక్టర్ ఎదుటే ఓ యువకుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. చాపాడుకు చెందిన విశ్వనాథ్ రెడ్డి తన భార్య అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజును కలిశాడు. నాలుగైదు సార్లు కలిసిన ఆయన సరైన రీతిలో స్పందించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్ సెల్ కార్యక్రమంలో పాల్గొని ఈ సమస్యను జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ దృష్టికి తీసుకు వచ్చారు.

తన భార్య అనారోగ్యానికి గురి కావడంతో చికిత్స చేయించే విషయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని కలిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించారని జె.సి.కి తెలిపారు. తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతలో తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ ను ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు విశ్వనాథ్ రెడ్డి చేతిలోని పెట్రోల్ బాటిల్ ను తీసుకొని ఆత్మహత్యాయత్నాన్ని విరమింప చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆ తర్వాత విశ్వనాథ్ రెడ్డికి పోలీసులు, అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపి వేశారు.

విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 29న తన భార్యకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించామన్నారు. ఆ సమయంలో ఇలియారాణి ఆపరేషన్ చేసే సమయంలో పేగుకు రంధ్రం పడటం తో తీవ్ర అనారోగ్యానికి గురైంది. ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది కాపాడుకున్నామన్నారు. తన భార్యకు నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసిన ఇలియారాణి పై చర్యలు తీసుకోవాలని గత మూడు నెలలుగా డి.ఎం.అండ్.హెచ్.ఓ నాగరాజుకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోలేదన్నారు. దీంతో ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయామన్నారు. వైద్యాధికారి డాక్టర్ ను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యాధికారి, డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోక పోవడం వల్లే తాను ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డానన్నారు.

## తప్పు మీది కాదు.. అంతా ఈవీఎంలదే..


**కూటమిపై రోజా సంచలన విమర్శలు**



**అమరావతి, (నినాదం):** తప్పు మీది కాదు.. అంతా ఈవీఎం లదేనని, మీరు ముందే చెప్పారు కదా అని మాజీమంత్రి, వైఎస్ఆర్సీపీ నేత ఆర్కే రోజా అన్నారు. పాఠశాలల నిర్వహణపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆమె.. మెడికల్ కాలేజీలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను ఎత్తేస్తున్నారని, ఇప్పుడు బడుల వంతు వచ్చిందా అని అన్నారు. అలాగే అయినా.. "విద్య ప్రభుత్వ బాధ్యత కాదు" అని ముందే మీరు చెప్పారు లెండి అంటూ.. తప్పు మీది కాదు.. తప్పంతా ఈవీఎంలదేనని ఎద్దేవా చేశారు. ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా..?, గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా, ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండవచ్చా..? అని ప్రశ్నించారు. బాగుందయ్యా.. బాగుంది అని ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది! అని రోజా రాసుకొచ్చారు. కాగా ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ఆలోచనలో ఉన్నదని, రాష్ట్రంలోని 32, 596 ప్రైమరీ స్కూళ్లను మూసివేతకు రంగం సిద్ధం చేస్తోందని వార్తలు ఊపందుకున్నాయి. దీంతో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పాలన చేతకాక ఇలా స్కూళ్లకు మంగళం పాడే పని పెట్టుకున్నారని ఆరోపిస్తున్నారు.

## ఎన్ని భాషలైన నేర్చుకుంటాం..

**సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**



**అమరావతి, (నినాదం):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇటీవల భాష పై తీవ్ర చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యం లో సీఎం చంద్రబాబు అసెంబ్లీలో భాష పై మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశా రు. భాష అనేది కమ్యూనికేషన్ కోసమే అని, దాంతో విజ్ఞానం రాదని సీఎం చంద్రబాబు అన్నారు. మాతృభాషతోనే విజ్ఞానం వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. భాషపై లేనిపోని రాజకీయాలు చేయం అన్నారు. భాష అనేది ద్వేషించడానికి కాదని తెలిపారు. ఇక బతుకుదెరువుకు ఎన్ని భాషలైనా నేర్చుకుంటాం. కానీ మాతృభాషను మరిచిపోకూడదు అని సీఎం చంద్రబాబు తెలిపారు. మరోవైపు ధ్వంసమైన రాష్ట్రాన్ని ట్రాక్‌లో పెట్టామన్నారు. ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాయలసీమను రతనాలసీమ గా మార్చడం ఖాయమని సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా వివరించారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం..

**తితిదే అనుమతి**



**తిరుమల, (నినాదం):** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లు తిరుమల తిరుపతి దేవ స్థానం (తితిదే) వెల్లడించింది. ఈ మేరకు తితిదే ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటనలో పేర్కొంది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఆది, సోమవారం (సోమ, మంగళవారం దర్శనాలకు) మాత్రమే లేఖలు స్వీకరిస్తామని తెలిపింది. బుధవారం, గురువారం రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు (ఏ రోజుకు ఆ రోజే) లేఖలు అనుమతిస్తామని స్పష్టం చేసింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ మాత్రమే (ఆరుగురు భక్తులకు మించకుండా) స్వీకరిస్తామని వెల్లడించింది. ఈ విధానం మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు తితిదే వెల్లడించింది. ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఏపీ ప్రజాప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలు స్వీకరిస్తున్నారు. ఇకపై శనివారం (ఆదివారం దర్శనం కోసం) స్వీకరించనున్నట్లు తితిదే పేర్కొంది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలు, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో పెట్టుకొని, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని తిరుమల తిరుపతి దేవస్థానానికి సహకరించాలని కోరింది.

## నెలకే విడివిడిగా: కోర్టులో రన్యారావు భర్త

**న్యూఢిల్లీ, (నినాదం):** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ దొరికిపోయిన కన్నడ నటి రన్యా రావు కేసులో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. రన్యాతో తనకు గత నవంబరులో వివాహమైందని, అయితే డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టులో వెల్లడించారు. తాము అధికారికంగా విడిపోలేదని, అయితే కొన్ని కారణాల వల్ల వేరుగా జీవిస్తున్నామని చెప్పారు. స్మగ్లింగ్ కేసులో అరెస్టు నుంచి మినహాయించాలని కోరుతూ వేసిన పిటిషన్‌లో భాగంగా ఈ విషయాన్ని వెల్లడించారు. తదుపరి విచారణ వరకు హుక్కేరిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని గతవారం కర్ణాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. మార్చి 24వరకు అవి అమల్లో ఉండనున్నాయి. ఆ తర్వాతే హుక్కేరి ప్రస్తుతం చేసిన అభ్యర్థనకు వ్యతిరేకంగా తాము పిటిషన్ వేస్తామని డెరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్అధికారులు వెల్లడించారు. కర్ణాటక డీజీపీ ర్యాంకు అధికారి కె.రామచంద్రరావు.. రన్యకు సవతి తండ్రి. ఆయన గతంలో మీడియాతో మాట్లాడుతూ.. ఆమె కార్యకలాపాలతో ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. నాలుగు నెలల క్రితమే ఆమెకు వివాహం అయ్యిందని, అప్పటి నుంచి తమ ఇంటికి రాలేదన్నారు. భర్తతో పాటు ఆమె ఎటువంటి వ్యాపార లావాదేవీలు చేస్తున్నారనే విషయం తమకు తెలియదన్నారు. తాజా పరిణామంతో షాక్‌కు గురయ్యామని, చట్టం తన పని తాను చేసుకుపోతుం దన్నారు. ఈ క్రమంలోనే జతిన్ పేరు వెలుగులోకి వచ్చింది. నాలుగు నెలల కిందటే బెంగళూరులోని పంచతార హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య- జతిన్ వివాహం జరిగింది. వివాహం అనంతరం ల్యావెల్లీ రోడ్డులోని విలాసవంతమైన అపార్ట్‌మెంట్లో వీరు ఉంటున్నారు. ఆర్వీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైనింగ్ కోర్సును జతిన్ పూర్తి చేశారు. ఇంటీరియర్ డిజైనర్‌గా, నగరంలో ఒక రెస్టారెంటు యజమానిగా ఉన్న జతిన్ ముంబయి, ఢిల్లీలకు తన వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ కలిసి పలుమార్లు దుబాయ్ వెళ్లివచ్చారని విచారణలో వెల్లడైంది.

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**

MVOP. NO. 1835 OF 2024

Between:
P.Narsimulu . ...Petitioner

And
Enugula Venkat Ramana and Others. ....Respondents

To,
1.Ranadheer Reddy,S/o.M.Sammi Reddy,Occ:Driver of the Crime Vehicle ,R/o.Plot No.179, Adithya Nagar, Hafeezpet, Serilingam Pally,R.R.Dist. ..........R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 26-3-2025 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**

M/s.Krishna Kumar, Advocate,
Near Charmas,
Malakpet,Hyderabad.

## రైతులను కాపాడాలన్న చిత్తశుద్ధి.. ప్రభుత్వానికి లేదు

- 448 రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలే
- ఎండిన పంటలను పరిశీలించి బాధితులను ఓదార్చిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి (ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్):** వనపర్తి మండలంలోని పెద్దగూడెం తండాలో గిరిజన రైతు జూలానాయక్ వేసిన 3ఎకరాల వరిపంట కరెంట్ కోతలతో సరియైన నీళ్ళు లేక ఎండిపోయిన పంటను సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నిత్యం కేసీఆర్ ను నిందించడం తప్పా రైతులను, ప్రజలను ఆదుకోవాలన్న ధ్యాస, స్పృహ, చిత్తశుద్ధి లేదని అన్నారు. రైతులు సాగునీళ్ళు లేక, కరెంట్ కోతలతో, రైతు బంధు రాక హరిగోసా పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని చెప్పడం బూటకమని ఇందుకు నిదర్శనం జూలానాయక్ అని చెప్పారు. ఈ రాష్ట్రంలో 3ఎకరాలు లోపల భూమి ఉన్న రైతులకు కేసీఆర్ రైతు బంధు ఇస్తే 67లక్షల 30వేల ఎకరాలు రైతులు లబ్ది పొందారని అన్నారు. ఈ ప్రభుత్వ లెక్కల ప్రకారం 3ఎకరాలకు రైతు బంధు ఇచ్చామని అంటున్నారు.. వాళ్ళ లెక్కల ప్రకారమే 58లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తే మిగతా 9లక్షల 30వేల ఎకరాలకు వివిధ కారణాలతో రైతు బంధు ఎగ్గొట్టారని అన్నారు. జూలా నాయక్ కుమారుడు హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం సాగించారని, ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకంతో అతని బ్రతుకు రోడ్డుమీద పడిందని, భార్యతో కలసి వరి సాగు చేస్తే కరెంట్ కోతలతో ఎండిపోయిందని, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల దీనస్థితి ఈ విధంగానే ఉందని, ప్రభుత్వం ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి, కరెంట్ మంత్రి, వ్యవసాయ మంత్రి సమన్వయంతో పనిచేసే ఉంటే 448 మంది రైతుల ఆత్మహత్యలు జరిగేవా...లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయేవా...రైతు బంధు రాక రైతులు గోసపడేవారా అని ఆయన గుర్తు చేశారు. నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం, ధర్మా నాయక్, కృష్ణా నాయక్, చిట్యాల రాము, చంద్రశేఖర్, నారాయణ్ నాయక్, టీక్య నాయక్, రూప్లా నాయక్ తదితరులు ఉన్నారు.

**FORM NO.14 [See Regulation 33(2)]**

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/330/2024 — Union Bank of India Versus Priyankari Garments and Others — 17-02-2025

To
((CD 1) Priyankari Garments Rep By Its Proprietor Smt. G. Sandya Rani, # Shop No. 2, Plot No. 1486, Apurupa Tonship, Pragathi Nagar, Kukatpally, Hyderabad -500090.
(CD 2) G. Sandya Rani, Prop: M/S Priyankari Garments, W/o Rajesh Naik, # 101, H.No. 15-29/1000, HIG-248, 2nd Phase, Dhanalaxmi Centre, KPHB Colony, Hyderabad-72.
(CD 3) Yalamanchili Purnanada Prasad S/o Y.S.Apparao, Aged: 63, Occ: Business, H.No. 2-22-1/130/302, Bhagyanagar, Kukatpally, Hyderabad-72.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/423/2020 an amount of Rs. 1,11,83,293.99 ( Rupees One Crore Eleven Lakhs Eighty Three Thousands Two Hundred Ninety Three And Paise Ninety Nine Only ) along with pendentellite and future interest @ 11.70 % Simple Interest Yearly w.e.f. 11/03/2020 till realization and costs of Rs. 1,70,500/- ( Rupees One Lakh Seventy Thousands Five Hundred Only) has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 03/04/2025 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 17/02/2025.

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

## పొద్దుటూరులో నీటికాలువ కబ్జా..

- అసైన్డ్ భూముల తర్వాత నీటి వనరులపై దోపిడి
- అక్రమ కబ్జాదారులను అడ్డుకోండి.. పొద్దుటూరు చెరువుకు జీవం పోయండి
- నీటి వనరుల దోపిడీపై ప్రజల్లో ఆగ్రహం



**చేవెళ్ల, మార్చి 17(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి: పొద్దుటూరు గ్రామానికి ప్రధాన జీవనాధారం అయిన పెద్ద చెరువును నింపే కీలకమైన బూరుగోదుస నీటి కాలువ ఇప్పుడు అక్రమ కబ్జాదారుల వలలో చిక్కుకుంది. వర్షపు నీరు ఈ కాలువ ద్వారా చెరువులో చేరాల్సి ఉండగా, కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు దానిని పూర్తిగా మూసి వేయడం గ్రామస్తుల ఆగ్రహానికి కారణమైంది.గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన కేసీఆర్ ప్రభుత్వం నీటి నిల్వలు పెంచి భూగర్భజలాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, కబ్జా వల్ల కాలువ మూసుకుపోవడం గ్రామ రైతులు, ప్రజలకు నీటి కొరతను మరింత తీవ్రతరం చేస్తోంది. ఈ అక్రమ కబ్జాలను ఖండించిన మాజీ వార్డు మెంబర్ నాని రత్నం, "నీటి కాలువను మూసివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వెంటనే కాలువను తిరిగి తెరిచి చెరువును నింపే ఏర్పాట్లు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ నీటి కాలువ పొద్దుటూరు రెవెన్యూ పరిధిలోని 334 సర్వే నంబర్ భూభాగంలో ఉంది. కావున సంబంధిత అధికారులు పరిశీలించి తక్షణమే కాలువను అక్రమ కబ్జాదారుల నుంచి విముక్తి చేసి, చెరువును నీటిని అందించే చర్యలు తీసుకోవాలని నీటి వనరులను కాపాడేందుకు అధికారులు, రెవెన్యూ శాఖ వెంటనే చర్యలు తీసుకోవాలని పొద్దుటూరు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం. 022-68194000/022 - 66211000. బ్రాంచ్: కడప

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేదీ నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము. విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇవ్వబడుతున్నది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్ | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల &హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనత తేది | రావల్సిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | MLAP009 7005580 | షేక్ నజియా తస్లీమ్‌జి & ఎస్ షాబుద్దీన్ | సర్వే నెం. 204/2ఎ, ప్లాట్.నం. 40 ఇ, డోర్ నెం. 10/145 రాయల్ కాలనీ నారాయణపురం తపోవనం అనంతపురం, కెనాల్ తపోవనం హైవే దగ్గర, అనంతపూర్, పి.ఓ. రామచంద్రనగర్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్, పిన్: 515004 | 13-02-2025 | Rs. 7,75,455/- | Rs. 8,20,000/- & Rs. 2,05,000/- | 24-03-2025 | 21-04-2025 న మ.3.00 గం.ల వరకు |

వేలం ప్రదేశం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. 42/221, 1వ అంతస్తు, ఎన్‌జిఓ కాలనీ మెయిన్ రోడ్, నల్లారెడ్డి మెడ్స్ ఎదురుగా, కడప- 516002.

తేదీ: 18/03/2025, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## రండి.. రిజర్వేషన్ల సాధనకు కేంద్రంతో పోరాడుదాం

ఆయనను కోరతానని తెలిపారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మంగళవారం అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్ తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు.కులగణన, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఏదారి లోపు పూర్తి చేస్తామని చెప్పారు. రిజర్వేషన్లపై కేంద్రం అంగీకారం కోసం పోరాడతామని వెల్లడించారు.

తెలంగాణలో 56.36 శాతం బలహీనవర్గాలు ఉన్నాయని వివరించారు. బలహీనవర్గాలకు అండగా నిలబడాలని.. కామారెడ్డి సభలో డిక్లరేషన్ పెట్టామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పినట్లే.. తెలంగాణలో కులగణన చేశామన్నారు. గతేడాది ఫిబ్రవరి 4న కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు. తొలి దఫా సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశమిచ్చామన్నారు. 3.55 కోట్ల మందికిపైగా సంపూర్ణ వివరాలు అందించారన్నారు. ఈ సర్వేలో 75 వేలమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్పినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాల్సిందే. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతుందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్ట్స్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తికో కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాపరెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడంం జరుగుతోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు.

**FORM NO.14 [See Regulation 33(2)]**

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001.**

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/684/2024 — Union Bank of India Versus Sri Ramanna Lukka and Another — 17-02-2025

To
(CD 1) Sri Ramanna Lukka S/o L.Srinivasa Rao, Occ. Self Employed 5-5-35/290/A, Mytri Nagar, Behind Metro Shopping Malls, Kukatpally, Hyderabad-500072. Also At: Flat No.402, 4th Floor, Swapna Sree Residency, H.No.5-35-322, Plot No.90, Sai Baba Colony Phase-I, Mytri Nagar, Kukatpally, Hyderabad, Telangana-500072.
(CD 2) Smt Nagalakshmi W/o Sri Ramanna Lukka, 5-5-35/290/A, Mytri Nagar, Behind Metro Shopping Mall, Kukatpally, Hyderabad, Telangana-500072. Also At: Flat No.402, 4th Floor, Swapna Sree Residency, H.No.5-35-322, Plot No.90, Sai Baba Colony Phase-I, Mytri Nagar, Kukatpally, Hyderabad, Telangana-500072.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2) in OA/811/2022 an amount of Rs. 24,65,832.32 (Rupees Twenty Four Lakhs Sixty Five Thousands Eight Hundred Thirty Two And Paise Thirty Two Only) along with pendentellite and future interest @ 9.65 % Simple Interest Yearly w.e.f. 10/10/2022 till realization and costs of Rs. 66,210/- (Rupees Sixty Six Thousands Two Hundred Ten Only) has become due against you (Jointly and severally/ Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 03/04/2025 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 17/02/2025.

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్- గన్‌ఫౌండ్రీ, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, అబిడ్స్, హైదరాబాద్- 01.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద)
ఈ నోటీసు ద్వారా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమేమనగా బ్యాంకు నుండి పొందిన రుణసదుపాయముల పై అసలు మరియు వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున మీ రుణాలను నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద ఆఖరిగా తెలియజేసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేసినారు. కాని అవి బట్వాడ కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ బహిరంగ నోటీసు రూపములో వారికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు / నోటీసు తేది/ఎన్‌పిఏ తేది | ఆస్తుల వివరాలు/అమలు చేయబోతున్న సెక్యూర్డ్ ఆస్తుల చిరునామాలు | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1) శ్రీ మైసూర్ నర్సిములు తండ్రి శ్రీ ఎం. రామచంద్రయ్య, 2) శ్రీ మైసూర్ దశరథ్ తండ్రి ఎం. రామచంద్రయ్య, ఇం.నెం. 8-10/5, ప్లాట్ నెం.1, మహారాష్ట్ర బ్యాంక్ దగ్గర, బడంగ్‌పేట్ నగర్, బాలాపూర్, హైదరాబాద్-500079. వ్యాపార చిరునామా: 1) మెస్సర్స్ ఎ1 కాస్మెటిక్ బ్యూటీ కేర్ ప్రొప్రైటర్: ఎం. నర్సిములు, ఇం.నెం. 18-8-192/8/3, ఫిసల్‌బండ, మదీనా డిపో ఎదురుగా, హైదరాబాద్-500059. 2) మెన్స్ హెయిర్ స్టైల్ ప్రొప్రైటర్: శ్రీ దశరథ్, ఫిసల్‌బండ, మదీనా డిపో ఎదురుగా, హైదరాబాద్-059. డిమాండ్ నోటీసు తేదీ 11.03.2025 ఖాతా నం. 37560629640 బ్రాంచ్: జల్‌పల్లె (18886) ఎన్‌పిఏ తేదీ: 10.03.2025 | శ్రీ ఎం. నర్సిములు తండ్రి ఎం. రామచంద్రయ్య మరియు శ్రీ ఎం. దశరథ తండ్రి ఎం. రామచంద్రయ్య పేరున ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చంపాపేట్ వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3532/2018, తేదీ 28.02.2018 ప్రకారం రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగర పంచాయతీ క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం, బాలాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 59/1 మరియు 59/2 మరియు 59/3లో ఆర్‌సిసి రూఫ్‌తో 704 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 211 చ.గ.లు లేదా 176.41 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.1 లోని నెం. 8-10/5 కలిగిన ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ప్లాట్లు, దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ప్లాట్లు, పశ్చిమం: ప్లాట్ నెం.2. | 11.03.2025 నాటికి రూ. 31,02,253/- + దానిపై వడ్డీ, ఛార్జీలు & అనుషంగిక ఖర్చులు. |

నోటీసుకు ప్రత్యామ్నాయ సర్వీసుల కొరకు చర్యలు చేపట్టబడినవి. కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (ఏదైతే వర్తించునో)లను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.

తేది: 17.03.2025, ప్రదేశము: హైదరాబాద్, — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## 48 గంటల బ్యాంకు ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెకు పిలుపు

**హైదరాబాద్, మార్చి 17 (నినాదం న్యూస్):** ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, సహకార బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలోని 8 లక్షలకు పైగా ఉద్యోగులు మరియు అధికారులను సూచిస్తూ, 9 బ్యాంక్ యూనియన్ల ఉమ్మడి సమన్వయ సంస్థ అయిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ 2025 మార్చి 23వ తేదీ అర్ధరాత్రి నుండి మార్చి 25వ తేదీ అర్ధరాత్రి వరకు 2 రోజుల (48 గంటలు) నిరంతర సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు ప్రధాన కారణం బ్యాంకు ఉద్యోగుల పలు డిమాండ్లు.




అన్ని కేడర్‌లలో తగినంత నియామకాలు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, బ్యాంకింగ్ పరిశ్రమలో వారానికి 5 రోజుల పనిని అమలు చేయాలని, ఉద్యోగ భద్రతను బెదిరించే, ఉద్యోగులు మరియు అధికారుల మధ్య విభజన మరియు వివక్షను సృష్టించే, 8వ జాయింట్ నోట్‌ను ఉల్లంఘించే మరియు ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్బీ)ల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే పనితీరు సమీక్ష మరియు పీఎల్ఐ పై ఇటీవల డిఎఫ్ఎస్ ప్రభుత్వ ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, క్రమశిక్షణ లేని బ్యాంకింగ్ ప్రజల దాడి/దుర్భాషల నుండి బ్యాంక్ అధికారులు/సిబ్బంది భద్రత కల్పించాలని, పీఎస్బీ లలో వర్క్‌మెన్/ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని, ఐబీఏ తో పెండింగ్‌లో ఉన్న అవశేష సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల పథకం మాదిరిగానే గ్రాట్యుటీ చట్టాన్ని సవరించి పరిమితిని రూ. 25 లక్షలకు పెంచడంతో పాటు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇవ్వాలని, ఉద్యోగులు మరియు అధికారులకు రాయితీ నిబంధనలపై అందించే సిబ్బంది సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయపు పన్నును వసూలు చేయవద్దని, నిర్వహణలు దానిని భరించాలని, ప్రభుత్వం ఐడీబీఐ బ్యాంకులో కనీసం 51% ఈక్విటీ మూలధనాన్ని నిర్వహించాలని, ఉద్యోగులు మరియు అధికారుల సేవా పరిస్థితులను ప్రభావితం చేసే మరియు ద్వైపాక్షికతను దెబ్బతీసే విధాన విషయాలపై డిఎఫ్ఎస్ ద్వారా పీఎస్బీ ల సూక్ష్మ నిర్వహణను ఆపాలని, బ్యాంకులలో శాశ్వత ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ చేయడం ఆపాలని, బ్యాంకింగ్ పరిశ్రమలో అన్యాయమైన కార్మిక విధానాలను ఆపాలని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి.

బ్యాంకులు ప్రజా వినియోగ సంస్థలు కావడం వల్ల వినియోగదారులకు మరియు సాధారణ బ్యాంకింగ్ ప్రజలకు సేవ చేయడానికి తగినంత సిబ్బందిని అందించాలి. కానీ గత దశాబ్దంలో తగినంత సిబ్బందిని నియమించకపోవడం వల్ల శాఖలలో తీవ్రమైన సిబ్బంది కొరత ఏర్పడింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రభుత్వం యొక్క అన్ని పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, వినియోగదారులకు సేవ చేయడానికి తగినంత సిబ్బందిని అందించడం లేదు. 2013 నుండి 2024 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకులలో గుమాస్తాలు 1,51,835 మంది, సబ్‌స్టాఫ్ 59,280 మంది తగ్గారు. మొత్తం బ్యాంక్ సిబ్బంది 1,39,811 మంది తగ్గారు. దీనికి విరుద్ధంగా, ప్రైవేట్ రంగ బ్యాంకులలో సిబ్బంది సంఖ్య 6,17,406 పెరిగింది.

ఆర్బీఐ, బీమా కంపెనీలు మొదలైన ఆర్థిక రంగం అంతటా వారానికి 5 రోజుల పనిని అనుసరిస్తున్నారు. ప్రభుత్వంలో కూడా 5 రోజుల పని, ఐటీ రంగంతో సహా అనేక ప్రైవేట్ రంగాలలో కూడా వారానికి 5 రోజుల పని విధానం ఉన్నదని, భారతీయ బ్యాంకులు కూడా దీనికి అంగీకరించి ఒక సంవత్సరం క్రితం ప్రభుత్వానికి సిఫార్సు చేశాయనీ, కానీ ఈ సమస్య ఇంకా పెండింగ్‌లో ఉందని, వెంటనే ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు.

సిబ్బంది సామర్థ్యాన్ని నెలవారీ సమీక్షించడంపై ప్రభుత్వం యొక్క ఇటీవల ఏకపక్ష సూచనలను వెంటనే ఉపసంహరించుకోవడం, యూనియన్లతో చర్చలు లేకుండా ప్రోత్సాహక పథకంలో మార్పులు, గత 10 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులలో వర్క్‌మెన్/ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయడం, కాంట్రాక్ట్ ప్రాతిపదికన బ్యాంకులలో శాశ్వత ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ చేయడం ఆపడం వంటి ఇతర ముఖ్యమైన డిమాండ్లు కూడా ఉన్నాయి.

ఈ డిమాండ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం లేదా యాజమాన్యం ముందుకు రాకపోవడంతో, యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు ప్రజల మద్దతును కోరుతూ, వారికి కలిగే అసౌకర్యానికి మన్నించమని యూనియన్లు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**HDFC BANK**

**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్-500081
టెలీ నెం. 18002100018/040-66588491- CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబై వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) (హెచ్‌డిఎఫ్‌సి) యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లల తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని రుణగ్రహీత(లు)ను కోరుతూ వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ...

| క్ర సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు పేరు | మొత్తము రుణ బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీ పట్లోళ్ల సిద్దప్ప (రుణగ్రహీత) శ్రీ మహమ్మద్ షఫియుద్దీన్ (హామీదారు) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 15,47,860/- (రూపాయలు పదిహేను లక్షలు నలభై ఏడు వేల ఎనిమిది వందల అరవై మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా- జహీరాబాద్, సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, మెదక్ జిల్లా, జహీరాబాద్ మండలం, అల్లిపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, నారాయణ నగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 67/ఎల్‌యుయులోని 146.66 చ.గ.లు లేదా 122.60 చ.మీ.లు లేదా 1320 చ.అ.లకు సమానము, ఉత్తరం నుండి దక్షిణం 33-00 అడుగులు మరియు తూర్పు నుండి పశ్చిమం 40-00 అడుగుల వరకు ఉండే రెసిడెన్షియల్ ప్లాట్ నం. 73లో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.66, తూర్పు: ప్లాట్ నం.72, పశ్చిమం: ప్లాట్ నం.74. |
| 2 | శ్రీమతి మొగిలిశెట్టి అరుణ (రుణగ్రహీత) శ్రీ ఆకుల బాలగురవయ్య (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 26,17,852/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల యాభై రెండు మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | మేడ్చల్ జిల్లా, కూకట్‌పల్లి జిహెచ్‌ఎంసి సర్కిల్ సర్కిల్ క్రింద & మండలం, కూకట్‌పల్లి గ్రామం, విజయనగర్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 117 నుండి 120, 121, 122 నుండి 129 లలోని ప్లాట్ నెం.లు 30 & 45 (ఉత్తర భాగము) లలో ఇంటి నెం.2-22-99/బి/303, పిటిఐఎన్ నెం. 1140211637, 720 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో పాటు (330.75 చ.గ.లలోని) 414.0 చ.గ.లు లేదా 11.70 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు "అను రెసిడెన్సీ" లోని ఫ్లాట్ నెం.303 (మూడవ అంతస్తులోనిది) యావదాస్తి. సరిహద్దులు:- మొత్తం కాంప్లెక్స్‌కు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.30 భాగం, దక్షిణం: ప్లాట్ నెం.45 భాగం, తూర్పు: భీమ్ రావుకు చెందిన భూమి, పశ్చిమం: 30-0" వెడల్పు రోడ్డు. ఫ్లాట్‌కు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ & మెట్లు, పశ్చిమం: ఫ్లాట్ నెం.302. |
| 3 | శ్రీమతి మదుపు రామ్ మల్లా రెడ్డి (రుణగ్రహీత) శ్రీమతి ఆర్తి గిరెడ్డి (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 26,77,266/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల అరవై ఆరు మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, మియాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.45 భాగములోని ప్లాట్‌నెం.లు 181 & 126 మరియు 182 & 125లో నిర్మించబడి ఉండి (మొత్తం 80.00 చ.గ.ల విస్తీర్ణములోని) 40.00 చ.గ.లు లేదా 33.44 చ.మీ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలతో కలుపుకొని) 1015.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన మెస్సర్స్ సత్యసాయి బిల్డర్స్ & డెవలపర్స్ వారిచే నిర్మించబడిన "సాయి కృప రెసిడెన్సీ"లోని ఫ్లాట్ నెం.504, (ఐదవ అంతస్తులో), (మునిసిపల్ హౌస్‌గా నెం. 3-ఎస్ఆర్‌కె/504గా అస్సెస్ చేయబడినది) (పిటిఐఎన్ నం: 1129946760) గల పూర్తి అయిన ఫ్లాట్ యావదాస్తి. సరిహద్దులు:- ఖాళీ భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నంబర్లు: 183 & 124, దక్షిణం: ప్లాట్ నంబర్లు: 180 & 127, తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: సర్వే నంబర్ 80లోని భూమి, ప్రహారీ గోడ సరిహద్దు. ఫ్లాట్.నం: 504 కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కారిడార్. |
| 4 | శ్రీమతి డి ఎన్ పి ప్రియ దర్శిని (రుణగ్రహీత) శ్రీ గుంటు శివ ప్రసాద్ (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 10,78,761/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల అరవై ఒకటి మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం షాద్‌నగర్, సబ్ రిజిస్ట్రార్ షాద్ నగర్, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కొత్తూర్ మండలం, పెంజర్ల గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మొత్తం ఎ.17.37 గుం.ల లో సర్వే నెం.లు 426/ఇఎస్, ఆర్‌యు, ఆర్‌యుయు, యుయు, యు/2, యు/1 మరియు సర్వే నెం. 296/ఎ, 297/ఇ, ఇఇ, 298/ఎ లలోని లేఅవుట్, హెచ్‌ఎండిఎ హైదరాబాద్ వారిచే ఆమోదించబడిన LP.NO.141/LO/PLG/HMDA/2019 ప్రకారం "జాస్మిన్ కౌంటీ"గా పిలువబడే లేఅవుట్‌లోని 200 చ.గ.లు లేదా 167.23 చ.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నం. 135 యావదాస్తి. సరిహద్దులు : ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 136, దక్షిణం: ప్లాట్ నం. 134, తూర్పు: 30" వెడల్పు రోడ్, పశ్చిమం: ప్లాట్ నం. 130. |
| 5 | శ్రీమతి దుంపల కల్పన (రుణగ్రహీత) శ్రీ బొడ్డేపల్లి రమేష్ కుమార్ (సహ-రుణగ్రహీత) | 31-డిసెంబర్-2024* నాటికి రూ. 60,42,826/- (రూపాయలు అరవై లక్షలు నలభై రెండు వేల ఎనిమిది వందల ఇరవై ఆరు మాత్రమే) | 10-ఫిబ్రవరి -2025 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, శేరిలింగంపల్లి మండలం, మదీనగూడ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 195 భాగములోని మొత్తం 1967.97 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 55.97 చ.గ.ల విస్తీర్ణము గల భూమి దామాషా అవిభాజ్య వాటాతో పాటు 1200 చ.అ.లు లేదా 111.48 చ.మీ.ల (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో "శ్రీ సత్య రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం. 205 యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. |

* చెల్లింపు తేది వరకు మరియు/లేదా వసూలయ్యేంత వరకు అయిన తదుపరి వడ్డీ, వ్యయాలు ఛార్జీలు, మొదలైన వాటితో.
సదరు రుణగ్రహీతలు పైన పేర్కొన్న విధంగా HDFCకు చెల్లింపుచేయడంలో విఫలమైతే, ఖర్చులు మరియు పరిణామాలకు పూర్తిగా సదరు రుణగ్రహీత(లు) బాధ్యతలపై సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించు నియమాల క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు / స్థిరాస్తి (స్థిరాస్తులపై) HDFC ముందుకు సాగుతుంది.
HDFC ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి (ఆస్తులు)/స్థిరాస్తి (స్థిరాస్తులు) అమ్మకం. లీజు, ఇతరత్రా ఏ విధంగానైనా బదిలీ చేయటానికి సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీత(లు) నిరోధించబడినారు. ఏ వ్యక్తి అయినా సదరు చట్టంలోని నిబంధనలను లేదా దాని క్రింద రూపొందించిన నియమాలను ఉల్లంఘిస్తే, లేదా ఉల్లంఘించేందుకు ప్రేరేపిస్తే చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా కారాగార శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుటకు బాధ్యులవుతారు.


తేది: 15-మార్చి-2025 — హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తరపున
ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి - 400020

# మహాత్మునిపై మహా విచారణ మరిచిపోలేని సంఘటన

## దేశంలో గాంధీజీ ఎదుర్కొన్న తొలి కోర్టు విచారణ దినం

**జాతిపిత మహాత్మాగాంధీ జీవితంలో 11 సార్లు జైలుకు వెళ్లాడు. ఆయనకు వేసిన జైలు శిక్షలన్నీ పూర్తిగా అనుభవిస్తే 11 సంవత్సరాల 19 రోజులు జైల్లో ఉండాల్సి వచ్చేది. వివిధ సందర్భాలలో ఆయన శిక్ష తగ్గించేవారు, అలా ఆయన మొత్తం 6 సంవత్సరాల 10 నెలలు జైల్లో గడిపాడు. 39 యేళ్ల వయసులో ఆయన మొదటిసారి జైలుకి వెళ్లాడు. 75 యేళ్ల వయసులో ఆఖరిసారి జైలు నుండి బయటకు వచ్చాడు. బ్రిటిష్ వలస పాలకుల ఇష్టారాజ్య వ్యవహారాల పట్ల గాంధీజీ పలు మార్లు నిరసించాడు. పాలకుల నిర్ణయాలను వ్యతిరేకించాడు. తిరుగు బాటును బోధించాడు. సామూహిక పౌర శాసనోల్లంఘనాన్ని అనుసరించాడు. అనేకసార్లు జైలుకు వెళ్లాడు. అరెస్టు చేసినప్పుడు ఆయన నేరాన్ని వెంటనే అంగీకరించే వాడు. తనకు కఠిన శిక్ష విధించమనేవాడు.**

జైలు జీవితమంటే కష్టం, జైలుకి వెళ్లడమంటే అవమానం, జైలంటే భయంకరం, జైలంటే నేరస్తులకు శిక్షా కేంద్రం అనే సాధారణ భారతీయులకు జైలు పట్ల గల అభిప్రాయాలను, ఆలోచనలను మనసుల్లోంచి తొలగించే నిరంతర ప్రయత్నాలు చేశాడు. ప్రజల స్వేచ్ఛకు గండి కొట్టిన రౌలత్ చట్టం, అత్యంత దారుణమైన జలియన్వాలాబాగ్ మారణ హోమం నేపథ్యంలో సహాయ నిరాకరణకు పిలుపునిచ్చిన గాంధీజీ, దేశ ప్రజలను చైతన్య పరుస్తూ యంగ్ ఇండియాలో వ్యాసాలు రాశాడు. ఇవి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రజలను రెచ్చగొట్టేలా ఉ న్నాయంటూ.. గాంధీజీపై భారత నేర శిక్షాస్మృతి 124ఏ కింద రాజద్రోహం బ్రిటిష్ అధి కారులు కేసు నమోదు చేశారు. గాంధీజీతో పాటు యంగ్ ఇండియా ప్రచురణకర్త ఎస్.జి.బంకర్ పై కూడా కేసు నమోదు చేశారు. ఈ కేసులో 1922 మార్చి 18న అహ్మదాబాద్ లోని ప్రభుత్వ సర్క్యూట్ హౌస్లో 'మహా విచారణ' మొదలైంది. భారత దేశంలో గాంధీ ఎదుర్కొన్న సంబంధిత మొదటి కోర్టు విచారణ మరిచిపోలేని సంఘటన. కోర్టులో విచారణ ఆరంభం కాగానే గాంధీజీ తనపై అభియోగాలన్నింటినీ అంగీకరించారు. విప్లవ కార్యకలాపాల అభియోగాలపై జడ్జి గాంధీకి ఆరేళ్లు సాధారణ జైలు శిక్ష విధించాడు. "మీతో రాజకీయంగా విభేదించేవారు కూడా మిమ్మల్ని ఉన్నతమైన మనిషిగా, పవిత్రమైన సాధు జీవితం గడిపే వ్యక్తిగా గౌరవిస్తారు," అన్నారు నాటి న్యాయ మూర్తి బ్రూమ్ ఫీల్డ్. గాంధీ మాట్లాడుతూ, "భారత దేశమంతా గౌరవించే దేశభక్తులు చాలా మంది ఈ సెక్షన్ కిందే జైలుకి వెళ్లారని నాకు తెలుసు, నాకూ ఇదే విధించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. నేను నిప్పుతో ఆటలాడుతున్నానని నాకు తెలుసు, అయినా నేను అదే పని చేస్తాను." అన్నాడు. గాంధీ కోర్టు గదిలోకి వచ్చి, వెళ్లిపోతున్నప్పుడు అక్కడున్నవారంతా గౌరవంగా లేచి నిలబడ్డారు. పోలీసులు ఆయనను ముంబయి రాజకీయ ఖైదీ నం. 50 అని పేర్కొన్నారు. అడ్వొకేట్ జనరల్ స్ట్రాంగ్మన్ గాంధీజీ పై నేరారోపణలు చేస్తూ, అహింస పేరుతో ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రజలను గాంధీ రెచ్చగొడుతున్నారని, ముంబయి, మలబార్, చౌరీచౌరా సంఘటనల్లోని హింసాకాండను కూడా దృష్టిలో ఉంచుకొని తీర్పునివ్వాలని ని కోరాడు. గాంధీజీ తన వాదన వినిపిస్తూ... అడ్వొకేట్ జనరల్ వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నానని, ప్రభుత్వ వ్యవస్థ పట్ల అయిష్టమనేది తనకు అలవాటుగా మారిందని, మంచికి సహకారం ఎలాంటిదో.. చెడుకు సహాయ నిరాకరణ కూడా అలాంటిదేనని పేర్కొన్నాడు. హింసాయుతమైన సహాయ నిరాకరణ అనేది చెడును మరింత పెంచుతుందే తప్ప తగ్గించదనేది నా దేశవాసులకు తెలియ చెప్పాలను కుంటున్నాని, ముంబయి, చౌరీచౌరా సంఘటనలు తప్పేనని, బాధ్యతగల వ్యక్తిగా తాను నిర్ణయాలు తీసుకున్నప్పుడు వాటి పరిణామాలను కూడా ఊహించి ఉండాల్సిందని, నిప్పుతో ఆడుకుంటున్నానని తనకు తెలుసునన్నారు. అయితే దేశానికి తీరని హాని చేస్తున్న మీ ప్రభుత్వాన్ని సమర్థించలేను గదా అంటూ, హింస లేకుండా ఉద్యమం ఉండాలనుకున్నా, కానీ కొన్నిసార్లు నా ప్రజలు పిచ్చిగా వ్యవహరించారని, అందుకు క్షమాపణలు చెబుతున్నానని, అలాగని తాను క్షమాభిక్ష కోరటం లేదన్నాడు. అందుకే తనకు అత్యంత కఠినాతి కఠినమైన శిక్ష విధించాలని కోరుకుంటున్నానని... అహింస అంటే చెడుకు సహాయ నిరాకరణ చేసినందుకు విధించే శిక్షను భరించటం కూడా అంటూ. మీచట్టం ప్రకారం కఠినాతి కఠిన శిక్ష విధించండి. న్యాయమూర్తి దృష్టిలో తనది నేరం కావచ్చునని, తన దృష్టిలో మాత్రం పౌరుడిగా తన బాధ్యత అని వివరించాడు. జడ్జి తాము అనుకుంటున్న అదే నేరాన్ని అనేకమంది ఆంగ్లేయులు, అధికార యంత్రాంగంలోని భారతీయ సహచరులు కూడా చేస్తున్నారన్నాడు. భారత్ కు బ్రిటిష్ వ్యవస్థ చేసినంత హాని మరేదీ చేయలేదని, ప్రజల స్వేచ్ఛను హరించే రౌలత్ చట్టం తేవడం, జలియన్ వాలాబాగ్ లో, పంజాబ్ లో దారుణాలకు పాల్పడడం లాంటి అవాంఛనీయాల వ్యవస్థ పట్ల ఆరాధన పెంచుకుంటే పాపం చేసిన వాడినవుతానని ఆయన నొక్కి చెప్పాడు. తమరు పాటిస్తున్న చట్టం ప్రజలకు హాని చేస్తోందని భావిస్తే.. మీ పదవికి రాజీనామా చేసి, ఆ చెడుకు దూరంగా ఉండండి అని, తమ చట్టం ప్రజలకు మేలు చేసేదే అని అనుకుంటే తనను దోషిగా నిర్ధారించి కఠినాతి కఠిన శిక్ష విధించండి అంటూ అంటూ గాంధీజీ ముగించాడు. గాంధీజీ మాటలకు చలించిన న్యాయమూర్తి బ్రూమ్ ఫీల్డ్ అనూహ్యంగా గాంధీజీ ముందు తలవంచి అభివాదం చేసి తన తీర్పు చదివారు. బహుశా ఏ న్యాయ మూర్తికైనా ఇలాంటి పరిస్థితి ఇబ్బందికరమైనదే, నా సర్వీసులో మీలాంటి ప్రత్యేకమైన వ్యక్తిని చూడ లేదు. చూడను కూడా. రాజకీయంగా మీతో విభేదించేవారు కూడా మీ విలువలను, ఆదర్శ జీవితాన్ని గౌరవించకుండా ఉండలేరు... అంటూ ఆరేళ్ల జైలు శిక్ష విధిస్తున్నట్లు జడ్జి ప్రకటించారు. ఒకవేళ ఈ శిక్షను ప్రభుత్వం తగ్గిస్తే.. నా కంటే సంతోషించే వారుండరు అంటూ మరోమారు గాంధీజీ ముందు గౌరవ పూర్వకంగా తలవంచి వెళ్లిపోయారు. గాంధీజీని తొలుత సబర్మతి జైలుకు, తర్వాత ప్రత్యేక రైలులో పుణేలోని యెరవాడ జైలుకు తరలించారు. అనారోగ్య కారణాల వల్ల 22 నెలల తర్వాత బేషరతుగా విడుదల చేశారు.





**రామ కిష్టయ్య సంగన భట్ల..**
**.9440595494**



# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు!

సంపాదకీయం

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తు న్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొం దించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశా లపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పిం చారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయార య్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది.ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమె రికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్ను రెచ్చగొట్టే యత్నాలను ఆపా లి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమా దంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది.

ఆయాదే శాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చ రిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీ యంగా ఎరువుల ఉత్పత్తిని పెం చడం, పేదరిక రేఖకు దిగువన ఉన్న వారికి తగినంత ఆహార భద్రత కల్పిం చడం, సరిపడా ఆహారధా న్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభా వం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభా వం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభా వంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉం టాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగ వచ్చని, ఇది కమ తంలోపంటదిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదా ర్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమ వడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూప నున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోష స్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా–ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతిఒక్కరూఅవగాహన చేసుకోవాలి.ప్రధానంగా భారతఆర్థికవ్యవస్థ అత లాకు తలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరు గుతున్నాయి.దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహందక్కడం లేదు.దేశీయం గా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది.ఈదశలో మనపాలకులు గట్టి నిర్ణ యాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సా హకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజ లకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి.అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలో పేతం కాగలదు.ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు.అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థికవ్యవస్థ నిలదొక్కు కోగలదు.

# ఆదిలాబాద్ ఎయిర్పోర్టును కొమురం భీమ్ ఎయిర్ పోర్ట్గా పిలవాలి



1930లో యుద్ధభూమికి వెళ్లే యుద్ధ విమానాలకు ఇంధనం నింపడానికి అప్పటి హైదరాబాద్ నిజాం రాజుఆదిలాబాద్ పరిసరప్రాంతాలలో 369 ఎకరాల భూమిలో ఏరోడ్రోమ్ను స్థాపించాడు. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది భారత వైమానిక దళం నియంత్రణలోకి వచ్చింది. 1970ల చివరి వరకు పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి ఉపయోగించే హెలికాప్టర్లకు దీనిని తిరిగి ఇంధనం నింపే కేంద్రంగా ఉపయోగించారు. 2014లో, ఏరోడ్రోమ్ను పూర్తి స్థాయి వైమానిక దళ స్టేషన్గా మార్చాలని భారతీయ వైమానిక దళం ప్రతిపాదించింది. ఈ ప్రయోజనం కోసం తగిన భూమిని గుర్తించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరింది. దీని ప్రకారం, 2017లో ప్రస్తుత ఏరోడ్రో మ్ను ఆనుకుని ఉన్న కాచకాంతి, ఖానాపూర్, తంతోలి మరియు అనుకుంట గ్రామా ల పరిధిలో 1,592 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించారు.ఆదిలాబాద్ పట్టణం మహారాష్ట్ర కు దగ్గరగా ఉండటం,తెలంగాణ లోని మిగతా పట్టణాలకు దూరంగా ఉండటం వలన పట్టణంలోని వ్యాపారవేత్తలు,ప్రజలు రైళ్లు, బస్సులలో ప్రయాణించడంతో సమయం వృధా కాబడుతుంది .ఇక్కడి వ్యాపారవేత్తలుతరచుగా నాగ్పూర్, హైదరాబాద్ ,ముంబైలకు ప్రయాణం చేస్తూఉన్నారు. 2019లో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు ఉన్న పరిస్థితు లపై ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. విమానాశ్రయం కోసం ఉద్దేశించిన భూమిని పరిశీలించి, సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడం జరిగింది..అయితే ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పార్టీల హామీలు తప్ప, జిల్లా ప్రజలకు విమాన కనెక్టివిటీని అందించే ప్రక్రియలో పెద్దగా ముందడుగు పడలేదు.చిట్టచివరకుఎన్నో ఏం డ్లుగా ఆదిలాబాద్ జిల్లావాసుల ఆకాంక్షల మేరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో విమానాశ్రయం నిర్మించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవడం హర్షించదగ్గ విషయం.దీని వలన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుంది.దేశ, అంతర్జాతీయ నాయకుల పేర్లతో ఎయిర్ పోర్టులు నిర్మించడం జరుగుతుంది. ఝూర?ండ్ రాష్ట్ర రాజధాని రాంచీ విమానాశ్రయం కు గిరిజన స్వాతంత్ర్య వీరుడు బిర్సా ముండా పేరుతో పిలవబడుతుంది. కావున ఆదిలాబాద్ లో నిర్మించే ఎయిర్ పోర్ట్ కు నిజాం రాజు కు వ్యతిరేకంగా పోరాడి "జల్ జమీన్, జంగల్"అని నినదించిన గిరిజన యోధుడు కొమురం భీమ్ ఎయిర్ పోర్ట్ గా నామకరణం చేయాలి. దీని మూలంగా దేశ చరిత్రలో ఆదివాసులను గౌరవించి సముచిత స్థానం కల్పించినట్లుగా ఉంటుంది.

**ఆళవందార్ వేణు మాధవ్**
**హైదరాబాద్, 8686051752,**

# ఉపాధి హామీలో 250కోట్ల మేర అవినీతి

## 74కోట్ల అవినీతిని గుర్తించి పట్టుకున్నాం

- **పనులు చేయకున్న చేసినట్లుగా రికార్డులు**
- **జగన్ హయాం అవినీతిపై అసెంబ్లీలో ప్రశ్నలు**
- **ఆడిట్ జరిపి చర్యలు తీసుకుంటున్నామన్న పవన్**



**అమరావతి, (నినాదం):** జాతీయ ఉపాధి హామీ పథకంపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని, రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మని, అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని డిప్యూటీ సీఎం పవన్ చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో అవినీతిపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం సమాధానాలు ఇచ్చారు. 'గత ప్రభుత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకం లో అవినీతి జరిగింది. మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక దృష్టి పెట్టాం. ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ డైరెక్టరే అవినీతికి పాల్పడ్డాడు. అందుకే మేం అధికారంలోకి రాగానే అతడిని పక్కన పెట్టాం. సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్లో కొత్త అధికారులను నియమించాం. ఉపాధి హామీ పథకంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తున్నాం. అవినీతికి పాల్పడ్డ కొంతమందిని సస్పెండ్ చేసాము. దుర్వినియోగం అయిన కొంత సొమ్ము రికవరీ చేశాం. ఉపాధి హామీ పథకంపై నేను ప్రత్యేక దృష్టి పెట్టాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. 'గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయి. రూ.250 కోట్ల అవినీతి జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగింది. సాక్షాధారాలు లేక కేవలం రూ.74 కోట్లు మాత్రమే రికవరీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రూ.71 లక్షలు రికవరీ చేసాము. సంబంధిత అధికారులపై చర్యలు తీస్కుంటున్నాము. జాతీయ ఉపాధి హామీలో సభ్యులు అడిగినట్టు వెజెస్ పెంచడం అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీస్కోవాలని పవన్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు సంబంధించి శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాధానం ఇచ్చారు. జాతీయ ఉపాధి హామీ రాజకీయ ఉపాధి హామీ పథకం అయ్యిందని సభ్యులు అన్నారని.. అది గత ప్రభుత్వంలో జరిగిందని ఎన్డీఏ ప్రభుత్వంలో కాదని స్పష్టం చేశారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక.. మొదట దృష్టి పెట్టింది ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపైనే అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. అయినా కూడా సోషల్ ఆడిట్, విజిలెన్స్ సెల్, క్వాలిటీ కంట్రోల్పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరుగ కుండా చూడాల్సిన వ్యక్తే అవినీతికి పాల్ప డినట్లు గుర్తించి ఆయనను తప్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్లతో మస్టర్ జాబితాలు సరిగా ఉన్నాయా లేవా అని తనిఖీ చేస్తున్నామన్నారు. 31 మందిపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకున్నారన్నారు. గత అయిదేళ్లుగా ఎన్ఆర్ఈజీఎస్ను వైసీపీ ఆదాయ మార్గంగా మార్చుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులు మరలా మరలా చూపించి... కూలీలుగా రాని వారిని కూలీలుగా చూపించి డబ్బులు తీనేశారని ఆరోపించారు. ఆదోనిలో ఓ విలేఖరి బంధువులను మస్టర్లో రాసి వారికి పనికి రాకుండా బిల్లు చెల్లించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతర పార్టీల వారికి మస్టర్ ఇవ్వమని చెప్పారన్నారు. రాజకీయ ఉపాధి హామీ పథకమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పథకం కాదు అనేలా మార్చేశారన్నారు. 70 రోజులు అయినా కూలీలకు ఎందుకు డబ్బులు పడడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 77 మంది ఫీల్డ్ అసిస్టెంట్ల అవినీతి వివరాలు తమ కార్యాలయానికి పంపాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనిసరావు అన్నారు. వీరిపై చర్యలకు ఆదేశించాలని కోరుతున్నామన్నారు.

# దేశ భద్రత సుస్థిరకు ఆయుధ కర్మాగారాల భరోసా

**ఆయుధ కర్మాగారాల దినోత్సవం**




భారతదేశంలో మార్చి 18ని ఆయుధ కర్మాగారాల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల పాత్రనుగుర్తించడంతోపాటు, వాటి ప్రాము ఖ్యతను ప్రజలకు తెలియ జేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం.

1801వ సంవత్సరం మార్చి 18వ తేదీన కోల్కతా లోని కాస్సిపూర్ వద్ద మొదటి ఆయుధ కర్మాగారాన్ని స్థాపించారు. భారత రక్షణ సామర్థ్యంలో ఒక కొత్త దశకు నాంది పలికింది. అప్పటి నుండి, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనేక ఆయుధ కర్మాగారాలు ఏర్ప డ్డాయి. ఈ కర్మాగారాలు భారత సాయుధ దళాలకు అవ సరమైన ఆయుధాలు, మందుగుండు సామగ్రిని తయా రు చేస్తాయి. ఈకర్మాగారాల అభివృద్ధి అనంతర కాలంలో భారత రక్షణ వ్యవస్థను మరింత బలపరిచింది. 2021వ సంవత్సరం అక్టోబరు 1వ తేదీ నుండి, భారత ప్రభుత్వం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును ఏడు ప్రభుత్వ రంగ సంస్థలుగా మార్చింది. ప్రస్తుతం ఇవి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ బోర్డ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. ఈ కర్మాగారాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. భారత దేశం స్వయం సమృద్ధి సాధించడంలో ఈ కర్మాగారాలు సహాయ పడ తాయి. ఈకర్మాగారాలు అనేక మందికి ఉపాధి కల్పిస్తు న్నాయి.భారతదేశంరక్షణ అవసరాలను తీర్చడంలో ఆయుధ కర్మాగారాలు చాలా ముఖ్యమైన పాత్రను పోషి స్తాయి. ఆయుధ కర్మాగారాలు భారత సాయుధ దళా లకు అవసరమైన ఆయుధాలు, మందుగుండ్లు, యుద్ధ సామగ్రి, రక్షణ పరికరాలు, వాహనాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు మొదలైన వాటిని తయారు చేస్తుంటాయి. ఇవి దేశ భద్రత కోసం అందించే సేవలు ఎంతగానో విలు వైనవి.ఈరోజున, ఆయుధ కర్మాగారాలలో వివిధ కార్య క్రమాలను నిర్వహిస్తారు. ఆయుధ ప్రదర్శనలు, సాంస్కృ తిక కార్యక్రమాలు, సెమినార్లు వంటివి నిర్వహి స్తారు. ఈ వేడుకలలో ఆయుధ కర్మాగారాల ఉద్యోగులు, అధి కారులు ఇతరులు పాల్గొంటారు. యువతలో రక్షణ రం గంపై ఆసక్తిని కలిగించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విధంగా ఆయుధ కర్మా గారాల దినోత్సవం దేశ రక్షణలో ఆయుధ కర్మాగారాల ప్రాముఖ్యతను తెలియ జేస్తుంది. దేశ భద్రతను సుస్థిరంగా నిలుపు కోవడంలో ఆయుధ కర్మాగారాలు వహిస్తున్న పాత్ర అమోఘం. ప్రస్తుత యుగంలో విదేశీ ఆయుధాల మీద ఆధార పడ కుండా స్వదేశీ తయారీకి ప్రాధాన్యత ఇచ్చే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయుధ నిర్మాణంలో స్వయం సమృ ద్ధిని సాధించాలన్న ఆత్మని ర్భర భారత్ సంకల్పానికి ఇది ప్రేరణగా నిలుస్తుంది.

**– రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాల మిస్ట్...**
**9440595494**

# త్రివిధ దళాల వెనుక ఆయుధ శక్తి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు

## (18 మార్చి "ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల దినోత్సవం" సందర్భంగా)

దేశ రక్షణలో అహరహం తలమునకలైన త్రివిధ దళాలు భారతీయ ఆర్మీ, ఏయిర్ ఫోర్స్, నావికా బలగాలకు ఆయుధ శక్తిని నింపుతున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు గత రెండు శతాబ్దాలకు పైగా అవిశ్రాంత అమూల్య సేవలను అందిస్తున్నాయి. మన దేశ త్రివిధ దళాలకు అవసరమయ్యే ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, రక్షణకు వినియోగించే ఎలక్ట్రానిక్ ఉపకరణాలను స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసే ప్రభుత్వ రక్షణ రంగ సంస్థగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు అమూల్య సేవలను అందిస్తున్నాయి. భారత దేశ త్రివిధ సాయుధ దళాల వెనుక ఆయుధ శక్తిగా తన విశిష్టతలను ప్రదర్శిస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల చరిత్ర చాలా గొప్పది. వలసపాలకుల కాలంలో 18 మార్చి 1801న తొలి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కలకత్తా సమీపాన కొస్సిపోర్ ప్రాంతంలో నెలకొల్పడం జరగడంతో ఆ చారిత్రాత్మక సన్నివేశానికి గుర్తుగా ప్రతి ఏట 18 మార్చిన దేశ త్రివిధ దళాలు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డులు సంయుక్తంగా " ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల దినోత్సవం"ను ఘనంగా జరుపుకోవడం కొనసాగుతున్నది.

**భారతీయ రక్షణ రంగంలో 4వ దళం - ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు:**

ఫ్యాక్టరీలు విశిష్ట సేవలను అందిస్తున్నాయి. కాలానుగుణంగా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని జీర్ణించుకుంటూ వివిధ రకాలైన ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, రక్షణ రంగ వాహనాల రూపకల్పన, సిబ్బంది ప్రత్యేక దుస్తుల తయారీ, పర్వత ప్రాంత రవాణాకు సంబంధించిన ఉపకరణాలు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలను మన దేశ అవసరాలకు అనుగుణంగా తయారు చేసి సమయానికి అందిస్తూ దేశ రక్షణలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సిబ్బంది సేవలను గుర్తించడం, దేశ రక్షణలో అమరత్వం పొందిన యోధులను స్మరించుకోవడం, అత్యాధునిక ఆయుధాల ప్రదర్శన, ఆధునిక పరిశోధనా ఫలితాల మూట విప్పడం, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల సేవకు సంబంధించిన ఫోటో ప్రదర్శనలు, పరెడ్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా నిర్వహించడం జరుగుతుంది. దేశవ్యాప్తంగా 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు 24 ప్రాంతాల్లో స్థాపించడంతో పాటు 9 శిక్షణ కేంద్రాలు, 3 ప్రాంతీయ మార్కెటింగ్ కేంద్రాలు, 4 ప్రాంతీయ భద్రత కార్యాలయాలు 5 ఆపరేషనల్ విభాగాలుగా విస్తరించి ఉన్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో 10, యూపీలో 09, ఎంపీ/తమిళనాడుల్లో 06 చొప్పున ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు స్థాపించడం జరిగింది.

రెండవ ప్రపంచ యుద్ధం నుంచి నేటి వరకు తన ప్రత్యేకతను నిలుపుకుంటూ వస్తున్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు రానున్న కాలంలో కూడా త్రివిధ దళాలకు ఆయుధ శక్తిని అందిస్తూ దేశ సమగ్రత, సమైతలను కాపాడటంలో తనదైన పాత్రను పోషిస్తున్నది. భారత మాత సేవలో ప్రాణాలర్పించిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలకు సంబంధించిన అమరులకు ఘన నివాళులు అర్పించడం, ప్రస్తుతం సేవలు అందిస్తున్న సైనికులకు ధైర్యంగా నిలవడం మన కనీస భాద్యత.



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## అసెంబ్లీలో సెల్‌ఫోన్ మాట్లాడొద్దు

- సభ్యులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ సూచన
- పీహెచ్‌సీలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశు వైద్య కళాశాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుండడాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గమించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్‌ను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనగా.. మన బలహీనత జామర్లపైకి నెట్టొద్దని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయలేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్న సభ్యులు తెలిపారు. వ్యవసాయంలో ఎలాంటి ఆధునిక చర్యలు తీసుకుంటారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.

## పారదర్శకంగా మైనింగ్ కార్యకలాపాలు

- కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి



**విజయవాడ, మార్చి17(నినాదం న్యూస్):** జిల్లాలో అత్యంత పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ కార్యకలాపాలు జరిగేలా పటిష్ట పర్యవేక్షణతో నిరంతర అప్రమత్తతతో వ్యవహరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇసుక లేదా మట్టి రవాణాకు సంబంధించి వచ్చే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదికల సమర్పణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలం, కోడూరు గ్రామ కొత్త చెరువుతో పాటు- నందిగామ మండలం, చిన నందిగామ వద్ద డంప్ నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు- వచ్చిన ఆరోపణలపై ఏపీఎస్‌సీఎస్‌సీ లిమిటెడ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్, సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ- ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. అదేవిధంగా జగ్గయ్యపేట మండలం, కొంగర మల్లయ్యగట్టు- వద్ద అక్రమ క్వారీయింగ్ ఆరోపణలపైనా కమిటీ- ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏపీఎస్‌సీఎస్‌సీ లిమి-టె-డ్ డీఎం, మైన్స్ డీడీ, విజయవాడ రూరల్ తహసీల్దార్, మైలవరం మండలం సర్వేయర్, సంబంధిత వీఆర్‌వోలతో కమిటీ- ఏర్పాటు- చేసినట్లు- వెల్లడించారు. నిర్దేశ ప్రాంతాల్లో పటిష్ట నిఘాకు కూడా ఈ కమిటీ-లు పనిచేస్తాయని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ తవ్వకాలు లేదా రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.

## అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధం

- ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం
- మాదకద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం
- ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో లోకేశ్



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని, అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రభుత్వ వర్సిటీల్లో పరిపాలనకు యూనిఫైడ్ చట్టం తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టును మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుపై శాసనమండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానం ఇచ్చారు. అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పలు ప్రాంతాల్లో యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తాం. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. అమరావతికి వచ్చేందుకు బిట్స్ సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన యాక్టు వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయి. మన చట్టాలు ప్రైవేట్ రంగంలో విశ్వ విద్యాలయాలు రాకుండా చేశాయి. యూజీసీ నిబంధనలకు కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. ప్రస్తుతం అన్నీ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నాం.యాక్టు మొత్తం పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేస్తాం. మాదక ద్రవ్యాల నివారణకు చైతన్యం తీసుకువస్తున్నాం. గంజాయి పంటను ఇతర పంటలతో కలిపి సాగు చేస్తున్నారు. అవి కూడా డ్రోన్స్ సాయంతో గుర్తించి అరికడతాం' అని మంత్రి లోకేశ్ చెప్పారు.

## గత ప్రభుత్వం.. పోలీసులను వీఆర్‌లో ఉంచింది


- మండలిలో మంత్రి అనిత వెల్లడి



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** గత ప్రభుత్వం పెద్ద ఎత్తున పోలీసులను విఆర్ లో ఉంచిందని ఎపి హోం మంత్రి అనిత తెలిపారు. పోలీసులను విఆర్ లో ఉంచడంపై శాసన మండలిలో చర్చ జరిగింది. సభ్యుల ప్రశ్నలకు అనిత సమాధానాలు ఇచ్చారు. విఆర్ లో ఉన్న పోలీసులకు గత ప్రభుత్వం జీతం ఇవ్వలేదని విమర్శించారు. పోలీసులను విఆర్ లో ఉంచితే గతంలో 50 శాతం జీతం ఇచ్చేవారన్నారు. కక్షపూరితంగా గత ప్రభుత్వం పోలీసులను విఆర్ కు పంపిందని, కొందరు పోలీసులకు గత ప్రభుత్వం 3-4 ఏళ్లు జీతాలు ఆపిందని వెల్లడించారు. ఉద్యోగిపై విఆర్ ను ఎత్తివేయగానే పెండింగ్ వేతనం ఇస్తున్నామని, విఆర్ లో ఉన్న పోలీసులకు వేతనం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి



**తిరుమల, మార్చి17(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

- ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ విల్లుకు ఆమోదముద్ర
- కేబినేట్ అనంతరం బాబుతో పవన్‌కళ్యాణ్ భేటీ

**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):**

వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా



రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యథాతథంగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునివర్సిటీస్ యాక్ట్- 2016 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది.. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ -టెక్నాలజికల్ యూనివర్సిటీ నంబూరు, పెద్ద కాకానికి బ్రౌన్ ఫీల్డ్ క్యాటగిరి కింద అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, రెగ్యులేషన్ యాక్ట్- 2025 డ్రాఫ్ట్ బిల్లును అప్రూవ్ చేసింది.. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ మున్సిపల్ స్కూళ్లకు ఇది వర్తింప జేయనున్నారు.. ఇక, సీఆర్డీఏ పరిధిలో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు భూములు కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. అమరావతిలోని సీఆర్డీఏ పరిధిలో ఎన్- 10 నుంచి ఎన్ 13 వరకు... ఈ1 జంక్షన్ నుండి సీఆర్డీఏ సరిహద్దుల వరకు 1082 కోట్ల రూపాయలతో 400కెవి డిసి లైన్ ఏర్పాటు-కు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. బుడమేరు డివిజన్ కు సంబంధించి మెకానికల్, ఎలక్ట్రికల్ యంత్రాల రిపేర్లకు పరిపాలన అనుమతి జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఏపీలో స్టార్ట్ అప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఏర్పాటు-కు నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది..

ప్రభుత్వ హామీ మేరకు చేనేత కార్మికులకు 200 యూనిట్లు, పవర్లూమ్‌లకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు ఛాంబర్ కి వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు.. తాజా రాజకీయ పరిణామాలపై సీఎం, డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్టు-గా తెలుస్తుండగా.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.. మరోవైపు ఢిల్లీ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం అయ్యారు.. ఢిల్లీ టూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్న ఆయన.. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రధానిని ఆహ్వానించడంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## ఏపీ సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్



- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై చంద్రబాబు

**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దాని కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు.ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు-తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు- సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తంగా జీఎస్టీపీ రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. 2014-19 కన్నా 1.5 శాతం అదనంగా పెరుగుదల ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుందని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. మూడు పార్టీలు రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చాయని గుర్తు చేశాయి. దీంతో 93 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ... గతంలో తన ఓటమికి ఎవరూ బాధ్యులు కాదని, తన ఓటమికి తానే కారణం అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2004, 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఓటమికి కారణం తానేనని, తనను ఎవరూ ఓడించలేదని అన్నారు. తాను కొన్ని పనులు చేయకపోవడం వల్లే అపుడు ఓటమి చెందామని తెలిపారు. ప్రజల కోసం పని చేస్తూ.. పార్టీని, ఎమ్మెల్యేలను సమన్వయం చేయలేక పోయాయని, ఆ పొరపాటు నుంచి ఎంతో నేర్చుకొని మళ్ళీ విజయం సాధించాం అని వెల్లడించారు. ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపితేనే ప్రజలు వెంట ఉంటారని, లేదంటే ప్రజలు మనలను పక్కన పెట్టేస్తారని అన్నారు. మరోసారి టీడీపీకి అలాంటి పరిస్థితి తీసుకురాబోనని చంద్రబాబు అసెంబ్లీలో ఉద్ఘాటించారు. ఇక రానున్న ఉగాది నుంచి ఎపిలోని ప్రతి నియోజకవర్గంలో పీ 4 విధానం అమలు చేస్తామని ప్రకటించారు. పేదలకు చేయూత ఇవ్వడానికి వీలుగా జాబితా సిద్ధం చేస్తామన్నారు. 2029లో ప్రజలకు ఏం చేస్తామో ముందే చెప్పి ఎన్నికలకు వెళదామని కూటమి సభ్యులకు సిఎం సూచించారు.

## సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి



**అమరావతి, మార్చి17(నినాదం న్యూస్):** సహకార బ్యాంకుల్లో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు సభకు హామీ ఇచ్చారు. ఇక్కడి బ్యాంకుల్లో కుంభకోణాలపై విచారణ జరుగుతోందని అన్నారు. 2019 నుంచి 24 వరకు డీసీసీబీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. హౌజ్ కమిటీ వేయాలని పలువురు సభ్యులు ఈ సందర్భంగా మంత్రిని డిమాండ్ చేశారు. అయితే విచారణ పారదర్శకంగా సాగుతోందన్నారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రొసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎంక్వైరీ వేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని విషయాలను ఇంక్లూడ్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైవరీ రిపోర్టు వచ్చిందని... దాని ఆధారంగా మరో విచారణ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్ళను 6,7 ని నాబార్డుకు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ -టైం బౌండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. అవసరం అయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజిటల్మైజ్ చేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గన్మైజ్‌డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ- నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిష్ట వేసి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఇక కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు- దోచేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాల పేరు విరీద 3 మ్యాన్ కమిటీ- మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు- బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు- ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు- బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల విరీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీ-లపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు. లేఅవుట్ సైట్లలో, ట్యాంకు పోరంబోకులపై ఈ గోడౌన్లు కడుతున్నారన్నారు. బుణం పీఏసీఎస్ సొసైటీ- నుంచి తీసుకొని గోడౌన్లను ఎక్కడ బడితే అక్కడ కట్టారన్నారు. సొసైటీ స్థలం కాని దానిలో ఎలా గోడౌన్లు కడతారని ప్రశ్నించారు. గతంలో స్కూళ్ళ స్థలాల్లో సచివాలయాలు ఎలా కడతారని కూల్చమని హైకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఆప్కాబ్ ఎండీలు, డీసీసీబి ఛైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్రీ మ్యాన్ కమిటీ- వస్తే అడ్డగోలుగా దోచుకోమని చెప్పడం లేదు అనే విషయం గుర్తించాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రిపోర్టు ప్రకారం అమూల్ కోసం జగనన్న పాలవెల్లువ పేరు విరీద రూ.11 కోట్లు- బుణాలు, జగనన్న తోడుకు రూ.20 కోట్లు-, ఫిష్ ఆంధ్రాకు , వ్యవసాయ పర్మిట్‌లకు ఎలా బుణాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం మారాక రెండు నెలల వరకూ ఎంక్వైరీ వేయలేదన్నారు. రైతులు సొమ్మును దోచుకొని దిగజారే పరిస్థితికి గత ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## అనకాపల్లిలో క్వారీ లారీ బీభత్సం

- పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**అనకాపల్లి, మార్చి17(నినాదం న్యూస్):** ఆదివారం రాత్రి అనకాపల్లిలో క్వారీ లారీ సృష్టించిన బీభత్సం పలు రైళ్లు రాకపోకలను తీవ్ర ప్రభావితం చేసింది. విజయరామరాజు పేట అండర్ పాస్ దగ్గర లారీ అదుపు తప్పి ఐరన్ గడ్డర్‌ను ఢీ కొట్టింది. ప్రమాద ధాటికి రైల్వే ట్రాక్ అలైన్మెంట్ మారిపోయింది. దీంతో అదే సమయంలో బ్రిడ్జి దాటుతున్న గూడ్స్ రైలును చాకచక్యంగా లోకో పైలెట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాక్ దెబ్బతినడం, గూడ్స్ రైలు నిలిచిపోవడంతో విశాఖ-విజయవాడ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాల్సిన ప్యాసింజర్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి. మరమ్మత్తులు పూర్తయి క్లియరెన్స్ వస్తే తప్ప ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊహించని ఘటన రైల్వే వర్గాలను టెన్షన్ పెట్టాయి. హుటాహుటిన మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల కాలంలో అనకాపల్లి చుట్టూ పక్కల నుంచి పెద్ద ఎత్తున మైనింగ్ జరుగుతోంది. వివిధ ప్రాజెక్టుల కోసం వందల సంఖ్యలో క్వారీ లారీలు పని చేస్తున్నాయి. తరచూ వీటి వల్ల ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

## జీవీఎంసీ పీఠం.. కూటమి పరం..!




**విశాఖపట్నం, మార్చి 17 (నినాదం న్యూస్):** జీవీఎంసీ పీఠం కూటమి పరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారం మారినప్పటి నుంచి జీవీఎంసీ పీఠంపై కూటమి ప్రభుత్వం కన్ను వేసింది. మేయర్ పీఠం దక్కించునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. 64 మంది కార్పొరేటర్ల మద్దతు లభిస్తే మేయర్ పీఠం కూటమికి దక్కే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం కూటమికి 56 మంది కార్పొరేటర్లు మద్దతు ఇస్తున్నారు. దీంతో మరో 8 మంది బలం కావాల్సి ఉంది. అయితే 9 మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరేందుకు సిద్ధమైపోయారు. దీంతో కూటమి కార్పొరేటర్ల బలం 65కు చేరుకోనుంది. మరికొంత మంది వైసీపీ కార్పొరేటర్లు కూడా కూటమి వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. టీడీపీకి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల రూపంలో 12 మంది ఎక్స్ అఫీషియో ఓట్లు ఉన్నాయి. దీంతో మేయర్ పీఠం కూటమి పరం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు ప్రస్తుత మేయర్ హరి వెంకటకుమారి పదవీకాలం మంగళవారంతో నాలుగేళ్లు పూర్తి అవుతోంది. దీంతో నెంబర్ గేమ్ ప్రారంభమైంది. అవిశ్వాస తీర్మాన్ని ప్రవేశపెట్టేందుకు కూటమి నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు ఇప్పటికే సంతకాల సేకరణ చేసినట్లు సమాచారం. మేయర్ పీఠం తమకు దక్కితే విశాఖలోని డివిజన్లు అభివృద్ధి చెందుతుందని కూటమి నాయకులు చెబుతున్నారు. మరికొద్ది రోజుల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాన్ని కూటమి ప్రభుత్వం కైవసం చేసుకోబోతోందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.


## వేదిక యూనివర్సిటీలో.. చిరుత కలకలం



**తిరుపతి, మార్చి 17 (నినాదం న్యూస్):** గత కొన్ని నెలలుగా తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీలలో చిరుత పులి సంచారం విద్యార్థులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో అటవీశాఖ అటు ఎస్ వి యూనివర్సిటీ లోనూ, ఇటు వేదిక్ యూనివర్సిటీలోనూ చిరుత సంచారం ఉందని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మరో పక్క మూడు చోట్ల చిరుతను బంధించేందుకు బోనులు కూడా ఏర్పాటు చేశారు. గత మూడు నెలలుగా చిరుత పులి బోన్ ల వద్దకు వచ్చి తిరిగి వెళ్ళి పోతుంది తప్ప బోనల్లోకి ప్రవేశించడం లేదు. ఈ క్రమంలో తాజాగా ఆదివారం రాత్రి వేదిక యూనివర్సిటీ లో చిరుత సేద తీరడాన్ని విద్యార్థులు గుర్తించారు. కొద్దిసేపు అరుపులు కేకలు వేసిన చిరుత కదలలేదు. దీంతో వెంటనే వారు అటు విశాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకునే లోపు చిరుత అడవిలోకి జారుకుంది.

## చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్..

- ఉచిత విద్యుత్‌కు గ్రీన్‌సిగ్నల్



**గుంటూరు, మార్చి 17 (నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మిక కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ అయిన కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలోని చేనేత కార్మిక కుటుంబాలు 200 యూనిట్ల వరకూ, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకూ ఫ్రీ కరెంట్ ఇవ్వాలని నిర్ణయించారు. టీచర్స్ బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఏపీ రాజధానిలో భూకేటాయింపులకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజీన్ మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికకు మంత్రులు ఆమోదముద్ర వేశారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులో ఉన్న వీవీఐటీయూకు ప్రైవేటు వర్సిటీ హోదా కల్పించారు. అనంతపురం సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కార్యాలయంలో ముగ్గురు కెమెరామెన్లు, వీడియో గ్రాఫర్ల పోస్టులను భర్తీ చేసేందుకు మంత్రులు ఆమోదముద్ర వేశారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్‌లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మార్చి -17( నినాదం న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్‌లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.

కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బి. ఆదెమ్మ గ్రామంలో సర్వే నెంబర్ 231లో ఎకరం 3 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉన్న భూమికి, తన ఆడపడుచు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా పాసు బుక్కు తీసుకున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

-ఖమ్మం నగరం దొరన్ననగర్ కు చెందిన జి. నరేష్ తన భార్య కు సెప్టెంబర్ నెలలో ప్రెగ్నెన్సీ కన్ ఫార్మ్ అయిందని, మా మధ్య కొన్ని గొడవలు జరుగడం వల్ల తన అనుమతి లేకుండా 5 నెలల గర్భవతికి వారి కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

-కల్లూరు మండలానికి చెందిన కే. సత్యవేణి బిఎస్సీ బి.ఎడ్ చేసానని తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చని, తనకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

-ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్‌కు చెందిన ఎస్.కే. హసీన బ్లాక్ నెంబర్ 30 ఎఫ్ 2లో నివాసం ఉంటున్నానని, ఇంటిలో షాట్ సర్క్యూట్ జరిగిందని, ఇల్లు మొత్తం బూడిద అయిందని, తనకు పరిహారం అందించి సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**- 831 విద్యార్థుల గైర్హాజర్**

**- ఒక విద్యార్థి పై మాల్ ప్రాక్టీస్ కేసు**

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎకనామిక్స్, ఫిజిక్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం 20,110 మంది విద్యార్థులకు గాను 19,279 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.మొత్తం 831 మంది విద్యార్థులు గైర్హాజ రయ్యారని తెలిపారు.మొత్తం 95.9 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహిం చామని తెలియజేశారు. డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీటీలు రాస్తూ కాపీయింగ్ చేస్తున్న ఒక విద్యార్థి పై మాల్ ప్రా క్టీసు కేసు నమోదు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 54 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. , సిటింగ్ స్క్వాడ్ బృందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## 20న జిల్లా రైతు సభ జయప్రదం చేయండి



**వైరా మార్చ్ 17 (నినాదం న్యూస్)** మార్చ్ 20వ తారీకు ఉదయం 9 గంటలకు వైరా కమ్మవారి కల్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా 21 మహాసభలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ నాయకులు అడపా రామకోటయ్య పిలుపునిచ్చారు. వైరాలో రామ కృష్ణ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి రైతుల చైతన్యంతో పోరాటాలకు సమయుత్వం చేయనున్నట్టు వారు తెలిపారు పంటలు రుణమాఫీ రైతు భరోసా సంపూర్ణంగా అమలు చేసి రైతుల విశ్వాసాన్ని చాటాలని ప్రభుత్వానికి సూచించారు మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసి దళారీల చేతిలో బలికాకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు యామాల గోపాలరావు, దొబ్బల కృష్ణ, కొండ రామకృష్ణ, నల్లమోతు నరసరావు బండారుపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడి

**ఆళ్లపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల పరిధిలోని రాళ్ల చిలక దట్టమైన అడవి ప్రాంతంలో ఎవరూ పట్టుకోలేరని కొత్తగూడెం, రామవరం, పాల్వంచకు చెందిన పందెం రాయుళ్లు దట్టమైన అడవి ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తుండగా సమాచారం అందుకున్న భద్రాద్రి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దట్టమైన అటవీ ప్రాంతాన్ని సైతం లెక్కచేయకుండా కోడిపందాల స్థావరంపై మెరుపు దాడి చేసి 18 మంది పందెం రాయుళ్లను పట్టుకొని వారి వద్ద నుంచి 38 వేల నగదు,6 కోళ్లు,19 బైకులు,9 సెల్ ఫోన్లు, సీజ్ చేశారు.

## రాయపూడి ఉషాకు అభినందనలు

**సన్మానించిన ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ**



**వైరా మార్చి 17 (నినాదం న్యూస్)** ఇటీవల మైసూర్ దత్తపీఠం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పారాయణం పోటీల్లో వైరాకు చెందిన ప్రముఖ వ్యాపారి రాయపూడి నారాయణరావు సతీమణి రాయపూడి ఉష బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల పట్టణ కమిటీ ఆమెను ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్,ధారా వెంకటకృష్ణ, మండల పట్టణ కార్యదర్శులు కొల్లా రాంబాబు,జల్లా అవినాష్, కోశాధికారులు సముద్రాల మురళి కృష్ణ, చల్లా వెంకటరమణ లు ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొప్పురావూరి వెంకటేశ్వరరావు మిట్టపల్లి సత్యం బాబు, నూకల శ్రీనివాసరావు ( వాసు), గజ్జల కృష్ణమూర్తి వజినేపల్లి చక్రవర్తి నూకల ప్రసాద్ కొణ తాలపల్లి సుబ్బారావు వనమా చిన్ని తదితరు పెద్దలు ఆమెకు అభినందనలు తెలిపారు.

# న్యాయం చేయాలని జడ్పీ సెంటర్‌లో మహిళల నిరసన



**ఖమ్మం మార్చి 17 ( నినాదం న్యూస్ ):** బాధితురాలు లక్ష్మికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు నిరసన ప్రకటించారు. జిల్లా పరిషత్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి , ప్ల కార్డులు చేబుని , లక్ష్మికు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , కార్యదర్శి స్పందన , గౌరవ సలహాదారులు అమృత భవాని మాట్లాడు తూ రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్‌కు చెందిన లక్ష్మీ తన భర్త ప్రసాద్‌తో కిరాణా షాపు నడుపుకుంటూ జీవిస్తుండగా , పువ్వాడ ఉదయ నగర్‌కు చెందిన సంగ పంగా నరసింహారావు అనే వ్యక్తి మాయమాటలతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి లక్ష్మీను శారీరికంగా లొంగ తీసుకున్నాడని ఆరోపించారు. తన భర్త ప్రసాద్ తనను ఇంటి నుండి ఇంటి బహిష్కరించారని తెలిపారు. దీంతో లక్ష్మి నరసింహారావును కలసి , తనను భార్యగా స్వీకరించి, ఏలుకోవాలని కోరగా నరసింహారావు ..పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ లలిత , కాంపాటి రవిలి లు లక్ష్మీ ను బెదిరించారని విమర్శించారు. బాధితురాలు లక్ష్మి మాట్లాడుతూ మోసపూరిత మాటలతో నన్ను నమ్మించి ,శారీరికంగా లోబర్చుకోని, బర్త ,పిల్లలకు దూరం చేసి , నా నుండి బంగారు ఆభరణాలు తీసుకోవటమే కాకుండా నా బంధువుల నుండి లక్ష రూపాయలు అప్పుగా తీసుకుని , నా దగ్గర గల లక్ష రూపాయలను కూడా చే బదులుగా తీసుకోవడమే కాకుండా నన్ను దూరం పెడుతున్నాడని ఆరోపించారు. నా పేరు పై ఉన్న భూమిని నా పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి , ఈ విషయంలో కూడా డబ్బులు తీసుకొని మోసానికి పాల్పడ్డాడని తెలిపారు. శ్రీశైలం కు తీసుకెళ్లి , సగపంగా నరసింహారావు నన్ను వివాహం చేసుకున్నాడని , కొంతకాలం ఖమ్మంలో నాతో కాపురం చేశాడని పేర్కొన్నారు. ప్రస్తుతం నా భర్త నన్ను బహిష్కరించడంతో ఇల్లు వాకిలి లేక నేను ఒంటరిగాలి ఉంటున్నానని నన్ను వివాహం ఆడి, కొంతకాలం నాతో ఇప్పుకాపురం చేసిన నరసింహారావు ఇప్పుడు దూరం పెట్టడం చేస్తున్నాడని ,ఈ విషయంలో నాకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నరసింహారావు సోదరి లలిత పువ్వాడ ఉదయ నగర్ మాజీ సర్పంచ్ కాగా ఆమె భర్త కాంపాటి రవి టిఆర్ఎస్ నాయకుడు కావడంతో నన్ను తీవ్రమైన బెదిరింపులకు పాల్పడు తూ ఎక్కడెక్కడ కనబడితే అక్కడ నేను హెచ్చరికలు జారీ చేస్తున్నారని ఆంగ్ల వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షురాలు ప్రమీల, కే .లక్ష్మి , ప్రధాన కార్యదర్శి విజయ ,సహాయ కార్యదర్శి బి .జ్యోతి ,అధికార ప్రతినిధి త్రివేణి , నాయకులు కృష్ణవేణి, కవిత, విజయ ,నాగేంద్ర , లలిత భాయి , సుశీల ,ఝాన్సీ ,సుభద్ర ,దేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ పెట్టి ఆక్రమణపై విచారణ జరిపించాలి

- సేవ్ కొత్తగూడెం సేవ్ కన్వీనర్ జలాల్ మహమ్మద్
- రోడ్డు ఆక్రమణ తక్షణమే తొలగించాలి
- ఆక్రమణదారుడు పై చర్యలు తీసుకోవాలి



**ఆళ్లపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్):** అనేక సంవత్సరాలుగా ప్రజల అవసరార్థం ఉన్న రోడ్డున ఆక్రమణ చేసిన వ్యక్తి పై తక్షణమే క్రిమినల్ కేసులు పెట్టాలని రోడ్డు ప్రజలకు రావణ సౌకర్యం మేరకు ఉపయోగపడేలా చేయాలని సోషల్ వర్కర్ సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్, జలాల్, ప్రముఖ వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి తెలగాని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఎండి ఖయ్యూం, కాంగ్రెస్ నాయకులు బుర్ర వెంకన్న, బిజెపి నాయకులు వెంకటేష్, మాజీ విద్యార్థి సంఘ నాయకుడు సత్తార్ మాట్లాడుతూ ఇంటి స్థలాలకు పట్టాలు ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు, ఇనాం భూములు ఇంకొకరి మీద పట్టాలు అవుతున్నాయా చేస్తున్నారా ఇనాం భూమి వారసులకే పట్టాలు కావడం లేదు వీరికి ఎలా అయిందని వారు సందేహం వ్యక్తం చేశారు, పం చాయతీ అధికారులు మండల రెవెన్యూ అధికా రులు రోడ్డు ఆక్రమణ జరిగిన ఎందుకు నోరు మె దపడం లేదని వారు ప్రశ్నించారు, జిల్లా అధికా రులు ఆళ్లపల్లిలో గ్రామ సభ పెట్టి రోడ్డు ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపి ఆక్రమణ దారుడుపై చర్యలు చేపట్టాలని వారు కోరారు. పాతకాలము స్థల నమూనాను పట్టుకొని స్థలం నాకు చాలా దూరం ఉందంటూ సిసి రోడ్డు ఉన్న దానిని సైతం ఆక్రమించడం గ్రామీణ ప్రాంతాల్లో ఈ రకంగా పరిశీలించినట్లయితే పట్టాలు ఉన్న వాళ్లు రోడ్లను ఆక్రమిస్తే పరిస్థితి ఏంటని వారి ప్రశ్నించారు. ప్రజా అవసరాల కోసం పట్టా ఉన్నా పట్టా లేకపోయినా రోడ్లకు తీసిన వాటిని ఆక్రమణకు పాల్పడితే చట్ట ప్రకారం నేరమే అవుతుందని వారు గుర్తు చేశారు. తక్షణమే రోడ్డు క్లియర్ చేయాలని లేకపోతే దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. మండల తహసిల్దార్‌కు మరియు స్థానిక ఎస్సై రతీష్‌కు వినతిపత్రం సమర్పించి ఆక్రమణ స్థలాన్ని పరిశీలించాలని ప్రజలకు రోడ్డు వినియోగంలోకి వచ్చేలా చూడాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. చర్యలు చేపట్టక పోతే భవిష్యత్తులో మరిన్నిఆక్రమ ణలు జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం వినతి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికు వినతి**



**ఖమ్మం మార్చి 17( నినాదం న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రేషన్ కార్డులు లేని జిల్లా జర్నలిస్టులకు రేషన్ కార్డులు అందించేందుకు సంగం శ్రీకారం. చుట్టింది.. సంగం జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. వార్తల సేకరణ అంశంలో విధుల్లో బిజీగా ఉంటూ తమ కుటుంబాన్ని కుటుంబ సభ్యులను కూడా పట్టించుకోకుండా వార్తల సేకరణ లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రేషన్ కార్డులు లేకపోవడంతో టీ డబ్ల్యూజేఎఫ్ దృష్టిసారించి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. కొంతమంది జర్నలిస్టులకు వాళ్ళ కుటుంబ సభ్యుల పేర్లు చిన్న పిల్లల పేర్లు నమోదులో అంశంలో కూడా రేషన్ కార్డులో నమోదు కాకపోవడంతో ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది.. ఈ సందర్భంగా సంగం నేతలు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికు చేతులు జోడించి సంస్కారంతో నమస్కరించి వేడుకున్నారు. రేషన్ కార్డు లేని జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యతగా కొత్త రేషన్ కార్డులు తక్షణమే ఇచ్చేలా చూడగలరని మనవి చేసింది. అనేకమంది జర్నలిస్టులు పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు కావడంతో వారి ఆర్థిక స్థితిగతులు ఏమాత్రం ఆశాజనకంగా లేవని, ఏ పథకానికైనా రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటున్నారని, జర్నలిస్టుల దీనావస్థలను దృష్టిలో పెట్టుకొని వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాల్సిందిగా దండం పెట్టి విజ్ఞప్తి చేశారు. స్పందించిన అడిషనల్ కలెక్టర్.. జర్నలిస్ట్ లు మీ సేవలో దరఖాస్తు చేసుకుని జాబితా అందిస్తే వెంటనే ఆమోదిస్తామని చెప్పారు. అక్కడే ఉన్న సివిల్ సప్లయ్స్ డిఎస్ఓను పిలిచి త్వరగా జర్నలిస్టులకు రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అర్హత కలిగిన జర్నలిస్టుల సంక్షేమం కోసం టీ డబ్ల్యూ జేఎఫ్ అహర్నిశలు కృషి చేస్తుందని నేతలు అన్నారు.. స్పందించిన అధనం కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఉన్న సివిల్ సప్లయ్స్ డీ ఎస్ ఓను పిలిచి జర్నలిస్టుల రేషన్ కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వ సాగర్, కూరాకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఉద్యమాలకు దిక్సూచి కాన్షిరాం : డా.గ్రీష్మ ఉపేంద్రబాయి



**ఖమ్మం మార్చి 15 :( నినాదం న్యూస్):** దేశంలో జరుగుతున్న జరగబోయే బహుజన ఉద్యమాలకు మాన్యశ్రీ కాన్షీరామ్ దిక్సూచి అని గైనకాలజిస్ట్ గ్రీష్మ , వీరనరీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి కొనియాడారు. శనివారం వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బహుజన సమాజ్ (బీఎస్పీ) పార్టీ వ్యవస్థాపకులు , బహుజన రాజ్యాధికార సాధన ఉద్యమకారులు దివంగత కాన్షిరామ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన రాజ్యాధికార సదస్సులో వారు మాట్లాడుతూ భారత దశంలో బహుజన రాజ్యాధికారం కోసం కాన్షిరం వలే ఈ అంశంలో విజయం సాధించిన మరొక మేధావి , పోరాటయోధుడు కనిపించడు అని కొనియాడారు. బిజెపి కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే జాతీయ పార్టీలుగా ఉన్న రాజకీయ రంగంపై బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడమే కాకుండా ఆ పార్టీని దేశంలోని అతిపెద్ద రాష్ట్రంలో అధికారంలో తీసుకువచ్చిన ఘనత , దేశంలోనే అతిపెద్ద మూడవ జాతీయ పార్టీగా గుర్తింపు తెచ్చి పెట్టడం మామూలు విషయం కాదని అని అన్నారు. కాన్సిరాం నిబద్ధత , నిర్విరామ కృషి , పట్టుదల , విశ్వసనీయత , ఒక ఓటు ౹ ఒక నోటు నినాదం , భారతదేశ ముఖ చిత్రంపై కాన్షిరాం చెరగని ముద్రతో పాటు భవిష్యత్తు నాయకుల పోరాటాలు, ఉద్యమాలకు ఒక గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశించారని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే , చత్రపతి సాహు మహారాజ్ , పెరియర్ , రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలతో తీవ్రంగా ప్రభావితుడై బహుజన రాజ్యాధికార లక్ష్యాన్ని నిర్దేశించుకుని , జీవితాంతం తన ఆశ యా సాధనకు కృషి చేస్తూ .... దేశంలోని బహుజన గుండెల్లో చిరస్మరణీయ చిరస్థాయిని ఏర్పరచుకున్నారు అని వివరించారు. అనేక రకాల ఉద్యమాలు రక రకాల పోరాటాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు కూడా ఆయన నిబద్ధత , విశ్వసనీయత, పట్టుదల, దార్శనికత నుంచి స్ఫూర్తితో పాటు పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాన్యశ్రీ కాన్షిరాం అడుగుజాడలలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు ఆయన సూచించిన మేరకు ప్రణాళికలు అదేవిధంగా బాంబ్ సేఫ్ ( ఫ్లే బ్యాక్ ) పేరుతో ఒక సంస్థను స్థాపించి ,ఉద్యోగ వర్గాలను సన్నధ బహుజన సంఘటిత ఉద్యమాలను నిర్మించారని , చరిత్ర సృష్టించారని , వీటి స్ఫూర్తి ఆధారంగా ఉద్యమ కర్తలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , సమితి ఉపాధ్యక్షురాలు బి. జ్యోతి , కార్యదర్శి స్పందన , అధికార ప్రతినిధి త్రివేణి , సహాయ కార్యదర్శి పి. లక్ష్మి, గౌరవ సలహాదారులు కే. లక్ష్మి , మీడియా ఇన్చార్జి బి. జ్యోతి , జిల్లా నాయకురాలు ఝాన్సీ ,ప్రమీల ,విజయ ,లలిత ,కవిత ,ఉష, దేవి ,పార్వతి ,నాగమణి, రవి ,చంద్రశ్రీ ,పూజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతికి వెళ్లిన బాలాజీ కోలాట బృందం



**ఖమ్మం, మార్చి17( నినాదం న్యూస్):** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు సారధ్యంలో బాలాజీ కోలాట బృందం తిరుపతికి బయలుదేరి వెళ్ళింది. సోమవారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన బాలాజీ కోలాట బృందం తిరుపతికి వెళ్లారు.గత నాలుగు సంవత్సరాలుగా చిమ్మపుడి మాజీ ఉప సర్పంచ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 200మంది భక్త బృందాన్ని తీసుకొని వెళ్లారు. ఆ క్రమంలో తిరుపతికి చేరుకొని 18వ తేది ఉదయం మాడవీధుల్లో కొలాటం ప్రదర్శించి 2.00గంటలకు దర్శనం ముగించుకుని తిరిగి బుధ వారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం చేరుకుంటారు ఇలాంటి అనేక సామాజిక సేవ కు గ్రామ అభివృద్ధికి సేవలు చేస్తున్న గుత్తావెంకటేశ్వరరావుని ఆదర్శంగా తీసుకుని మును ముందు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు .

## ఆదివాసీలకు తీరని లోటు

**- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు**



**ఆళ్లపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్) :** మండల పరిధిలోని మర్కోడు గ్రామ పంచా యితికి జిన్నెలగూడెం గ్రామానికి చెందిన కొమరం నర్సింహారావు దొర,ఆదివాసి నాయకుడు ఆదివారం తెల్లవారు జామున గుండె పోటుతో మరణించటం చాలా బాధ కరమైన సంఘటన ఆయన లేని లోటు ఆదివాసి ఉద్యమానికి తీరని లోటని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు అన్నారు.ఎంతో ఆప్యాయంగా పలురించే,నీ చిరునవ్వు లేదనే ఊహే చాలా బాధ ఉందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియ చేశారు, వారి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు.అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొమరం హనుమంత్, జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ పడగ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య, ఆదివాసీ ఐక్య కార్యక్రమం మండల అధ్యక్షులు పాయం రమేష్, వివిధపార్టీల నాయకులు, ఆదివాసీ ఉద్యోగస్తులు కొమరం రాంబాబు,పాయం పురుషోత్తం,మాజీ సర్పంచ్ శంకర్ బాబు, తాళ్ళపల్లి వెంకన్న, గొగ్గెల వెంకటేశ్వర్లు,రామనాథం, కొమరం వెంకన్న, వెంకట్ కృష్ణ, భాస్కర్,పెద్దలు, బంధువులు,స్నేహితులు,ఆత్మీయ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గుండెపోటుతో ఆదివాసి గిరిజన నాయకుడు మృతి**

గుండెపోటుతో ఆదివాసి నాయకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివాసి నాయకుడు కొమరం నరసింహారావు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. నరసింహారావు వ్యవసాయం చేస్తూ ఆదివాసీల అభివృద్ధి కోసం క్రియాశీల పాత్ర పోషించాడు. ఆయన మృతి పట్ల గ్రామ ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వీరి కుటుంబ సభ్యులు భార్యసులోచన, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## చట్టపరమైన చర్యలకు సిద్ధం



**ఆళ్లపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్) :** అధికారులు చేసిన సమగ్రమైన సర్వే ఆధారాలు నా దగ్గర ఉన్నాయని ముక్తార్ హుస్సేన్ పాషా బాధితుడు మీడియా మిత్రులతో ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూకబ్జా చేసిందనేది వాస్తవం అధికారులు నిరూపిస్తే చట్టపరమైన చర్యలకు సిద్ధం.కాదని నిరూపిస్తే చట్టపరంగా ఏ కేసుల కైనా సిద్ధం నా మానసిక పరిస్థితి దెబ్బతీసేందుకే నిరంతర ఆరోపణలు కొందరు చేస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు సర్వే చేసి ఇచ్చిన మ్యాప్ తో సహా నా దగ్గర ఉన్నాయి ప్రతి సంవత్సరం ఇంటి పన్ను కడుతున్నాను. నేను కబ్జా చేసినట్లయితే అధికారుల సర్వేలో తేలుతుంది కదా ఆరోపణలు చేసిన వారే ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేసి ఏదేచ్ఛగా ఉన్నారని నేను కొన్న భూమిని వన్ బై 70 యాక్ట్. విరుద్ధంగా ఉందని వారు చేసే ఆరోపణలు వాస్తవం కావని ఎందుకంటే ఆ భూమిని ఏనాడో గిరిజన మహిళకు నా ఆరోగ్యరీత్యా అమ్ముకోవడం జరిగిందని తెలిపారు.


## భూపతి రెడ్డిని విమర్శించే స్థాయి దినేష్‌కు లేదు

- రూరల్ అభివృద్ధికి 300 కోట్ల నిధులు
- రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డిని విమర్శించే స్థాయి దినేష్ కులచారికి లేదని,రాజకీయ గురువులు మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేసిన వ్యక్తి దినేష్ కులచారి అని పిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. రూరల్ క్యాంప్ కార్యాలయంలో పిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డిచ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృత్ పూర్ గంగాధర్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నో అవకతవకలు చేసిన దినేష్ ను రెండేళ్ల తరువాత రెన్యువల్ చేయకుండా బాజిరెడ్డి ఆపివేశారని గుర్తు చేశారు. రాజకీయ ఓనమాలు నేర్పిన మండవ వెంకటేశ్వరరావును, ఏఎంసీ పదవి కట్టబెట్టిన బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేశారని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాత్రం 20 ఏళ్లు ఉద్యమంలో పనిచేశారని అన్నారు. ఎమ్మెల్సీ పదవిని సైతం తునప్రయంగా వదలిపెట్టిన గొప్ప నాయకులు భూపతి రెడ్డి అన్నారు. మాటలు సరిగా మాట్లాడడం నేర్చుకోవాలని హేచ్చరించారు. అన్ని కులాలు అన్ని మతాలను ఒకే విధంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బీజేపీ గెలిచిన పదేళ్లలో జిల్లాకు ఏమి చేశారాని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీజేపీకి తగిన గుణపాఠం నేర్పా లని ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డిచ్ పల్లి మండల కాంగ్రెస్ అధ్య క్షుడు అమృత పూర్ గంగాధర్, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి,డిచ్పల్లి మం డల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, భోజన్న,సాం సన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజలింగం, ముల్లంగి గంగారెడ్డి, యువజన నాయకుడు ఏశాల మహేందర్, సంతోష్ రెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

## 'మీ ఇంటికే రాములోరి తలంబ్రాలు'



**కోదాడ,మార్చి 17 (నినాదం న్యూస్)** కోదాడ ఆర్టీసీ డిపోలో సోమవారం డిపో మేనేజర్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ఆధ్వర్యంలో భద్రాచలం రాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు రూ.150 చెల్లించి తలం బ్రాలకు బుకింగ్ చేసుకుంటే వారి ఇంటికి పంపుతామని చెప్పారు. బుకింగ్ కోసం ఆర్టీసీ కార్గో కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. వివరాలకు 9154298696,950213997 నంబర్ లను సంప్రదించాలన్నారు.

## మాజీ గ్రంథాలయ చైర్మెన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి



వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్): వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ బోలెమోని లక్ష్మయ్య ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స తీసుకోని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వనపర్తి లోని ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మయ్య ను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, బండారు కృష్ణ, డాక్టర్ డ్యానియాల్, స్టార్ రహీమ్, మహేశ్వర్ రెడ్డి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో ఒకే ఒక దరఖాస్తు




మహాదేవపూర్ మార్చి 17, ( నినాదం న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యకు సంబంధించి ఒకే ఒక దరఖాస్తు స్వీకరించామని నాయబ్ తహసిల్దార్ కృష్ణ తెలిపారు. ప్రభుత్వం ప్రతి సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజా సమస్యలు అప్లికేషన్ల రూపంలో అందివ్వాలని ఆయన కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో భూ సంబంధిత అప్లికేషన్ ఒకే ఒక్కటి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుస్మిత, వ్యవసాయ శాఖ అధికారి సుప్రజ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ నరేష్, ఎంపీ ఓ ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్,ఏపిఎం రవీందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, తో పాటు పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



డోర్నకల్/మరిపెడ మార్చ్ 17(నినాదం న్యూస్): మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని నీలికుర్తి గ్రామ పంచాయతి పరిధిలోని భజన తండాలో కీ"శే" గుగులోత్ హార్జ్యనాయక్,కాంతి గార్ల తనయుడు మాజీ ఉప సర్పంచ్ నరేష్ నాయక్ హిమబిందుల రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్,నీలికుర్తి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావు,భాస్కర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు**



ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు



నర్సంపేట, మార్చి 17 (నినాదం న్యూస్): నర్సంపేట పట్టణానికి చెందిన చిలువేరు సత్యనారాయణ దశ దిన కర్మ కార్యక్రమం పద్మశాలి ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించడం జరిగింది. సత్యనారాయణ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిలువేరు రజినిభారతి-రమేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్ రెడ్డి, మేడం కుమార్, చేన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, దేశి సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు..

## కక్షపూరితంగానే ఆరోపణలు



డోర్నకల్/మరిపెడ మార్చ్ 17(నినాదం న్యూస్): గుండెపూడి గ్రామ అభివృద్ధి కోసం లక్షల్లో విలువ చేసే భూములను విరాళంగా అందజేసిన మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి పై భూ ఆరోపణలు చేయ డం సరికాదన్నారు.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండ లంలోని గుండెపూడి అదే గ్రామానికి చెందిన బయ్యా సోమన్న అనే వ్యక్తి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి భూ ఆక్రమణ చేశారంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేయడం, ఆదివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని అతిథి గృహంలో మీడియా సమావేశం నిర్వహించి తప్పుడు సమాచారాన్ని అందించిన బయ్యా సోమన్న,బింగి రమేష్ యాదవ్ ఇద్దరిపై పరువు నష్ట ధావకేసు వేసినట్టు మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో నూకల నూకల కిషన్ రెడ్డి తెలిపారు.సర్వేనెంబర్ 2/1 లో 2 ఎకరాల 26 గుంటల భూమి నూకల రుక్మిణి దేవి పై పట్టా పాస్ బుక్ ఉందని,2004 సంవత్సరంలో 24 వేలకే ఎకరాం భూమి అమ్మామని కానీ కొన్ని అనివార్య కారణాల వలన భూమిని కొనుగోలు చేసిన వీరన్న 12 వేలు మాత్రమే కట్టి,మిగతా డబ్బు కట్టకపోవడంతో కొంత కాల యాపన జరిగిందని,2025 సంవత్సరంలో కూడా అదే రేటుకు 23 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింద"న్నారు... గుండెపుడి గ్రామంలో ఒక సెంటు భూమి కూడా ఆక్రమిం చుకోలేదన్నారు.గ్రామ అభివృద్ధి కోసం భూములను విరాళంగా ఇచ్చామని నూకల కిషన్ రెడ్డి గుర్తు చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పడానికి భూమిని విరాళంగా ఇచ్చాన ని,పాఠశాల, దేవాలయం,హరితహారం,క్రీడా ప్రాంగణం, పార్కుల కోసం లక్షలో విలువ చేసే భూములను విరాళంగా అందజేస్తే ప్రతిఫలంగా భూమి ఆక్రమించుకున్నారు అని చెప్పడం దారుణం అని మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి అన్నారు..ఏదో ఆశించి బయ్యా సోమన్న తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు..పట్టా పాస్ బుక్ ఉన్న భూమిలోకి ఎవరు లేని సమయంలో వెళ్లి వీడియోలు తీస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తులకు తెగిన బుద్ధి చెబుతామన్నారు.నూకల సుధీర్ రెడ్డి, పులుసు చిరంజీవి,గుండగాని రమేష్, అశోక్ బోడపట్ల,శ్రీను బోడపట్ల,రేఖ నరేష్,లింగాల మహేందర్,గుండగాని మల్లయ్య,బర్మవత్ బిక్ష,పులుసు వేంకన్నా ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కంటి సమస్యలు పరిష్కరించటానికి ఐ టెస్టులు నిర్వహించాలి

- **పాల్గొన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను అందజేయాలి**
- **కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్): విద్యార్థుల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం, ఐడీఓసీ ఆఫీసులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కంటి పరిరక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులకు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కంటి చూపు సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులకు తిరిగి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భూపాలపల్లిలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించిన 658 మంది విద్యార్థుల్లో 292 మందికి మొదటి విడతగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, మిగిలిన విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కంటి పరీక్షల నిర్వహణ కోసం చిట్యాల, మహాదేవ్‌పూర్ మండలాలను యూనిట్‌గా తీసుకుని 4 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈ టీముల్లో ఇద్దరు వైద్యులు, ఇద్దరు ఫార్మసిస్టులు, ఒక ఏఎన్ఎం, ఆప్తమాలజిస్టులు పర్యవేక్షణలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని అన్నారు. విద్యార్థుల దృష్టి సమస్యలను తొందరగా గుర్తించడం ద్వారా, వారి విద్యాభ్యాసంపై దుష్ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్బిఎస్కే కో ఆర్డినేటర్ డా శ్రీనివాస్, పిఓ ప్రమోద్, ఆర్బిఎస్కే సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**-10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం.9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్దులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

## కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారం సున్నా

- **ఫిర్యాదులపై చర్యలు తీసుకోకుంటే హైకోర్టును ఆశ్రయిస్తాం**
- **అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్**



వనపర్తి ప్రతినిధి, మార్చి 17 (నినాదం న్యూస్) వనపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన పరిష్కరించడం లేదని, ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, ప్రజావాణి ఫిర్యాదులకు విలువలు లేవా అని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ ప్రశ్నించారు. సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులు అటకెక్కుతున్నాయని, ప్రతివారం చేస్తున్న ఫిర్యాదుల్లో కదలిక లేదని అన్నారు. మున్సిపాలిటీలో చికెన్ వ్యర్థాల డబ్బులు ఎందుకు వసూలు చేయలేదని, ముఖ్యంగా తిరుమల్ రెడ్డి వ్యవహారంలో డబ్బులు ఎందుకు వసూలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు కట్టిన పన్నులు బిల్లులో మళ్లీ వస్తున్నాయని, వారిని మెడలు వంచి అధికారులు వసూలు చేస్తున్నారని, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో కడుతున్న అక్రమ కట్టడాలపై, అక్రమ పార్కింగ్ లపై, షాపింగ్ మాల్ ముందు అక్రమ పార్కింగ్ పై ఫిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే వాటిపై చర్యలు తీసుకోకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని, లేదా హెచ్ఆర్సీని, హైకోర్టును ఆశ్రయిస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ నాయకులు గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, బీఎస్పీ టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, బిజెపి నాయకులు రవి, శివకుమార్, మోహన్ గౌడ్, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విజ్‌డమ్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు

**-విజ్‌డమ్‌లో వినియోగదారుల చైతన్య సదస్సు**



నర్సంపేట, మార్చి 17(నినాదం న్యూస్): వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో విజ్ డమ్ హై స్కూల్ లో చైతన్య సదస్సు సోమవారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు అధ్యక్షత వహించగా హన్మకొండ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ మాట్లాడారు. వినియోగదారులకు తమకు కావలసిన వస్తువులను కొనే స్వేచ్ఛ ఉందని దానితోపాటు నాణ్యతను కూడా పొందవచ్చని, ప్రతీ వినియోగదారుడు 2019 మార్చి 15 నుండి రక్షణ చట్టం ప్రకారం తమకు చెందిన హక్కులైన భద్రత హక్కు, సమాచార హక్కు, ఎంపిక చేసుకునే హక్కు, విన్నవించుకునే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, వినియోగదారు విద్యను పొందే హక్కులను కలిగి ఉంటాడని వారు పేర్కొన్నారు. వినియోగదారుల మండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వినిమయం చేయబడే వస్తువు లేదా సేవలను పొందే వ్యక్తిని వినియోగదారుడంటారన్నారు. వినియోగదారుడు తాము కొంటున్న ప్రతీ వస్తువును నిశితంగా పరిశీలించి, వాటి నాణ్యతలో తేడాలున్నట్లయితే వెంటనే తగు సమాచారాన్ని సమాచార కమిషనర్, పౌరసరఫరాల శాఖ వారికి అందించాలని పేర్కొన్నారు. వస్తువుతో పాటు నాణ్యతను పొందవచ్చని, భారత వినియోగదారుల చట్టం లోని అంశాలను, హక్కులను తెలుసుకొని జాగ్రత్తగా ఉండాలని వసుదర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, వినియోగదారుల మండలి హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, రవీందర్ లతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **ఎన్నికల హామీలను అమలు చేయాలి**
- **రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా**



ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం అదనపు కలెక్టర్‌కు రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గోదావరి తీర ప్రాంతంలో సింజంట కంపెనీ మొక్కజొన్న సుమారు 19 ఎకరాలలో వేయడం జరిగిందని, ఈ మొక్కజొన్న విషపూరితమైన నకిలీ మొక్కజొన్నలు ఇవ్వటం మూలంగా రైతులు నష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులకు వెంటనే రూ. 1.50లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని. పహాని నకల ఆధారంగా తీసుకున్న రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని. సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన అన్నారు. లక్నవరం రామప్ప కాలువ రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని. మిర్చి రైతులకు క్వింటాకు 25 వేల ధర చెల్లించి మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని, యాసంగి రైతులకు దేవాదుల నీటి ద్వారా, ములుగు మండలంలోని లక్నవరం ముప్పు రైతులను ఎస్సారెస్పీ కాలువ ద్వారా నెల రోజులపాటు సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండి నరసయ్య, జక్కుల ఐలయ్య, సారయ్య, వాసం రమేష్, ధనసరి పాని, మద్రి స్వామి, చీడ మహేందర్, గొంది సాంబయ్య, కోరిక వెంకట్ రమణ, వాంకుడు వెంకట్రాం, తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు సిపిఐ పార్టీ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య మద్దతు తెలిపారు.

## అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలింపు

**ఆటోను పట్టుకుని కేసు నమోదు చేసిన పోలీసులు**



కోదాడ/అనంతగిరి మార్చి 17 (నినాదం న్యూస్): అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న ఆటోను అనంతగిరి పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... తమ్మర బండ పాలెం చెందిన కుంభం ఉపేందర్ ,సుల్తాని వీరబాబు లు పిడిఎఫ్ బియ్యంను ఎటువంటి అనుమతి లేకుండా తొమ్మిది బస్తాల రేషన్ బియ్యం సుమారు నాలుగు క్వింటాలు ఆటోలో ఆంధ్రకు తరలిస్తుండగా రామాపురం క్రాస్ రోడ్ వద్ద డిప్యూటీ తాసిల్దార్ తో కలిసి సంయుక్తంగా పట్టుకున్నట్లుగా తెలిపారు.

## వైభవంగా వార్షికోత్సవం, వీడ్కోలు హంగామా



ఎల్కతుర్తి నినాదం న్యూస్: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, వీడ్కోలు వేడుకలు సోమవారం వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, అనుభవం కలిగి ఉపాధ్యాయులు ఉన్నారని మన ఊరి పిల్లలను మన పాఠశాల లో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల విద్యాఅభివృద్ధి కి మా ఉపాధ్యాయుల బృందం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. పది పరీక్షలు మంచి గా రాసి విద్యార్థులు అందరు మంచి ఫలితాలు సాధిస్తారని ఆశబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, డాన్స్ లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి,సల్మాన్, వీరచారి రామాంజనేయులు, సంపత్, కుమారస్వామి, ఉమ్లా, గీతా, సుజాత, మద్రి రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి జాతరకు టెండర్ల ఆహ్వానం



మహాదేవపూర్ మార్చి 17, ( నినాదం న్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మందరగిరి వెంకటేశ్వర స్వామి శ్రీరామనవమి జాతరకు పలు అంశంలకు సంబంధించి టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ గురువారం రోజున మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు పూజా సామాగ్రి, లడ్డు పులిహోర అమ్ముకొనుటకు సీల్డ్ మరియు బహిరంగ వేలం నిర్వహించబడునని ఆసక్తి కలవారు టెండర్లలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## ఆరుపదులు దాటినా తగ్గేదేలే

**-ఉత్సాహభరితంగా విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు**



కోదాడ, మార్చి 17(నినాదం న్యూస్): సూర్యాపేట జిల్లా కోదాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీలు తగ్గేదేలే అన్నట్లుగా కొనసాగుతున్నాయి. ఈ పోటీలు ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు.సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం మైదానంలో రసవత్వంగా నడుస్తున్న క్రీడా సాంస్కృతిక పోటీలను వారు పర్యవేక్షించి మాట్లాడారు భారతదేశ చరిత్రలోనే కోదాడ లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలు నిర్వహించడం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి ఆరుపదుల వయసు దాటిన యువకుల మాదిరిగా క్రీడల్లో పాల్గొనేందుకు భారీగా క్రీడాకారులు తరలివచ్చారన్నారు. క్రీడలు శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. కాగా మంగళవారం క్యారమ్స్ చెస్ టెన్నికాయిట్ షటిల్ నడక పోటీలు సెమీఫైనల్ దశకు చేరుకున్నాయి రేపు మధ్యాహ్నం వరకు ఫైనల్స్ ముగించుకొని బహుమతి ప్రధానోత్స కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతిభకు వయసు అడ్డం రాదని క్రీడల్లో విశ్రాంత ఉద్యోగులు ప్రతిభను కనిపరిస్తూ చూపరు లను ఆకట్టుకుంటున్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్ రావు, భ్రమరాంబ, రఘు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు..

# విహారయాత్రలు అవసరం

• ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి



కొడంగల్, మార్చి 17 (నినాదం న్యూస్): మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు బయలు దేరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానం తోపాటు విహారయాత్రలతో ఎంతో సులభంగా అర్థమవుతాయని పేర్కొన్నారు. ప్రత్యక్ష అనుభవాలతో వారికి ఎంతో లాభం కలుగుతుందని అన్నారు. పాఠశాల విద్యార్థులు గోల్కొండ, సాలర్ జంగ్ మ్యూజియంతో పాటు అంతరిక్ష పరిశోధన కేంద్రం, నక్షత్రశాల, బిర్లా ప్లానిటోరియం లను సందర్శించారు. అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహం రాష్ట్ర సచివాలయంలను సందర్శించి విద్యార్థులు మంత్రముగ్ధులైనారు. పాఠశాల నుంచి సెలవు రోజు అయినప్పటికీ విద్యార్థులను తల్లిదండ్రుల కోరిక మేరకు తీసుకుపోయిన ఉపాధ్యాయ బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

## మేడ్చల్ మల్లికార్జున్ స్వామి కళ్యాణ వేడుకలు

• ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి17(నినాదం న్యూస్): మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మున్సిపల్ పరిధి మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా యాదవ సంఘం, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి గారు,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఊదండపురం సత్యనారాయణ డైరెక్టర్లు రేగు రాజు దుర్గం శివశంకర్ మాజీ కౌన్సిలర్లు కౌడె మహేష్ చాప రాజు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ జాకెట్ దేవా బత్తుల శివ కుమార్, శామీర్పేట్ కట మైసమ్మ దేవాలయం ఛైర్మన్ మహేందర్ యాదవ్ మేడ్చల్ మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి దుర్గం వెంకటేష్ నడికోపు రంజిత్ మేడ్చల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వేముల రంజిత్ రెడ్డి సీనియర్ నాయకులు అనుబంధ సంస్థల అధ్యక్షులు ఆలయ కమిటీ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా..

• కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.నియోజవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తానని సమస్యలను సత్వరం పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి, జీవన ఉపాధికల్పన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ డంపింగ్‌యార్డును తొలగించాలి

• రెండోరోజు కొనసాగిన నిరసన
• పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి





అల్వాల్, మార్చి 17 (నినాదం న్యూస్): మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని స్మశాన వాటికలోని అక్రమ డంపింగ్ యార్డును తొలగించి అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ డంపింగ్ యార్డులోని చెత్తలోనే కూర్చొని ధర్నా నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి.స్టాప్ ఇల్లీగల్ డంపింగ్ ఇన్ హిందూ గ్రేవ్ యార్డ్" అనే నినాదంతో దాదాపు నలభై కాలనీల ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. భారీగా స్థానికులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.",ప్రజారోగ్యాన్ని, హిందూ సాంప్రదాయాలను మనోభావాలను లెక్క చేయకుండా ఇష్టానుసారం అధికారులు వ్యవహించడం సమంజసం కాదని , డంపింగ్ యార్డులో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన భయంకరమైన చెత్త వల్ల ప్రజాజీవనం కాలుష్యభరితమై, చిన్న పిల్లలు, వృద్ధుల ఆరోగ్యాలు ప్రశ్నార్థకంగా మారాయని, భూగర్భ జలాలు కాలుష్యమవుతున్నాయని, పర్యావరణం పూర్తిగా కాలుష్య భరితంగా మారిందని, అధికారులు కార్పొరేట్ సంస్థలకు తొత్తులుగా పనిచేయడం మానుకోవాలని ఈ సమస్య పరిష్కారం అయ్యేంతే వరకు ప్రతి రోజూ ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే అల్వాల్ బల్దియా కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెల్లి, అవినీతి అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ శాంతి భద్రతలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు డిఐలు ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, నార్ల సురేష్, ఢిల్లీ పరమేష్, సందీప్ రెడ్డి, శోభన్ బాబు, ఉదయ్, ప్రకాష్, దిలీప్, సుధాకర్ ,పడాల ప్రశాంత్ రెడ్డి, కరుణ శ్రీ, హరిత ముదిరాజ్, జగదీష్ గౌడ్, మురుగేష్, పెద్ద ఎత్తున పరిసరాల కాలనీవాసులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో ఎస్సీలకు..

# ఎంతశాతం లబ్ధి చేకూరుతుంది

• అధికారులతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సమీక్ష




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి17(నినాదం న్యూస్): జిల్లాలోని శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఎస్సీలకు ఎంత శాతం లబ్ధి చేకూరుతుందనే జాబితాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పరిశీలించారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ లో షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు మంగళవారం రానున్న సందర్భంగా జిల్లా అధికారులతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో ఎస్సీలకు ఎంత శాతం లబ్ధి చేకూరుతుందని శాఖల వారీగా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్సీలకు ఎంత శాతం లబ్ధిచేకూరుతుందనే జాబితాలను కలెక్టరు పరిశీలించారు. వివిధ సంక్షేమ శాఖల ద్వారా అందించే రైతు భరోసా, రైతు బీమా, రుణ మాఫీ, గృహలక్ష్మి, స్వయం సహాయక బృందాల రుణాలు, మహిళా శక్తి, 2 బిహెచ్ కె వంటి పథకాల అమలు లో ఎంత మంది ఎస్సీలకు లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టరు సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సలహాలను, సూచనలను అధికారులకు కలెక్టర్ తెలిపారు.

జిల్లా జనాభాలో ఎస్సీలు ఎంతశాతం ఉన్నారని సిపిఓ ను అడిగారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, సిపిఒ శేఖర్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, విద్యాశాఖాధికారి విజయ కుమారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, హౌజింగ్‌ఈఈ రమణమూర్తి, ఎస్సీ కార్పొరేషన్‌ఈడి బాబు మోసిస్, పరిశ్రమలు అధికారి ప్రశాంత్, సివిల్ సప్లై, అధికారి సుగుణబాయి, మెడికల్ అండ్ హెల్త్ అధికారి ఉమాగౌరి, విద్యుత్తు శాఖాధికారి, జిల్లా ఉపాధి అధికారి రాధిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలు విడుదల చేయాలి

• తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్



జవహర్‌నగర్,మార్చి 17(నినాదం న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో 150 కోట్లు విద్యుత్ బిల్లుల గురించి గతంలో కేటాయించిన బడ్జెట్ ను తక్షణమే విద్యుత్ బకాయిల కోసం విడుదల చేసి వృత్తిదారులను ఆదుకోవాలని సోమవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, కాప్ర మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజక వృత్తిదారులు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ బిల్లులు కట్టాలని విద్యుత్ అధికారులు ఒత్తిడి పెంచడంతో అయోమయంలో పడ్డారని కావున గతంలో కేటాయించిన బడ్జెట్ ను తక్షణమే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకాన్ని మా ప్రభుత్వం ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగిస్తామన్న విషయాన్ని కోలిపాక లక్ష్మణ్ బీసీ మినిస్టర్ కు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం కావున రజక వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రతి కుటుంబానికి 2 లక్షల రూ. ఎలాంటి బ్యాంక్ షరతులు లేకుండా ఇవ్వాలని కోరారు. బీసీ పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ ఎవరైనా వృత్తిదారులను ఉచిత విద్యుత్ విషయంలో ఇబ్బంది పెడితే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన బీసీకి రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## సంక్షేమ సంఘాలు అభివృద్ధికి సోపానాలు




• ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

కుత్బుల్లాపూర్, మార్చ్ 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ కృషి కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఎన్.సత్యనారాయణ గౌడ్, కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్, రాజ్ కుమార్, మాజీ అధ్యక్షుడు బైరేష్ గౌడ్, రామ్ రెడ్డి, మైస గౌడ్,కిషోర్ కుమార్, పూర్ణచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి





• అధికారులకు కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి17(నినాదం న్యూస్): కలెక్టరేట్ ప్రజావాణిలో లోనే కాకుండా మున్సిపాలిటి, మండల స్థాయి కార్యాలయాలలో వచ్చే దరఖాస్తులను కూడా వెంట వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి మేడ్చల్ కలెక్టరు స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో (73) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రజావాణిలోనే కాకుండా మున్సిపాలిటి, మండల స్థాయి కార్యాలయాలలో వచ్చే దరఖాస్తులను కూడా వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖా స్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరి ప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల చేవెళ్ళ డిక్లరేషన్ హామీ ఏమైంది?

• దళిత భవన్లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

జవహర్‌నగర్, మార్చి 17 (నినాదం న్యూస్) : విద్యా సామాజిక వికాసంతోనే ఎస్సీల అభ్యున్నతి సాధ్యమవుతుందని, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన దళితుల చేవెళ్ళ డిక్లరేషన్ హామీ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ పథకానికి అత్యధిక నిధులు కేటాయించకుండా నయవంచనకు గురిచేస్తుండటం దుర్మార్గమని డిహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్కుమార్ మండిపడ్డారు. దళితుల జనాభాకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ డిహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జవహర్ నగర్ కార్పొరేషన్లోని దళిత భవన్లో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల సంక్షేమం పేరిట అనేక పథకాలు ప్రవేశ పెట్టినప్పటికి ఆచరణకు నోచుకోలేదని, సమాజంలో అత్యంత వెనుకబాటు తనానికి గురౌతున్నది దళితులేనని జనాభాకు అనుగుణంగా వారి అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని అన్నారు. 15ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో దళితులు విద్యా ఉపాధి అవకాశాలలో వెనుకబాటుకు గురవుతున్నారని ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేస్తే దళితులు ఆర్థిక అభివృద్ధి చెందుతారని ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.కె.ఎస్.యు ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ నాయకులు సహదేవ్, యాక స్వామి మల్లేశం సాయిలు, తదితరులు పాల్గొన్నారు.




కార్పొరేషన్ పరిధిలో

### 19న తైబజార్ వేలం

జవహర్‌నగర్, మార్చి 17 (నినాదం న్యూస్) : జవహర్‌నగర్ కార్పొరేషన్లో తై బజార్ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎన్ వసంత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ నెల 19న ఉదయం 11గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో తైబజార్ వేలం వేయనున్నట్లు చెప్పారు. ఆసక్తిగల గుర్తింపు పొందిన కాంట్రాక్టర్లు నిర్ణీత సమయానికి వేలంలో పాల్గొనాలని కోరారు.



పదవ తరగతి విద్యార్థులకు..

## ఆల్ ది బెస్ట్..

• ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి17(నినాదం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేకర్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్డులకు అల్ ది బెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. నాచారం డివిజన్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21 నుండి జరగబోయే పరీక్షలకు పరీక్ష రాసే విద్యార్థులకు సామాగ్రిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్ పెన్ను పెన్సిల్ షార్ప్నర్ రబ్బర్ స్కేల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరా స్కూల్ ప్రిన్సిపల్ అప్సర్ బారాసా నాయకులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు..

## చలివేంద్రాలు దోహదం

• రాచకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సర్వర్ అహ్మద్



మహేశ్వరం, మార్చి 17 (నినాదం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ చౌరస్తా బస్ కాంప్లెక్స్ వద్ద రావుస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ వారి సౌజన్యతో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని రాచకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సర్వర్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రావుస్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సీఈవో డాక్టర్ కేవీ రావు, ఎల్బీనగర్ ట్రాఫిక్ సిఐ మల్లారెడ్డి, కురుంపల్లి యాదయ్య తో కలిసి ఆర్ టి జీ సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సంధర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ.. చలివేంద్రాల ఏర్పాటుతో ప్రజల, బాటసారుల, వాహనదారుల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి జి కంపెనీ సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య నివారణకు కృషి

• కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



అల్వాల్, మార్చి 17 (నినాదం న్యూస్): మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్లోని అన్ని కాలనీలో వేసవికాలంలో నీటి సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆమె గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మరియు ఈస్ట్ ఇందిరా నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా పవర్ బోరు కు సంబంధించిన నీటి వాల్స్ పాలైపోవడంతో నీటి సరఫరా ఇబ్బందిగా ఉందని ఆయా కాలనీల వాసులు కార్పొరేట్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ 10 నీటి వాల్స్ వరమతులకు సొంత నిధులు ఇచ్చి మరమ్మతులు చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాములు, బైరు అనిల్, సిద్ధిరాములు, నరహరి రావు, నగేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, మర్రి శీను, సూర్య ప్రకాష్, శ్రీను, శశి, హబీబ్, పద్మ, శైలజ, లక్ష్మి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం కోసం ఐదెకరాల స్థలం కేటాయించాలి

• ప్రజావాణిలో ఫిర్యాదుచేసిన ఆకుల సతీష్ బృందం



కుత్బుల్లాపూర్, మార్చి 17 (నినాదం న్యూస్): నిజాంపేట్ కార్పొరేషన్‌లో పిల్లలు, యువకులు, పెద్దలు, క్రీడాకారులు ఆడుకోవడానికి కావలసిన ఐదు ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మాణం కోసం 334/186లో స్థలం కేటాయించాలని ఆకుల సతీష్ అతని బృందం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఆకుల సతీష్ అతని బృందం కోరిన వినతిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు. దుండిగల్ మున్సిపల్ సర్వేనెంబర్ 454, 323 దుండిగల్ లావణ్య పట్టా భూముల్లో అక్రమంగా నిర్మాణం జరిగిన గెస్ట్ హౌస్‌లపై, వాటి నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, 166/9,బౌరంపేట్ లో సరైన ఎన్ ఓ సి లేకుండానే ప్రభుత్వ భూమి 5 ఎకరాలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిజమైన రైతులపై చర్యలు తీసుకుంటున్న దుండిగల్ ఎంఆర్ఓపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

# టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**కరీంనగర్, మార్చి 17(నినాదం న్యూస్) :** కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, టీచర్స్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అధ్యక్షుడు హన్మంత రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ తో కలిసి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్? వర్మను కలిశారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ కు విద్యారంగ, టీచర్ల సమస్యలు విన్నవించారు. రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు పెంచేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని, టీచర్ల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. రెండు రోజుల్లో సభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో కోఠారి కమిషన్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ప్రకారం ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, మెరుగైన ఫిట్ మెంట్ తో పీఆర్సీ, కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, బిల్లులను ప్రభుత్వం వెంటనే క్లియర్? చేసేలా ఆదేశించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు, హెల్త్ కార్డులు, పదోన్నతులు అందేలా చూడాలని విన్నవించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టుల భర్తీ జరిగేలా చూడాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేలా సర్కారును ఆదేశించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తపస్ రాష్ట్ర బాధ్యులు గవర్నర్? ను కలిశారు.



## ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



**మల్యాల, మార్చి17 (నినాదం న్యూస్):** మల్యాల మండల కేంద్రం కు చెందిన సట్టా లత ఇంట్లో తెల్లవారుజామున షాట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించగా ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయినవి అగ్ని ప్రమాద విషయం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కాంగ్రెస్ నాయకులు తెలుపడంతో తక్షణ ఆర్థిక సహాయం కింద రూ: 5 వేలు మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ద్వారా లతకు అందించారు . ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ ,అధ్యక్షులు శనిగర పు తిరుపతి, కటకం వినయ్ ,బాబు ,వెంకటేష్ ఉన్నారు.

## జమ్మికుంట, హైదరాబాద్ బస్సును పునరుద్ధించండి

- సీపీఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్



**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్):** జమ్మికుంట నుండి హైదరాబాద్ కు గతంలో నడిచిన విధంగానే ఆర్టీసీ బస్సు పునరుద్ధించాలని హుజరాబాద్ డిపో మేనేజర్ ను కలసి వినతి పత్రం అందించినట్లు సిపిఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కి వినతి పత్రం ఇచ్చినా అనంతరం కిషోర్ మాట్లాడుతూ ... జమ్మికుంట పట్టణం నుండి జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు వివిధ అవసరాల కోసం ఆసుపత్రుల కోసం నిత్యం హైదరాబాద్ కు వెళ్తున్నారని అన్నారు. గతంలో ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా బస్సు సౌకర్యం హైదరాబాదుకు ఉండేదని గత రెండు మూడు సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారూ జమ్మికుంట పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారని ఇచ్చి ఆరు నెలలు అవుతున్న ఇంతవరకు బస్సు పునరుద్ధించలేదని అన్నారు ఇప్పటికైనా ప్రజల సౌకర్యార్థం జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే రమేష్ , అరవింద్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రణవ్‌ను కలిసిన రెండో విడత దళితబంధు లబ్ధిదారులు

- నిధులు మంజూరు కొరకు చేసిన కృషి మరువలేనిది
- కృతజ్ఞతలు తెలిపిన దళిత కుటుంబాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా వుంటుంది : ప్రణవ్

**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్):** దళిత బంధు రెండవ విడత నిధులు రావడానికి కృషి చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు దళితబంధు లబ్ధిదారులు. సోమవారం నాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని, దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా, నేరుగా అమలు చేస్తున్నామని,దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. దీంట్లో భాగంగా డైరీఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.



## ఏఎంసీ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

- బీబీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లీశ్వరి



**మల్యాల, మార్చి 17( నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు అన్ని విధాల ఎంతో మేలు చేస్తుందని మల్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మార్కెట్ కార్యాలయంలో రెండవ సమావేశం చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని మార్కెట్ యార్డ్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి ,యాల్ల స్వామి రెడ్డి ,ముప్పారపు సాగర్ ,ముదాంమల్లేశం, గందె కోటేశ్వర్, పాపిరెడ్డి, మారుతి, సత్యమ్మ, జలంధర్, సెక్రెటరీ వరలక్ష్మి ,సూపర్వైజర్ శ్రీదేవి, పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



**మల్యాల, మార్చి 17 (నినాదం న్యూస్):** అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శనివారం మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేదర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 1న ఎస్సీల వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అదే రోజు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదా లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని అలాగే ఇదివరకు ఇచ్చిన ఉద్యోగాలు నోటిఫికేషన్లు ఎస్సీ ల వర్గీకరణ అమలు అయ్యేలాగా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నలువాల సంజీవ్, అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షుడు మల్యాల ఈశ్వర్, సీనియర్ నాయకులు బెజ్జంకి నరసయ్య, నక్క రాజయ్య ,తోడేటిబాబు, మోత్కుల నరసయ్య, చిర్ర రమేష్ ,ముప్పారపు రవి, బొల్లి కిషన్ ,పోడేటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి నిర్మాణానికై సైదాబాద్‌లో గ్రామసభ

- హాజరైన హుజురాబాద్ ఆర్డీవో జమ్మికుంట తహసీల్దార్



**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో ప్రస్తుతం ఉన్న రైల్వే గేట్ సమీపాన నూతన ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు ఏర్పాటుచేసిన గ్రామసభలో పాల్గొన్న హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు. సోమవారం మధ్యాహ్నం గ్రామంలో గ్రామ ప్రత్యేకాధికారి కే విజేందర్ పంచాయతీ సెక్రెటరీ రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేట బల్లార్శ మధ్యలో నూతన రైల్వే ట్రాక్ నిర్మాణం జరుగుతుంది. గతంలో ఈ ట్రాక్ వద్ద రైల్వే గేటు ఉండేది. ఇప్పుడు దాని స్థానంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మాణానికి రైల్వే శాఖ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రజల అభిప్రాయాలు తీసుకొని ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సంతకాలు చేయడం జరిగిందని గ్రామస్తులు అధికారులు తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొరకు స్థలం కోల్పోతున్న రైతుల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సర్వేయర్ మనోజ్ తో పాటు పలువురు రెవెన్యూ సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్
- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి
- పనులు ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్):** గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని కేంద్రం నిధులతోనే గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు ఉపాధి హామీ పనులు మరుగుదొడ్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి బిజెపి నేత డాక్టర్ శ్రీరాం శ్యామ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి (రంగమ్మపల్లి) గ్రామ పరిధిలోని ఎర్రగట్టు భక్త ఆంజనేయ స్వామి దేవస్థానం, శివాలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ సీసీ రోడ్డు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సీసీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించడం జరిగిందని దీనిని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ సందర్శించి సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,మాజీ జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో సీసీ రోడ్ నిర్మాణాలకు 78 లక్షల రూపాయలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటాయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని బీజేపీ నాయకులు కొనియాడా రు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. గతంలో కూడా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని,కాని కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తోందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. గ్రామాలలో స్మశాన వాటిక నుండి మొదలుకొని పల్లె ప్రకృతి వనం వరకు అనేక నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని వారు గుర్తు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు.నియోజక వర్గ అభివృద్ధికోసం కోట్ల రూపాయల నిధులు ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ పడిదెల సంపత్ రావు, ఉప సర్పంచ్ హేమ శంకర్ సామాజిక కొమురయ్య, నాయకులు నరిగె రాజేందర్, నీలం మహేందర్, నీల,పోచయ్య గట్టు వీరన్న, వెంగళరావు, దుగ్గినాల రవీందర్, నీల సమ్మయ్య, గొర్రె కుమార్,రాజేశ్వరరావు, జిట్ట ప్రభాకర్, ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మార్కెట్ మహిళా సిబ్బందికి చీరల పంపిణీ

- మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న మహిళ సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి హెూలీ పండుగను పురస్కరించుకొని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం సోమవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లా డుతూ హెూలీ పండుగను పురస్కరించుకొని తమ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి మహిళా సోదరిమణులకు చీరలు పంపిణీ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఉత్తర తెలంగాణలోని రెండో స్థానంలో ఉన్న అతిపెద్ద జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తను కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని మహిళ సోదరీమణులకు ఏ సమస్య లున్న తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల సహకారంతో తను మార్కెట్ చైర్మన్ ఉన్నంతకాలం మహిళా సోదరీమణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి సెక్రెటరీ ఎన్ రాజు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమే

- విశ్రాంత జీవితం ప్రశాంతంగా కొనసాగాలి
- ఎంఈఓ మంతెన హేమలత

**జమ్మికుంట, మార్చి 17 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగస్తులకు పదవీ విరమణ అనేది సహజమని, తన శేష జీవితంలో కూడా సమాజ సేవ చేస్తూ పలువురి మన్ననలు పొందాలని మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. సోమవారం స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న జోగు సారంగపాణి పదవీ విరమణ వీడ్కోలు సమావేశము ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అధ్యక్షతన పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఓ మంతెన హేమలత ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత 36 సంవత్సరాలుగా సారంగపాణి విద్యార్థులకు చేసిన సేవలను ఆమె కొనియాడారు. అనంతరం విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ చారి, ఎస్ రమాదేవి , వెంకటేశ్వర్లు ,బీనవేన ఐలయ్య, భాగ్యలక్ష్మి, రమాకుమారి, టి శ్రీనివాస్, వీరాచారి, శ్రీలత , అశోక్ ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో ప్రజలను భాగస్వాములను చేయాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్




**కరీంనగర్, మర్చి 17(నినాదం న్యూస్) :** స్వచ్ఛ్ సర్వేక్షన్ లో నగరపాలక సంస్థ కు మొదటి ర్యాంకు వచ్చేలా కృషి చేస్తూ... ప్రజలను బాగస్వాములను చేయాలని కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ 2024 లో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ లో సోమవారం రోజు మెప్మా ఎస్ హెచ్ జీ మహిళా సంఘ సభ్యులు, సివోలు, సానిటేషన్ జవానులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పరిశుభ్రతతో పాటు తడి, పొడి చెత్త సెగ్రిగేషన్, సిటీజన్ ఫీడ్ బ్యాక్, ఎస్ఎల్బి ఇన్ స్పెక్షన్, డీఆర్ సీసీ, ఆర్ఆర్ఆర్ సెంటర్ల నిర్వహణ, డోర్ టూ డోర్ కలెక్షన్, మరుగు దొడ్ల నిర్వాహణ తదితర అంశాల పై చర్చించి... దిశా నిర్దేశం చేశారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ పోటీలో చేపట్టాల్సిన కార్యక్రమాల పై సలహాలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ఎస్ హెచ్ జీ సమైఖ్యా సంఘాల సభ్యులు, ఆర్పీలు డివిజన్ వారిగా ప్రతి ఇంటిని సందర్శించి స్వచ్ఛ్ సర్వేక్షన్ లో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ ఆప్ ద్వారా స్మార్ట్ ఫోన్ లో సిటీజన్ ఫీడ్ బ్యాక్ చేయిస్తూ, సెగ్రిగేషన్ ప్రక్రియ స్వచ్ఛ్ సర్వేక్షన్ కార్యక్రమాల పై ప్రజలను పూర్తి స్థాయిలో అవగాహన పర్చాలని ఆదేశించారు. వీలైనంత వరకు చెత్త దంపు యార్డుకు వెల్లకుండ చర్యలు తీసుకోవాలని జవానులను ఆదేశించారు. డివిజన్ లలో నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన డీఆర్ సీసీ లు, ట్రిబులార్ సెంటర్ల నిర్వాహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీస్కో వాలన్నారు. ప్రతి ట్రిబులార్, డీఆర్ సీసీ సెంటర్ల వద్ద లాగ్ బుక్ పాటించి...వచ్చే మెటీరియల్ వివరాలను పొందు పరిచేలా చూడాలన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ సర్వే రేపటి నుండి ప్రారంభం అవుతుంది కాబట్టి స్వచ్ఛ్ సర్వేక్షన్ పరంగా చేపట్టాల్సిన అన్ని పారామీటర్స్ కార్యక్రమాల పై జవానులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి రోజు నగరంలో స్వీపింగ్ జరిగేలా చర్యలు తీస్కుంటునే లిట్టర్ బిన్స్, డంపర్ బిన్స్ ఏర్పాటు చేసిన చోట పరిశుభ్రతను పాటించాలని కోరారు. ప్రధానంగా కమర్షియల్ ప్రాంతాల్లో ఉదయం సాయత్రం స్వీపింగ్ చేయాలన్నారు. ప్రతి పబ్లిక్ టాయిలెట్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. 21 వ తేదీన జరిగే బల్క్ వేస్టు ఎక్స్ పో సమావేశానికి హెూటల్స్ రెస్టారెంట్స్ వారు పాల్గొనేలా జవానులు చర్యలు తీస్కోవాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్ అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## చేయూతనిచ్చిన భీష్మ యూత్ క్లబ్ సభ్యులు

**మల్యాల, మార్చి17 (నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన సత్తా లతా భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోగా తను బీడీలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు .అసలే పేద కుటుంబం దీనికి తోడు అనుకోకుండా సోమవారం వేకువ జామున ఆమె నివాసం ఉంటున్న ఇల్లు షార్ట్ సర్క్యూట్తో దగ్ధం కావడంతో ఆమెకు మల్యాల కు భీష్మ యూత్ క్లబ్ సభ్యులు తక్షణ సహాయం కింద రూ :5 వేలు అందించారు.



## మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

- మొలంగూర్ క్రాస్ వద్ద ప్రమాదం
- క్షతగాత్రులను తన సొంత వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**కరీంనగర్, మర్చి 17(నినాదం న్యూస్) :** మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి చలించిపోయాడు.. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్య ను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు..కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియాల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనంతో బలంగా ఢీకొట్టాడు. వివరాల్లోకి వెళితే శంకరపట్నం మండలం మొలంగురు గ్రామానికి చెందిన దండు కొము రయ్య 55. మొలంగూరు నుండి హుజూరాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో మొలంగూర్ పెట్రోల్ బంకు ఎదురుగా రాజీవ్ రహదారి పైన పెద్దపల్లి నుండి వరంగల్ వెళుతున్నటువంటి రాయల్ ఎన్ఫీల్డ్ డేనియల్ దండు కొమురయ్య బైకును వెనుక నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు, కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి , క్షతగాత్రులను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..



నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం | తెలంగాణ
18 మార్చి 2025
www.ninadam.co.in

## వేసవిలో ఈ పండ్లు తింటే.. గుండెకు చాలా మంచిది..


**-షుగర్ మీ కంట్రోల్‌లో..!**



.డయాబెటిస్ బాధితులు ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తప్పని సరిగా తీసుకోవాలి. వీరు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. మధుమేహం ఉన్నవారి రక్తంలో చక్కెర స్థాయిలు తరచూ తక్కువగా, ఎక్కువగా ఉండటం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటారు.

.కానీ, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..వేసవిలో షుగర్ బాధితులు వారి చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచే కొన్ని పండ్లను తినమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ప్రత్యేకమైన పండును తీసుకోవడం వల్ల చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. అది ఫాల్సా..

.ఫాల్సా.. ఒక రుచికరమైన తీపి పండు. ఇందులో విటమిన్లు, పొటాషియం, ఖనిజాలు, మెగ్నీషియం, భాస్వరం వంటి పోషకాలు ఉంటాయి. పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫాల్సాలో కాల్షియం, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు కూడా ఉన్నాయి, ఇవి అనేక ఇతర విధాలుగా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రక్తహీనతతో బాధపడేవారికి ఫాల్సా పండు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఫాల్సా శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. విటమిన్ సి లోపాన్ని తీరుస్తుంది. ఇది రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను సమానంగా ఉంచుతుంది.ఇది మధుమేహ రోగులకు చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. ఈ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమానంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిని ఈ పండ్లు నియంత్రిస్తాయి. బ్లడ్ షుగర్ లెవెల్‌ను చక్క బెట్టడానికి ఇది బెస్ట్ ఆప్షన్. తద్వారా డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇందులో శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అంతే కాదు, ఫల్సాలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం, గ్యాస్ వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా మెరిసేందుకు సహాయ పడుతుంది. వృద్ధాప్య ఛాయలను నెమ్మదిస్తుంది. విటమిన్ సి ఉండటం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి ఎక్కువ అవుతుంది. చర్మం మెరుస్తుంది. ఇందులో కొవ్వును తగ్గించే గుణాలు ఉన్నాయి. శరీరంలోని ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకుంటే గుండెకు మేలు. ఫాల్సాను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుంది. కూల్‌గా, సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. హీట్ నుంచి ఇన్‌స్టెంట్ రిలీఫ్ వస్తుంది. ఈ పండ్లు తినడం వల్ల ప్రోటీన్లతో పాటు పొటాషియం కూడా అందుతుంది. ఇవి కండరాల ఆరోగ్యానికి అవసరం.



# మద్యం మానేస్తే కొలెస్ట్రాల్ పెరుగుతుందా?



**.మద్యపానం ఆరోగ్యానికి హానికరం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ కొన్ని పరిశోధనలు మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నాయి. అయితే ఇప్పుడు మరో కొత్త అధ్యయనం కొత్త చర్చకు దారితీసింది.మద్యం సేవించడం మానేసిన వారిలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తక్కువగా ఉంటాయని పరిశోధనలో వెల్లడైంది. జపాన్‌లో జీవనశైలిపై 10 సంవత్సరాల పాటు నిర్వహించిన అధ్యయనంలో మద్యం సేవించడం మానేసిన వారిలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని, మంచి కొలెస్ట్రాల్ తక్కువగా ఉన్నాయని తేలింది. మద్యం సేవించడం తాగుతున్న వారి కంటే మానేసిన వారిలో (అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్) లేదా మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని తేలింది. అయితే దీనిపై మరింత అధ్యయనం చేయవల్సి ఉందని నిపుణులు అంటున్నారు.**

ఈ అధ్యయనం ఇంకా చివరి దశకు చేరుకోలేదని, భవిష్యత్తులో దీనిపై పరిశోధనలు అవసరమని అమెరికాలోని టోక్యో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, హార్వర్డ్ మెడికల్ స్కూల్ పరిశోధకులతో సహా జపనీస్ పరిశోధకులు వెల్లడించారు. అక్టోబర్ 2012 నుంచి అక్టోబర్ 2022 వరకు దాదాపు 57,700 మందిపై సెంటర్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో నిర్వహించిన 3.2 లక్షలకు పైగా వార్షిక ఆరోగ్య పరీక్షల్లో ఈ విషయం వెల్లడైనట్లు తెలిపారు.

**మద్యపానం చేసేవారిలో మంచి కొలెస్ట్రాల్**

.ది జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోసియేషన్ నెట్‌వర్క్ ఓపెన్‌లో ప్రచురించబడిన ఈ పరిశోధనలో.. మద్యం తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కొద్దిగా మెరుగుపడతాయని తేలింది. కానీ ఈ అలవాటు మానేసిన తర్వాత మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గాయని పేర్కొంది.అయితే ఆల్కహాల్ ఈ ప్రభావాలకు కారణమవుతుందనీ అధ్యయనం నేరుగా నిరూపించలేదు. కానీ కొలెస్ట్రాల్‌ను నిర్వహించడానికి ఆల్కహాల్ అలవాట్లను మార్చుకున్న తర్వాత లిపిడ్ ప్రొఫైల్‌లను పర్యవేక్షించాలని పరిశోధకులు సూచిస్తున్నారు. మద్యం సేవించడం మానేయడం వల్ల ఎల్‌డిఎల్-సి పెరుగుతుందని, అదే తరచూ మద్యపానం చేసే వారితో పోలిస్తే హెచ్‌డిఎల్-సి స్థాయిలు తగ్గుతున్నట్లు వారు తెలిపారు. మద్యం సేవించడం ప్రారంభించడం వల్ల మంచి కొలెస్ట్రాల్‌లో కొంత మెరుగుదల కనిపించవచ్చు. కానీ మద్యం మానేయడం వల్ల పెద్దగా మార్పు కనిపించకపోవచ్చని అంటున్నారు.

**మరింత అధ్యయనం అవసరం.. ఇదే తుది వాదన కాదు**

.కెనడాలోని విక్టోరియా విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్త, ప్రధాన పరిశోధకుడు టిమ్ స్టాక్‌వెల్ ప్రకారం.. మద్యం సేవించడం కొనసాగించే వ్యక్తులు సాపేక్షంగా ఆరోగ్యంగా ఉన్నారని ఫలితాలు చూపిస్తున్నాయి. జనవరి 2023లో ప్రపంచ ఆరోగ్య సంస్థ ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో మద్యం వినియోగం విషయానికి వస్తే, ఆరోగ్యాన్ని ప్రభావితం చేయని సురక్షితమైన మొత్తం ఏదీ లేదని మరియు మరింత అధ్యయనం అవసరమని పేర్కొంది.



## సిగరెట్లు తాగితే ఎందుకు మజా వస్తుందో తెలుసా?



.ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, చెడు జీవనశైలి కారణంగా నేటి యువత మానసిక ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది. ఆఫీసుల్లో పని ఒత్తిడి, వ్యక్తిగత జీవితాల్లోని సమస్యల కారణంగా ప్రజలు మానసికంగా సతమతమవుతున్నారు. ఇది మనకు తెలియకుండానే క్రమంగా ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని అధ్యయనాలు సైతం నిరూపిస్తున్నాయి. ఇలాంటి వారు మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి సిగరెట్లకు అలవాటుపడుతుంటారు. ఈ రకమైన నిరంతర ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. ఎందుకంటే కొంతమంది రోజుకు 5-7 సిగరెట్లు తాగుతారు. మరికొందరు 10 కంటే ఎక్కువ సిగరెట్లు తాగుతారు. మరి సిగరెట్లు కాల్చడం వల్ల నిజంగా మానసిక ఒత్తిడి తగ్గుతుందా? దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం..నిజానికి, సిగరెట్లు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ అవి అలవాటుగా మారిన తర్వాత, వాటిని వదులుకోవడం అంత సులువు కాదు. దీనికి కారణం సిగరెట్లలోని నికోటిన్. ఇది మెదడుపై ప్రభావం చూపుతుంది. సిగరెట్ తాగినప్పుడు, నికోటిన్ శరీరంలో డోపమైన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఆనందాన్ని కలిగిస్తుంది. అందుకే ఒక వ్యక్తి సిగరెట్ కాల్చిన తర్వాత కొన్ని క్షణాలు సంతోషంగా, సంతృప్తిగా ఉంటాడు. కానీ నికోటిన్ ప్రభావాలు తగ్గడం ప్రారంభించిన వెంటనే ఆ వ్యక్తి మళ్ళీ అశాంతి, మానసిక ఒత్తిడికి గురవుతాడు.

**.సిగరెట్లు తాగడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందా?** మానసిక వైద్యుడు డా. ఆస్తిక్ జోషి ఏం చెబుతున్నాడంటే.. సిగరెట్ తాగడం వల్ల కొంత సమయంపాటు మంచి అనుభూతి కలుగుతుందనేది వాస్తవమే. కానీ ఇది ఆరోగ్యానికి హానికరం. అంతేకాకుండా సిగరెట్లు కాల్చే అలవాటు క్రమంగా మానసిక ఒత్తిడిని పెంచుతుంది. ఎందుకంటే నికోటిన్‌ను దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల శరీరంలోని హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది ఆందోళన, నిరాశ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని ఆయన అన్నారు.

**.ధూమపానం ఎందుకు సులువుగా వదలలేరంటే..?** సిగరెట్లలోని నికోటిన్ వ్యసనంగా మారుతుంది. అందువల్ల చాలా కాలంగా ధూమపానం చేస్తున్నవారికి దానిని మానేయడం అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. ధూమపానం మానేయడానికి ప్రయత్నించినప్పుడు, శరీరంలో నికోటిన్ లోపం ఏర్పడుతుంది. దీని కారణంగా చిరాకు, కోపం, అనేక ఇతర లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో వారు ధూమపానం మానేయాలనుకున్నా మానలేరు. ఇందుకు వైద్యుల వల్ల చికిత్స తీసుకుంటే వేగంగా మానేయవచ్చు.

**మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఇలా చేయండి**

రోజువారీ నడక, వ్యాయామం లేదా ఏదైనా శారీరక శ్రమ చేయాలి

లోతైన దీర్ఘ శ్వాస మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. నిద్ర లేవడానికి, పడుకోవడానికి సరైన సమయం నిర్ణయించుకోవాలి. దీన్ని రోజూ అనుసరించాలి. పగటిపూట బాగా నిద్రపోవాలి. స్నేహితులు, కుటుంబ సభ్యులతో మాట్లాడాలి. మీ సమస్యలను పంచుకోవాలి. ఖాళీ సమయంలో పుస్తకాలు చదవాలి. లేదా మీకు ఇష్టమైన పనులు చేయడానికి ప్రయత్నించాలి.

## మార్కెట్

### అమెజాన్-ఫ్లిప్‌కార్ట్‌లో నకిలీ ఉత్పత్తులు..

**బీఐఎస్ దాడులు.. వేలాది వస్తువులు సీజ్!**




భారతదేశంలో నకిలీ, ప్రామాణికం కాని ఉత్పత్తుల అమ్మకాలను నిషేధించడానికి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) కీలక అడుగు వేసింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల గిడ్డంగులపై దాడులు చేసి వేలాది ధృవీకరించని ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది, ప్రభుత్వం ప్రకారం, వినియోగదారులకు సురక్షితమైన, ధృవీకరించని ఉత్పత్తులను అందించే లక్ష్యంతో ఈ చర్య తీసుకుంది.

**ఏ నగరాల్లో దాడులు జరిగాయి?**

మార్చి 7న లక్నో, గురుగ్రామ్, ఢిల్లీలోని ఈ-కామర్స్ గిడ్డంగులపై దాడులు నిర్వహించిందని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో తెలిపింది. లక్నోలోని అమెజాన్ గిడ్డంగి నుండి 215 బొమ్మలు, 24 హ్యాండ్ బ్లెండర్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని బీఐఎస్ సర్టిఫికేషన్ లేకుండా విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 2025లో గురుగ్రామ్‌లోని అమెజాన్ గిడ్డంగిపై జరిగిన దాడిలో 58 అల్యూమినియం ఫాయిల్స్, 34 మెటాలిక్ వాటర్ బాటిళ్లు, 25 బొమ్మలు, 20 హ్యాండ్ బ్లెండర్లు, 7 పివిసి కేబుల్స్, 2 ఫుడ్ మిక్సర్లు, 1 స్పీకర్‌ను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఫ్లిప్‌కార్ట్ గురుగ్రామ్ గిడ్డంగి (ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్)పై జరిగిన దాడిలో సర్టిఫికెట్లు లేని 534 స్టెయిన్‌లెస్ స్టీల్ బాటిళ్లు, 134 బొమ్మలు, 41 స్పీకర్లు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో టెక్విజన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ధృవీకరించని ఉత్పత్తులు సరఫరా చేస్తున్నట్లు తేలింది. దీని తరువాత ఢిల్లీలోని టెక్విజన్ రెండు గిడ్డంగులపై దాడులు నిర్వహించింది. అక్కడ నుండి 7,000 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 4000 ఎలక్ట్రిక్ ఫుడ్ మిక్సర్లు, 95 ఎలక్ట్రిక్ రూమ్ హీటర్లు, 40 గ్యాస్ స్టవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులలో డిజిస్మార్ట్, యాక్టివా, ఇనల్సా, సెల్లో స్విఫ్ట్, బటర్‌ఫ్లై వంటి బ్రాండ్లు ఉన్నాయి.

**ఈ చర్య ఎందుకు తీసుకుంది?**

బీఐఎస్ చట్టం, 2016 ప్రకారం.. అన్ని వినియోగదారు ఉత్పత్తులు ధృవీకరించడం తప్పనిసరి. కానీ ధృవీకరించని ఉత్పత్తులు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, మైంత్రా, బిగ్‌బాస్కెట్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో నిరంతరం అమ్ముడవుతున్నాయి.

# సన్‌రూఫ్ కార్లంటే ఇష్టమా..?

**తక్కువ ధరలో టాప్ ఫీచర్లు ఉన్న కార్లు ఇవే..!**



హ్యుందాయ్ క్రెటా భారత మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన కాంపాక్ట్ ఎస్‌యూవీగా ఉంది. క్రెటా 2024లో ఫేస్లిఫ్ట్ పొందగా ఇటీవల కంపెనీ క్రెటా లైనప్‌ను కొత్త ఫీచర్లు, వేరియంట్లతో అప్డేట్ చేసింది.2025 అప్‌డేట్‌తో క్రెటా లైనప్ కొత్త ఈఎక్స్(ఓ) ట్రిమ్ లెవల్స్‌లో క్యాబిన్ కోసం పనోరమిక్ సన్‌రూఫ్, ఎల్ఈడీ రీడింగ్ లైట్లు ఉన్నాయి. ఈ కారు పెట్రోల్ ఆప్షన్ ధర రూ.12.97 లక్షలు, డీజిల్ వేరియంట్ ధర రూ.14.56 లక్షలుగా ఉంది.కియా సైరోస్ సబ్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కారు. రూ.9 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. అయితే రూ.11.50 లక్షల్లో అందుబాటులో ఉండే సైరోస్ వేరియంట్ పనోరమిక్ సన్‌రూఫ్‌తో వస్తుంది. సైరోస్ హెచ్‌టీకే ప్లస్ వైర్లెస్ ఫోన్ కనెక్టివిటీతో 12.30 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, డైనమిక్ గైడ్ లైన్స్‌తో రివర్స్ కెమెరా, పవర్-అడ్జస్టబుల్ మిర్రర్లు, విండోస్, రియర్ ఏసీ వెంట్స్, డోర్ కర్టెన్లు, ఫోర్ టైప్-సీ యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్టలతో పాటు రియర్ రిక్లైనింగ్ సీట్లతో ఆకట్టుకుంటుంది.మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ టాప్ ఎండ్ %ూా%ఎక్స్7 వేరియంట్లు పనోరమిక్ సన్‌రూఫ్‌తో లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ.12.57 లక్షలు, ఎక్స్-షోరూమ్. సన్‌రూఫ్‌తో పాటు సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ ఇన్ఫోటైన్మెంట్, ఇన్స్టుమెంట్ క్లస్టర్ కోసం రెండు 10.25 అంగుళాల డిజిటల్ డిస్ ప్లేలతో ఈ కారు ఆకట్టుకుంటుంది. వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో, వైర్డ్ ఆపిల్ కార్ ప్లే ఈ కారు ప్రత్యేకత. స్మార్ట్‌ఫోన్ ఇంటిగ్రేషన్ కోసం మహీంద్రా అడ్రినోక్స్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌తో వస్తుంది. డిస్‌ప్లేలతో పాటు వాహనంలో డ్యూయల్ జోన్ క్లైమేట్ కంట్రోల్, సిక్స్ స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్, మల్టీ ఛార్జింగ్ పాయింట్లు, కూల్డ్ గ్లోబ్బాక్స్ వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి.2021లో లాంచ్ అయిన ఎంజీ ఆస్టర్ ఇటీవల కొత్త ఫీచర్లు, అప్‌డేటెడ్ వేరియంట్స్‌తో సరికొత్తగా వస్తుంది. ఎంజీ రెండో బేస్ మోడల్ అయిన షైన్ వేరియంట్ నుంచి ఆస్టర్ ప్యాకేజీలో పనోరమిక్ సన్‌రూఫ్‌తో వస్తుంది. ఆస్టర్ షైన్ ఎక్స్-షోరూమ్ ధర రూ.12.48 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్‌తో వచ్చే షైన్ వేరియంట్లో ఆరు స్పీకర్ల ఆడియో సెటప్ కూడా ఉంది. ఎస్‌యూవీ విభాగంలో టాటా కర్వ్ తన మార్క్‌ను చూపుతుంది. ఈ విభాగంలో టాటా కర్వ్ కూ పే ఎస్‌యూవీ డిజైన్‌తో పాటు ఫీచర్ రిచ్ ప్యాకేజీని కలిగి ఉంది. ప్యూర్ ప్లస్ ఎస్ ట్రిమ్ లెవల్. ఇది బేస్ వేరియంట్ నుంచి మూడో కారుగా ఉంది. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ.11.87 లక్షలుగా ఉంది. పనోరమిక్ సన్‌రూఫ్‌తో వచ్చే ఈ కారు అమ్మకాల్లో కొత్త రికార్డులను సృష్టిస్తుంది. ఆండ్రాయిడ్ ఆటో,, ఆపిల్ కార్ ప్లేతో కూడిన 17.78 సెం.మీ టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, క్రూయిజ్ కంట్రోల్, ఫుల్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్, ఫోర్ స్పీకర్ ఆడియో సిస్టమ్ వంటి ఫీచర్లు ఈ కారు ప్రత్యేకతలుగా ఉన్నాయి.

## జియో యూజర్లకు బంపర్ ఆఫర్

**-కేవలం రూ.299తో 90 రోజుల హాట్‌స్టార్**

భారతదేశంలో ఐపీఎల్ ప్రారంభం కానుంది. దేశంలో క్రికెట్ ఫీవర్ తారాస్థాయికి చేరుకుంది. దేశంలో ఐపీఎల్ దాదాపు 2 నెలల పాటు కొనసాగుతుంది. ఐపీఎల్ మార్చి 22 నుండి ప్రారంభమై మే 25 వరకు కొనసాగుతుంది.అందుకే టెలికాం కంపెనీలు ఐపీఎల్‌ను దృష్టిలో ఉంచుకుని డేటా ప్లాన్‌లను తీసుకువస్తున్నాయి. అభిమానుల కోసం జియో ఒక ప్రత్యేక ఆఫర్‌ను ప్రారంభించింది. దీని కారణంగా ఈ క్రికెట్ సీజన్ మునుపటి కంటే మరింత ఉత్సాహంగా ఉండబోతోంది. ఇప్పటికే ఉన్న, కొత్త జియో సిమ్ కస్టమర్లు రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ ప్లాన్‌లపై చాలా ప్రయోజనాలను పొందుతారు. ఇందులో 90 రోజుల ఉచిత జియోహాట్‌స్టార్, 50 రోజుల ఉచిత జియోఫైబర్/ఎయిర్‌ఫైబర్ ట్రయల్ ఉన్నాయి.

**జియో కొత్త ఆఫర్‌లో మీకు ఏం లభిస్తుంది?**

1. 90 రోజుల ఉచిత జియో అందించే ఈ ఆఫర్‌లో కస్టమర్లు తమ మొబైల్ లేదా టీవీలో 4 క్వాలిటీలో క్రికెట్ మ్యాచ్‌లను చూడవచ్చు. అది కూడా మొత్తం 90 రోజులు పూర్తిగా ఉచితం.
2. 50 రోజుల ఉచిత JioFiber/AirFiber ట్రయల్ జియోఫైబర్, జియోఎయిర్ ఫైబర్ 50 రోజుల ఉచిత ట్రయల్ అందుబాటులో ఉంటుంది. తద్వారా కస్టమర్‌లు సూపర్‌ఫాస్ట్ ఇంటర్నెట్, 4 స్ట్రీమింగ్ ఉత్తమ అనుభవాన్ని ఆస్వాదించవచ్చు. ఇందులో 800o టీవీ ఛానెల్‌లు, 11o యాప్‌లు, అపరిమిత వైఫై ఉన్నాయి.

**ఈ ఆఫర్ ఎలా పొందాలి?**

ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి కస్టమర్లు మార్చి 17 మార్చి 31, 2025 మధ్య జియో సిమ్‌ను కొనుగోలు చేయాలి. వారి ప్రస్తుత జియో నంబర్‌ను రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ చెల్లించి రీఛార్జ్ చేసుకోవాలి.

**ప్రస్తుత జియో కస్టమర్లు రూ. 299 రీఛార్జ్ చేసుకుంటే రోజుకు 1.5 డేటా:** కొత్త జియో కస్టమర్లు - రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ ప్లాన్‌తో కొత్త జియో సిమ్ కొనండి.

## రాకెట్‌లా దూసుకెళ్తున్న బంగారం ధరలు

**పెట్టుబడి విషయంలో నీలినీడలు**

ఇటీవల బంగారం ఔన్సుకు 3,000 డాలర్ల మార్కును దాటింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక అనిశ్చితి, వాణిజ్య ఉద్రిక్తతలు యూఎస్ వడ్డీ రేటు అంచనాల నేపథ్యంలో బంగారం ధర వేగంగా పెరుగుతుంది.ఈ సంవత్సరం బంగారం ఇప్పటికే 13 ఆల్ టైమ్ గరిష్టాలను తాకింది. వరుసగా రెండో వారం కూడా దాని పెరుగుదల కొనసాగుతుంది. ద్రవ్యోల్బణ ఆందోళనలు, ఫెడరల్ రిజర్వ్ విధానాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మిశ్రమం ఈ పెరుగుదలకు దారితీస్తోంది. ఇటీవలి సానుకూల ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ మార్కెట్ అస్థిరత కారణంగా బంగారం ఆకర్షణ బలంగా ఉంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేశాయి. ఇటీవల ట్రంప్ యూరప్ నుంచి మద్యం దిగుమతులపై 200 శాతం సుంకం విధించనున్నట్లు హెచ్చరించారు. ఇది ప్రపంచ వాణిజ్య అంతరాయాల గురించి ఆందోళనలను పెంచింది. దీంతో ఆ ప్రభావం బంగారంపై పడడంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మార్కెట్ పరిస్థితులు నాటకీయంగా మారకపోతే భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు గణనీయంగా తగ్గడం లేదా స్టాక్ మార్కెట్ వృద్ధి కొనసాగితే బంగారం ధర పెరుగుతూనే ఉంటుంది. చారిత్రాత్మకంగా బంగారం కొత్త ధరలను చేరుకున్న తర్వాత అది గణనీయంగా తగ్గకుండా దాని విలువను నిలుపుకుంటుంది. రాబోయే నెలల్లో ఔన్సుకు 3,500 డాలర్ల వరకు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో బంగారం ధరలు ఉన్నప్పటికీ బంగారం ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా నమ్మకమైన పెట్టుబడిగా ఉంటుంది. స్టాక్ మార్కెట్ అస్థిరతతో పాటు ఆర్థిక అనిశ్చితి నుంచి తమ సంపదను రక్షించుకోవాలని చూస్తున్న పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారంలో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. ఆర్థిక నిపుణులు సాధారణంగా మీ పోర్ట్‌ఫోలి యోలో 10 శాతం కంటే ఎక్కువ బంగారా నికి కేటాయించకూడదని సిఫార్సు చేస్తున్నారు. లిక్విడ్ క్యాష్ అవసరం ఎక్కువగా ఉన్న పాత పెట్టుబడిదారులకు ఈ శాతం ఇంకా తక్కువగా ఉండవచ్చు.

## డిపాజిట్లపై మంచి వడ్డీ రేట్లు అందించే బ్యాంకులేవో తెలుసా?



ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు భారతదేశంలో అత్యంత సురక్షితమైన పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా పరిగణిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు అనేవి బ్యాంకులో నిర్దిష్ట కాలానికి ఏకమొత్తం పెట్టుబడులు.ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో డిపాజిటర్ ఖాతా తెరిచే సమయంలో నిర్ణయించిన స్థిర రేటుకు వడ్డీని పొందుతారు. లబ్ధిదారులకు వారి ప్రాధాన్యత ప్రకారం.. నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక లేదా వార్షికంగా సంపాదించే వడ్డీని పొందే అవకాశం అందిస్తుంది. టర్మ్ డిపాజిట్‌లను ఫిక్స్‌డ్ డిపాజిట్లు అని కూడా అంటారు.ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు స్టాక్ మార్కెట్‌కు సంబంధించినవి కావు. అలాగే స్థిర వడ్డీ రేటును సంపాదించాలనుకునే, ఎటువంటి రిస్క్ తీసుకోకూడదనుకునే వారికి ఇవి బాగా సరిపోతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేటు కాలపరిమితిపై ఆధారపడి ఉంటుంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లు ప్రజాదరణ పొందాయి. ఎందుకంటే రాబడికి హామీ ఇస్తుంది. అలాగే మూలధన నష్టానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. పొదుపు ఖాతాలతో పోలిస్తే ఎఫ్‌డీలు మెరుగైన వడ్డీ రేటును అందిస్తాయి. అనేక బ్యాంకులు పన్ను ఆదా చేసే ఎఫ్‌డీలను అందిస్తాయి. ఇవి పన్నులను ఆదా చేయడంలో ప్రజలకు సహాయపడతాయి. ఎఫ్‌డీ ఖాతా తెరిచినప్పుడు డిపాజిటర్లు ముందుగా నిర్ణయించిన కాలానికి నిర్దిష్ట మొత్తంలో డబ్బును పెట్టుబడి పెట్టాలి. డిపాజిట్ మెచ్యూరిటీ వరకు డిపాజిట్ చేసిన డబ్బును ఉపసంహరించుకోకుండా ఖాతాదారులు నిర్ధారించుకోవాలి. పెట్టుబడిదారుడి ప్రాధాన్యతను బట్టి 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు అనేక పెట్టుబడి కాలాలను రుణదాతలు అందిస్తారు.భారతదేశపు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన ఐదేళ్ల ఎఫ్‌డీ స్కీమ్‌లో సాధారణ పౌరులకు 6.5 శాతం, సీనియర్ సిటిజన్లకు 7 శాతం వడ్డీని అందిస్తోంది.దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన బ్యాంక్ అందించే ఎఫ్‌డీ ప్లాన్‌లు, ఐదేళ్ల టర్మ్ డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 7 శాతం రాబడిని, సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం రాబడిని నిర్ధారిస్తాయి.ఐసీఐసీఐ బ్యాంక్ ఐదేళ్ల ఎఫ్‌డీ పథకానికి తన రెగ్యులర్ కస్టమర్లకు 7 శాతం వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం వడ్డీని అందిస్తుంది.ఫెడరల్ బ్యాంక్ కూడా కస్టమర్లను ఆకర్షించడానికి ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. ఈ బ్యాంక్ ఐదు సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ కస్టమర్లకు 7.1 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.6 శాతం వడ్డీని అందిస్తోంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రెగ్యులర్, సీనియర్ సిటిజన్లకు ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వరుసగా 6.8 శాతం, 7.4 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.బ్యాంక్ ఆఫ్ బరోడా: ఈ ప్రభుత్వ బ్యాంకు తన రెగ్యులర్, సీనియర్ సిటిజన్లకు ఐదేళ్ల పథకంపై వరుసగా 6.8 శాతం, 7.4 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది.

# ఉచిత ఆర్మీ శిక్షణ కోరకు దరఖాస్తు చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, మార్చి-17(నినాదం న్యూస్):**
అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన సందర్భంగా ఆర్మీ ఉద్యోగం కొరకు సన్నద్ధ మయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు, దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత శిక్షణ కోసం సెలక్షన్ ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి, అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం , వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.అగ్నిపద్ రాత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి ఇవ్వడం జరుగుతుందని,ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమే ఉంటుందని అన్నారు.అభ్యర్థులకు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు చేసుకున్న ఫారం తో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని,వివరాలకు 9440167222, 83330 44460,95736 88952 నెంబర్లలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

## -కలెక్టర్ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,మార్చి 17 (నినాదం న్యూస్):**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలానికి చెందిన ఎం. అంజమ్మ,సుల్తాన్ పూర్ గ్రామ శివారులో తన తండ్రికి 10 గుంటల వ్యవసాయ భూమి ఉందని,తన తండ్రి మరణించినందున ఆ భూమిని ధరణి లో తన పేరు పై చేర్చి పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ, దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ ఎలిగేడు కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఏ.శంకరవ్వ తమ గ్రామంలో ప్రాజెక్టు కింద ముంపుకు గురైందని, ఆడపిల్లల కూలి వేతనం ప్యాకేజ్ ఇప్పించాలని కోరుతూ,దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇంటర్ పరీక్షలకు 96.4 శాతం విద్యార్థులు హాజరు

## -ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి, మార్చి-17 (నినాదం న్యూస్):**
నేడు జిల్లాలో జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 96.4 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్ / ఎక్నామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఈ పరీక్షకు విద్యార్థిని విద్యార్థులు 5500 మంది హాజరు కావాల్సి ఉండగా,5304 మంది హాజరు కాగా,196 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,ఈ రోజు 96.4 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని,ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# గోదావరి గోసకు కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


## -కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరవు

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గోదావరిఖని మార్చి 17 (నినాదం న్యూస్) :**
వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీల్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గోదావరి తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180కిలో మీటర్ల మహా పాదయాత్ర కొనసాగనుందని తెలిపారు. రామగుండంలో అగ్గి రాచుకుంటుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు.ఈ మహా పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరించుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15రిజర్వాయర్లు, 19సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించారని అన్నారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.పాదయాత్ర కు రూపకల్పన చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# సీఎం, రాష్ట్ర మంత్రుల, ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

## -కృతజ్ఞతలు తెలిపిన గాంధీనగర్ కాలనీ వాసులు



**సుల్తానాబాద్, మార్చి 17 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్ద పల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ చిత్రపటాలకు సోమవారం గాం ధీనగర్ లోని గాంధీనగర్ విగ్రహం వద్ద గాంధీనగర్ కాలనీవాసులు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్లం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్, బ్రహ్మశ్రీ వేద పండితులు చిలుమోజు వీరాచారి తదితరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరా లుగా గాంధీనగర్ లోనే సర్వే నంబర్ 909ఆ, 90 1/1, 902/2 సర్వే నంబర్లు రిజిస్ట్రేషన్ కాక గాం ధీనగర్ గృహ యజమానులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి యొక్క ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక ఇండ్లు అమ్ముకుందామన్నా కూడా అమ్ముకోలేని పరిస్థితిలో గృహ యజమా నులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాం ధీనగర్ ఇళ్ల స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్ పరిస్థి తిని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ , మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి గాంధీనగర్ యొక్క రిజిస్ట్రేషన్ నంబర్లు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా ఎంతో కృషి చేశారు. గాంధీనగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నయ్య గౌడ్ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా ఏ నలేని కృషి చేశాడు. సందర్భంగా గాంధీ నగర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్జీలు ఇచ్చాం.. ఆలకించండి

## ప్రజావాణికి వినతుల వెల్లువ



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 17(నినాదం న్యూస్):**
మండల స్థాయిలో పరిష్కారం కానటువంటి సమస్యలను జిల్లా స్థాయిలో పరిష్కరించుకుం టామనే ఆశతో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు 'ప్రజా వాణి'కి హాజరవుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను కలెక్టర్ కుమార్ దీపక్ స్వీకరించారు. దరఖాస్తులను సత్వరమే పరిష్క రించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలన చేసి అర్హులైన వారికి వెంటనే న్యాయం చేయాలన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ దరఖాస్తుదారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు. పెండింగ్లో వున్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరి ష్కరించాలని ఆదేశించారు. జైపూర్ మండలం గుత్తదార్ పల్లి గ్రామస్తులు తమ గ్రామంలోని ఇండ్లు శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు క్రింద కోల్పోయామని, నష్టపరిహారం రావలసినవారికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన పూజారి బక్కమ్మ తన భర్త పేరిట ఉన్న ఇంటిని ఆయన మరణానంతరం తన పెద్ద కుమారుడు తమకు ఎలాంటి సమాచారం లేకుండా తన పేరిట మార్చుకున్నాడని, ఇట్టి మార్పును రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి లింగాల గ్రామస్తులు తమ గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామ యువత పెడదారి పడుతున్నారని, ఈ విషయంపై విచారించి గుడుంబా, మద్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన భోజనపు సురేందర్ నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ గతంలో దరఖాస్తు చేసుకున్నారని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా తాను పుట్టుకతో నిరుపేద దివ్యాంగుడిని అని, ఎస్.ఎస్.సి. పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి. కార్మికులకు అందిస్తున్న వేతనాలను జి. ఓ. ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు అందించాలని కోరారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ వ్యవసాయ భూములలో బోరు బావి ఏర్పాటు చేయాలని, బోర్ డ్రిల్లింగ్ అయిన రైతుల సంబంధిత భూములలో మోటార్లు బిగించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

### 3 సార్లు వచ్చాం.. పరిష్కరించట్లేదు : కృష్ణ



తేజ (18), రాజీవ్ నగర్, మంచిర్యాల. నేను పుట్టుక నుంచి వికలాంగుడిని. నాకు 6 నెలలుగా వికలాంగుల పింఛన్ ఆగిపోయింది. సదరం సర్టిఫికెట్ రెన్యువల్ లో చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. దీంతో ఆలస్యం కారణంగా పింఛన్ నిలిపివేయబడింది. కలెక్టర్ గారు స్పందించి నాకు పింఛను వచ్చేలా చర్యలు తీసుకోగలరు.

### ఎన్నికల విధులు డబ్బులు చెల్లించాలి



క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన 9 మంది సిబ్బంది ఎంపీ ఎలక్షన్లో వారం రోజులపాటు విధులు నిర్వహించారు. డబ్బులు ఇవ్వాలని అధికారులకు తెలిపిన నెలలు గడిచిన ఇవ్వడం లేదు.

-రంజిత్ కుమార్, సిఐటియు కార్యదర్శి

# కంటిన్యూస్ మైనర్ యంత్రం ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్

## -హాజరైన బి.వెంకటయ్య



**8ఇంక్లైన్ కాలనీ, 17 మార్చి నినాదం న్యూస్ :**
గత మూడు నెలలుగా మరమత్తుల నిమిత్తం వకీల్ పల్లి భూగర్భ గని నుండి బయటకు వచ్చిన కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని మరమత్తులు పూర్తి చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి గనిలోనికి పంపించే కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి బొగ్గు ఉత్పత్తి నిమిత్తం యంత్రాన్ని గనిలోనికి పంపించారు. ఈ సంవత్సరం కంటిన్యూస్ మైనర్ యంత్రానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు పూర్తి చేసుకొన్న తరువాత మరమత్తులు చేయడం జరిగిందని, ఇప్పటి నుండి మూడు సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ బి.వెంకటయ్య గారు అన్నారు. యువ ఉద్యోగులు డీజిగ్నేషన్ ఉద్యోగాలు చేయడానికి ముందుకు రావడం లేదని ఇదే పునరావృతం అయితే భావిషత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని వారు అన్నారు. సంస్థ ముందుకు సాగలంటే విధ్యావంతులైన యువ ఉద్యోగులు అన్నీ రకాల పనుల పట్ల అవగాహన పెంచుకుంటూ పనిలో మెళకువలు నేర్చుకుంటూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని వారు కోరారు. భావిషత్తులో మహిళా ఉద్యోగుల భాధ్యత ఎంతో పెరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జిఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవికిరణ్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, గని రక్షణ అధికారి రామ్ కుమార్, సర్వేయర్ రైమత్‌అలీ, డివైపిఎం శ్యామ్ ప్రసాద్ జాయ్ సంస్థ ప్రతినిధి హామిత్, యునియాన్ నాయకులు ఎల్.ప్రకాష్, అన్నారావ్, తిరుపతి, పిట్ సెక్రెటరీ బొట్ట సంపత్ మరియు వకీల్ పల్లి గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని మార్చి 17(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ముత్తారం మండలంలోని వనిజపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ వైద్య చికిత్సకు సంబంధించి 2 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మొగిలి ప్రవీణ్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.


# ధాన్యం వేలం డబ్బులను మిల్లర్లు జమ చేయాలి

## -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్):**
యాసంగి ధాన్యం వేలం సోమ్ము ప్రభుత్వానికి సకాలంలో జమ చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో.ధాన్యం సోమ్ము జమ పై రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,2022-23 యాసంగి ధాన్యం పంటను ప్రభుత్వం వేలం వేసిందని,ధాన్యాన్ని దక్కించుకున్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి వేలం సొమ్ము పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ రైస్ మిల్లర్లు కొంతమంది దాన్యం జమ చేయడం లేదని,ప్రభుత్వం అందించిన గడువులోగా కొనుగోలు చేసిన దాన్యానికి సరిపడా నిధులను తప్పనిసరిగా జమ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. డీఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లై శ్రీకాంత్,రైస్ మిల్లర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి



**మంథని టౌన్ మార్చి 17 (నినాదం న్యూస్) :**
సంకష్టహర చతుర్థిపర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతోవిశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విఘ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణప్రజలేకాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఉత్తమ విద్యార్థికి లక్ష నజరానా

## -లక్ష రూపాయలు గెలుచుకునేదిఎవరు



**సుల్తానాబాద్, మార్చి 17 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండ లం కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్ఎస్సి విద్యార్థు లకు దాసరి పద్మ హనుమయ్య 10 జి పి సాధిం చిన వారికి లక్ష నజరానా ప్రకటించారు. సోమ వారం కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స మావేశంలో మండల విద్యాధికారి, హెచ్ఎం వై రమేష్ మాట్లాడుతూ,భవిష్యత్తులో ఎదగాలంటే విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, భవిష్యత్తు ఎలా నిర్మించు కోవాలి దానికి 10వ తరగతి పు నాది గా ఎలా ఉంటుంది అనే విషయాల పట్ల పూర్తి అవగాహన కల్పించామని అన్నారు. దాసరి పద్మ హన్మయ్య 10 జిపి సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు బహుమతి ఇస్తాను అని ప్రక టించిన సంగతి గుర్తు చేసి ఈ సారి కనీసం ఐదు గురు విధ్యర్తులైన లక్ష రూపాయలు బహుమానం గెలవాలి అని కోరుకు న్నట్టు ఓదెల మండల వి ద్యాధికారి , హెచ్ఎం రమేష్ తెలిపారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో షీ టీమ్ అవగాహన



**పెద్దపల్లి మార్చి 17 (నినాదం న్యూస్) :**
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో షీ టీమ్ ప్రతినిధులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు సురక్షితత, స్వీయరక్షణ నైపుణ్యాలు,లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.షీ టీమ్ సభ్యులు మెడికల్,పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు,సురక్షితమైన సోషల్ మీడియా వినియోగం వంటి ముఖ్యమైన అంశాలపై ప్రాక్టికల్ సూచనలు అందించారు. మహిళా భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, 181,100,దిశ యాప్ వంటి సేవల గురించి వివరించారు. అనంతరం సఖి కేంద్రం ప్రతినిధి మాట్లాడుతూ విద్యార్థినులకు రక్షణ, భద్రత కోసం ప్రభుత్వం ద్వారా లభించే పలు రకాల సేవలను వివరించారు.సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను,అపరిచిత నెంబర్ల నుండి వచ్చే కాల్స్,వాట్సప్ లో వచ్చే లింక్ ల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు.గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు విద్యార్థిల్లో నైతికతను పెంపొందించడంతో పాటు భయంలేని వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు.పాఠశాల విద్యార్థినీ విద్యార్థినులు హాజరై, ప్రశ్నలు అడిగి, ఆత్మరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,రమేష్ బాబు, సదానందం,రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదరణ లేని వృద్ధుడికి ఆశ్రయం కల్పించిన అధికారులు



**పెద్దపల్లి,మార్చి 17(నినాదం న్యూస్):**
పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నిస్సహాయ స్థితిలో ఉన్న కేరళకు చెందిన రాధాకృష్ణ అనే వృద్ధుడిని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ఆదుకున్నారు.నెల రోజుల క్రితం రోడ్డు పక్కన పడి ఉన్న రాధాకృష్ణను గుర్తించిన ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత,జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్య సిబ్బంది రాధాకృష్ణకు అన్ని పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడటంతో, ఆశ్రయం లేని రాధాకృష్ణను హైదరాబాద్‌లోని మినిస్టర్ ఆఫ్ చారిటీ వృద్ధాశ్రమానికి తరలించేందుకు ఏర్పాట్లు చేసిన మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత తెలిపారు.

# కాంగ్రెస్ నేత దారుణ హత్య



**నూతనకల్ మార్చి 17(నినాదం న్యూస్):**
నూతనకల్ మండల పరి ధిలో మిర్యాల గ్రామంలో మజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ గౌడ్(70) సోమవారం దూరం గులు దాడి చేశారని స్థానికులు తెలిపారు. తీవ్ర గాయాలు కావడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతుండగా మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు. పాత కక్షలే దాడికి కారణమని పోలీసులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. చక్రయ్య గౌడ్ మృతితో గ్రామంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, మార్చి 17 (నినాదం న్యూస్):** ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. అలాగే మల్హర్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్ల అట్టి రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డిఎం కు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను హెూల్డ్ లో పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు..

**బ్యాంకు అధికారిపై కలెక్టర్ సీరియస్..**

కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు భరోసా వంటి నిధులు చెల్లింపు చేయకుండా ఎందుకు హెూల్డ్ పెట్టారు, హెూల్డ్ పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు మీపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు? మీపై పిర్యాదు చేస్తాను అంటూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘోరి కొత్తపల్లి తెలంగాణ బ్యాంక్ మేనేజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఘోరి కొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, ముమ్ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్ కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.

# పోషకాహారంతోనే కంటి చూపుకు మేలు

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా కంటి చూపుకు మేలు జరుగుతుందని కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్త్య కార్యక్రమంలో భాగంగా కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి లోపాలను కంటి అద్దాలతో పాటు, పోషకాహారమైన ఆకు కూరలు, గుడ్లు ,చేపలు పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవడం ద్వారా లోపాలు రాకుండా అరికట్టవచ్చన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాల కొరకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు, సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి , డెమో సంపత్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ మల్లికార్జున్, పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ , ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగుల సేవలు అభినందనీయం

- టీజీవో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మర్చి 17(నినాదం న్యూస్) :** జిల్లాలో పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడంలో అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని సూపరింటెండెంట్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ఎన్నికలు నిర్వహించడం, సర్వే, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలకమైన బాధ్యతలను ఇక్కడి ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. ఏ ప్రభుత్వ కార్యక్రమాలైనా విజయవంతంగా అమలు చేయడంలో జిల్లా ఉద్యోగులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో మహిళా ఉద్యోగుల సైతం రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నిర్దేశించిన పనిని పూర్తి చేయడంలో ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలును ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం పలు శాఖల్లో పోస్టులను భర్తీ చేసిందని, మొదటి తారీకు జీతాలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సహకారంతో జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, ప్రధాన కార్యదర్శి అడ్ల రవీందర్ రెడ్డి, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్యామ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో

## - పవర్‌ఫుల్ రోల్‌లో విజయశాంతి




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి . కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాలో సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రలో నటిస్తోంది. కర్తవ్యం సినిమాలో విజయశాంతి పేరు వైజయంతి కాగా ఇప్పుడు ఈ సినిమాలో కూడా అదే పేరు పెట్టారు. ఈ మూవీలో విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్ గానే కనిపిస్తోంది. ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టని వైజయంతి కొడుకు విషయంలో ఏం చేసింది అనే కోణంలో సాగే కథలా సినిమా ఉంటుందని టీజర్‌ని చూస్తే అర్థమవుతుంది. 10 సంవత్సరాల నా కెరీర్ లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్.. కానీ చావుకు ఎదురెళ్తున్న ప్రతీసారి నా కళ్ల ముందు కనిపించే ముఖం.. నా కొడుకు అర్జున్ అంటూ విజయశాంతి వాయిస్ ఓవర్ తో ఈ టీజర్ మొదలైంది. విజయశాంతి వైజయంతి అనే పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించగా.. ఆమె కొడుకు పాత్రలో కళ్యాణ్ రామ్ కనిపించాడు. నెక్ట్స్ బర్త్ డే నాటికి పోలీస్ గా ఖాకీ డ్రెస్ లో చూడాలని వైజయంతి తన కొడుకుని కోరుతుంది. కాని లాఠీ చేతపట్టాల్సిన అర్జున్.. కొన్ని అనుకోని పరిస్థితుల్లో కత్తి పట్టుకొని రౌడీల మీద యుద్ధానికి బయలుదేరినట్లు టీజర్ లో చూపించారు. టీజర్‌లో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఎలివేట్ అయ్యేలా కట్ చేశారు. అయితే హీరోయిన్ ను పూర్తిగా సైడ్ చేశారు. విజయశాంతి చెప్పిన డైలాగ్స్ చూస్తే ఆమెకి కొడుకు అంటే ఎంత ఇష్టమో అర్థమవుతుంది. తల్లీ కొడుకుల మధ్య ప్రేమ, వైరం, ఎమోషన్స్, సెంటిమెంట్ నేపథ్యంలో చిత్రాన్ని తెరకెక్కించినట్టు అర్థమవుతుంది. ఏది ఏమైన టీజర్ సినిమాపై బోలెడన్ని అంచనాలు పెంచేసింది. మీరు టీజర్‌పై ఓ లుక్కేయండి.

# నిరాశలో నిధి అగర్వాల్

## - నిధి అగర్వాల్ సినిమాలు రెండు వాయిదా



అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.

# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక



బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

## కయాదు లోహర్ అందానికి

# కుర్రకారు ఫిదా



చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ అడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.

# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్



సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన

# నన్ను మాజీ భార్య అని పిలవచ్చు : సైరా




ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఇటీవల ఎక్కువగా వార్తలలో నిలుస్తున్నారు. విడాకులు, ఆ తర్వాత ఛావా సినిమాకి అందించిన సంగీతం, అనంతరం అనారోగ్యం విషయాలతో హాట్ టాపిక్ అయ్యారు. అయితే కొద్ది రోజుల క్రితం తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ఏఆర్ రెహమాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారంతో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాక కూడా వీరు విడిపోవడం ఏంటని చాలా మంది ముచ్చటించుకున్నారు. అయితే తన భార్య నుండి రెహమాన్ విడిపోవడానికి కారణం ఆయన సంగీత బృందంలో బాసిస్ట్ గా ఉన్న మోహిని డే అనే అమ్మాయి అంటూ జోరుగా ప్రచారాలు జరిగాయి. ఈ నేపథ్యంలో, రెహమాన్ భార్య సైరా భాను స్పందించి రెహమాన్ బంగారం లాంటి వ్యక్తి అని, ఆయననేమీ అనొద్దని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని నెలలుగా తాను ఆరోగ్యంగా లేనని, అందుకే రెహమాన్ నుంచి విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం చేశారు. ఇక తాజాగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అస్వస్థతకు గురి కావడంతో, ఆయనని చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేరి, చికిత్స అనంతరం డిశ్చార్జి అయ్యారు. అయితే రెహమాన్ ఆసుపత్రికి వెళ్లాడని తెలుసుకున్న ఆయన భార్య సైరా భాను స్టేట్‌మెంట్ విడుదల చేసింది. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ఛాతి నొప్పి కారణంగా ఆయన ఆసుపత్రిలో చేరారని తెలిసింది. అల్లా దయతో ఆయన ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారని తెలిసి సంతోషిస్తున్నాను అని పేర్కొంది. అయితే కొందరు నన్ను రెహమాన్ మాజీ భార్య అంటున్నారు. అలా పిలవొద్దని సైరా బాను కోరారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741